


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త


epaper.vaartha.com WWW.VAARTHA.COM

మహబూబ్‌నగర్ fb.com/vaartha

PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-4-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 89 పేజీలు : 10+4 వెల : 8.00




## డా|| బి.ఆర్.అంబేడ్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం

### గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్‌రావు గారి చేతులమీదుగా ప్రారంభోత్సవం

30 ఏప్రిల్ 2023, హైదరాబాద్

అనతికాలంలోనే అన్ని రంగాలలో అద్భుతమైన ప్రగతిని సాధిస్తూ దేశానికి దిక్సూచిగా నిలిచింది తెలంగాణ రాష్ట్రం. సంక్షేమంలో స్వర్ణయుగాన్ని సృష్టిస్తూ, అభివృద్ధి పథంలో అగ్రగామిగా పరుగులు తీస్తున్నది. నూతన సచివాలయ భవనానికి భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరుపెట్టి యావద్భారత దేశం ముందు గొప్ప ఆదర్శాన్ని ముందుంచింది. అధునాతనమైన సచివాలయం వేదికగా తెలంగాణ ప్రజల సేవకు పునరంకితమవుతున్నది తెలంగాణ ప్రభుత్వం.

విశేషాలు

- తెలంగాణ రాష్ట్ర ప్రతిపత్తిని చాటే విధంగా ఆరు అంతస్తుల భవనం
- అడుగడుగునా అద్భుతమైన వాస్తు కౌశలం ఉట్టిపడేలా నిర్మాణం
- అత్యాధునిక సాంకేతిక అంశాలతో అనుసంధానం
- సువిశాలంగా ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారుల కార్యాలయాలు
- పచ్చదనం అలరారే విధంగా పరిసరాలు
- ప్రతి అంతస్తులో సమావేశమందిరాలు
- ఉద్యోగులకు సౌకర్యవంతమైన వసతులు
- పర్యావరణ హిత నిర్మాణం, సౌరవిద్యుత్తు వినియోగం
- సువిశాలమైన పార్కింగ్

**తెలంగాణ ఆచరిస్తున్నది.. దేశం అనుసరిస్తున్నది**

భవన విశేషాలు

మొత్తం స్థలవిస్తీర్ణం
28 ఎకరాలు

నిర్మాణ విస్తీర్ణం
8,58,530 చదరపు అడుగులు

ప్రధాన భవనం నిర్మాణ విస్తీర్ణం
7,79,982 చదరపు అడుగులు

భవనం ఎత్తు
265 అడుగులు | 6 అంతస్తులు

భవనం చుట్టూ పచ్చదనం
2 ఎకరాలు

ముందుభాగంలో పచ్చదనం
5 ఎకరాలు

జారీ చేసిన వారు: కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

# పెట్టుబడులకు తెలంగాణలో అపార అవకాశాలు

## ఫుడ్ కాంక్లేవ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి కెటిఆర్




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 29:** పెట్టుబడులకు తెలంగాణలో అపార అవకాశాలు ఉన్నాయని మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. గత తొమ్మిదేండ్లలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలను ఇతర రాష్ట్రాలు కాపీ కొడుతున్నాయని చెప్పారు. శనివారం హెచ్‌ఐసిసిలో జరిగిన ఫుడ్ కాంక్లేవ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రులు నిరంజన్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి మంత్రి కెటిఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇవ్వాళ ఐదు రెవల్యూషన్స్ తీసుకొచ్చిందని తెలిపారు. తెలంగాణ సీడ్ బాల్ ఆఫ్ ఇండియాగా ఎదుగుతున్నదని చెప్పారు. మత్స్య సంపదలో దేశంలోనే నెంబర్‌వన్‌గా ఉన్నామని తెలిపారు. ఫౌల్ట్రీ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా తెలంగాణ రాష్ట్రం ఉందని మంత్రి కెటిఆర్ అన్నారు. హార్టికల్చర్, డైరీ రంగాలను ప్రభుత్వం ప్రోత్స హిస్తున్నదని చెప్పారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం, హార్టికల్చర్ విశ్వ విద్యాలయం, వెటర్నరీ వర్సిటీ ఏర్పాటు చేసుకున్నా మని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం గత ఐదేండ్లుగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెద్ద ఎత్తున ప్రోత్స హిస్తున్నదని వెల్లడించారు. దేశ, విదేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు ఈ రంగంలో పెట్టుబడులు పెడుతున్నారని తెలిపారు.

# హిమాచల్ సిఎం మాతృమూర్తికి చేదు అనుభవం

**సిమ్లా, ఏప్రిల్ 29:** హిమాచల్‌ప్రదేశ్ సిఎం సుఖ్వీందర్‌సింగ్ సుఖు మాతృమూర్తికి చేదు అనుభవం ఎదురయింది. సీఎం మాతృమూర్తి సంసారోదేవికి ఈ నెల 9వ తేదీ కడుపునొప్పి రావడంతో తన బంధువులను తీసుకుని నాదౌన్ సివిల్ ఆసుపత్రికి వెళ్లారు. ఈ సమయంలో అక్కడ ఉన్న వైద్యుడు తన పట్ల అసభ్యంగా ప్రవర్తించారని సంసారోదేవి ఆరోపించారు. ఈఘటన జరిగిన మర్నాడే హమీర్ పూర్‌జిల్లాలో సిఎం సుఖ్వీందర్‌సింగ్ పర్యటించారు. మూడురోజుల పర్యటనకోసం ఈనెల 10న హమీర్‌పూర్‌చేరుకున్న సీఎం ఈ విషయమై చీఫ్ మెడికల్ ఆఫీసర్‌ను వివరణకోరారు. అనంతరం డాక్టరుకు షోకాజ్‌నోటీసులు జారీచేసారు. నోటీసుకు ఆరోపణలు ఎదుర్కొంటున్న వైద్యుడు సమాధానం ఇస్తూ తాను అసభ్యంగా ప్రవర్తించలేదన్నారు. రోగితోపాటు వచ్చిన కుటుంబసభ్యులను మాస్కులు ధరించమని మాత్రమే సూచించానన్నారు. పైగా ఆ వృద్ధురాలు ఎవరో కూడా తనకు తెలియదని చికిత్స అనంతరం ఆమెకు ఔషధాలు కూడా ఇచ్చినట్లు వివరించాడు. వైద్యుడి వివరణతో సిఎంఒ డాక్టర్ ఆర్కే అగ్ని హోత్రి ముగ్గురుసభ్యులతో విచారణ కమిటీని ఏర్పాటుచేసారు. బ్లాక్ మెడికల్ అధికారి సారథ్యంలో కమిటీ సాధ్యమయినంత త్వరగా నివేదిక అందిస్తుందని సిఎంఒ అగ్నిహోత్రి తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈసందర్భంగా సంసారోదేవి తన కుమారుడిపై సంచలన వ్యాఖ్యలుచేసారు. సిఎం అయినప్పటికీ తప్పుచేస్తే తన కుమారుడి చెంపలు వాయిస్తానన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా సుఖును ప్రభుత్వ ఉద్యోగిగా చూడాలని భావించానని, కానీ ఆతడు మాత్రం రాజకీ యాలను ఎంచుకున్నాడని సంసారోదేవి అన్నారు. కొడుకు ఎంత ఎత్తుకు ఎదిగినా తల్లికి బిడ్డడేనని పెళ్లి అయిన తర్వాతకూడా అనేకసార్లు సుఖును కొట్టానని గుర్తు చేసుకు న్నారు. ఇంత వయసు హోదా వచ్చినా ఏనాడూ తన్ కు ఎదురు చెప్ప లేద ని సంసారోదేవి ఉబ్బి తబ్బిబ్బయిపోయారు.

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయము : కోస్గి, నారాయణపేట్ : జిల్లా
ఆసక్తి వ్యక్తీకరణ (EOI)
ఫైల్ నెం. EOI/E1/TUFIDC/1/2022-23, తేదీ:29.04.2023
కోస్గి మునిసిపాలిటీ పరిధిలో TUFIDC నిధులచే చేపట్టు అభివృద్ధి పనులకు డి ఎస్టిమేట్స్ మరియు ఆర్.పి.డిజైన్లు చేయుటకు కనీసం పది సంవత్సరముల అనుభవం గల ప్రతిపాదితుల అర్హత ఆర్గనైజేషన్ యొక్క క్రెడిన్షియల్స్ ఫైనాన్షియల్ ఆఫరు వివరాలతో తమ ఆసక్తి వ్యక్తీకరించవలసిందిగా మరియు దిగువ సంతకందారు కమిషనరు కోస్గి మునిసిపాలిటీ గారి పేరు పైన రూ.1,000/-. వెయ్యి రూపాయలు (డిడితో పాటు అవసరమైన డాక్యుమెంట్లను 08.05.2023న మ.3.00 గం.లలోగా దాఖలు చేయవలసిందిగా ఆసక్తిగల కన్సల్టెన్సీల నుండి కోరబడుచున్నవి.
DIPR.No.1049-PP/CL/Advt/1/2023-24 తేదీ: 29.04.2023 సం/-.కమిషనర్, కోస్గి మునిసిపాలిటీ, నారాయణపేట జిల్లా

# దళిత బంధు అవినీతి పథకమని ముందే చెప్పాం

## టిపిసిసి దళిత కాంగ్రెస్ చైర్మన్ ప్రీతమ్

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** దళిత బంధు అవినీతి పథకమని మేము ముందు చెప్పామని టిపిసిసి దళిత చైర్మన్ ప్రీతమ్ మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. అవినీతి జరిగిందని సిఎం కెసిఆర్ స్వయంగా ఒప్పుకున్నారన్నారు. రూ.3లక్షల నుంచి రూ.5లక్షల రూపాయల కమిషనర్లు తీసుకుంటున్నారన్నారు. సిఎం కెసిఆర్ కుటుంబంలో అందరూ అవినీతికి పాల్పడుతున్నారన్నారు. మేము ఎక్కడికంటే అక్కడకు వస్తాం, దళిత బంధుపై అవినీతి నిరూపిస్తామన్నారు. చర్యలు తీసుకుంటారా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున అవినీతి జరుగుతుంటే బిజెపి ప్రభుత్వం ఏమి చేస్తుందని ప్రశ్నించారు. త్వరలో దళారులపై దళితులు పోరు నిర్వహిస్తామన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:29/04/23

DAY - SINGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 274348
2nd Prize Rs.7000/- 85014
3rd Prize Rs.3500/-
05324 12224 19250 46372 59733
75702 85695 90524 97870 97911
4th Prize Rs.200/-
1638 4208 4646 4922 6434 6531 7099
7769 8082 9849
5th Prize Rs.100/-
1409 1466 2561 3451 3866 4144 4741
5238 6602 8775
6th Prize Rs.50/-
0127 1904 2710 4119 5390 6739 8818
0613 1939 2961 4222 5511 6761 9296
0672 1942 2982 4232 5540 6767 9300
0772 1987 3188 4386 5585 6921 9306
1042 2118 3194 4458 5613 7487 9584
1061 2187 3197 4655 5800 7666 9615
1184 2249 3257 4671 5804 7803 9648
1437 2272 3453 4709 6028 7831 9821
1472 2281 3461 4852 6090 7989 9902
1521 2282 3675 4868 6137 8088 9935
1562 2328 3725 4924 6466 8101
1703 2333 3889 5006 6472 8118
1705 2361 3913 5021 6614 8333
1729 2418 3992 5132 6617 8410
1774 2493 4084 5372 6716 8478

DAY - KUIL SERIES Dr No:184
1st Prize Rs.100000/- 449973
2nd Prize Rs.7000/- 49560
3rd Prize Rs.3500/-
14802 38678 61787 64097 75075
84557 86307 86425 96277 96788
4th Prize Rs.200/-
0137 3349 3421 3546 5448 5728 6093
6220 8482 8586
5th Prize Rs.100/-
0083 4089 4717 5451 5845 6046 8188
8249 9085 9155
6th Prize Rs.50/-
0037 0943 2573 4291 5583 7846 9111
0064 1073 2599 4667 5677 7911 9451
0094 1129 2670 4703 5768 8074 9471
0144 1302 2716 4707 5841 8141 9555
0154 1532 2723 4754 6119 8309 9564
0202 1536 2759 4757 6681 8319 9685
0285 1607 2859 4792 6691 8371 9720
0286 1616 3050 4828 6709 8382 9789
0287 1702 3123 5022 6943 8483 9831
0331 1738 3248 5108 7032 8689 9833
0340 1925 3567 5181 7126 8767
0501 1938 3621 5316 7293 8838
0548 1982 3766 5369 7362 8926
0670 2275 4103 5406 7608 9075
0757 2356 4269 5447 7736 9078

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:29/04/23

DAY - ROSA SERIES Dr No:184
1st Prize Rs.100000/- 742159
2nd Prize Rs.7000/- 72099
3rd Prize Rs.3500/-
01506 01968 19627 54599 57721
65010 65066 71079 77384 83389
4th Prize Rs.200/-
0304 0403 0910 1538 5778 7167 7707
7888 8962 9134
5th Prize Rs.100/-
4592 4821 4881 4892 5565 6054 7309
8397 9494 9809
6th Prize Rs.50/-
0162 1837 3875 5104 6673 7940 9352
0208 1845 3934 5111 6814 8005 9499
0246 1896 4075 5143 7070 8199 9526
0298 2077 4082 5152 7235 8506 9549
0577 2486 4145 5202 7236 8708 9617
0591 2643 4196 5453 7250 8758 9648
0614 2819 4225 5653 7251 8764 9687
0675 2892 4276 5726 7405 8891 9775
0713 2944 4311 5737 7439 8915 9793
0965 3046 4322 5999 7481 8976 9914
1011 3164 4486 6032 7520 9079
1042 3284 4629 6417 7567 9222
1121 3434 4773 6466 7585 9239
1275 3621 4784 6512 7621 9302
1794 3662 4826 6660 7725 9318

DAY - DEAR SERIES Dr No:184
1st Prize Rs.100000/- 983864
2nd Prize Rs.7000/- 63093
3rd Prize Rs.3500/-
08784 13909 14117 16405 42607
47180 65397 84484 86643 88192
4th Prize Rs.200/-
2227 2456 2567 3849 5875 5927 6307
6549 7515 8571
5th Prize Rs.100/-
1765 2288 3188 4600 4604 4994 7164
7338 9412 9930
6th Prize Rs.50/-
0049 0921 2922 4413 6264 7615 9229
0094 0937 2955 4671 6356 7835 9294
0147 1018 2968 4969 6488 7850 9369
0212 1105 3394 5060 6616 7962 9501
0422 1384 3578 5292 6638 8165 9521
0471 1496 3726 5344 6774 8467 9556
0506 1687 3770 5371 6793 8524 9617
0533 1709 3888 5468 6833 8588 9632
0536 1859 3961 5528 6915 8671 9825
0577 1973 4042 5574 7034 8945 9927
0655 2026 4182 5777 7146 9001
0668 2296 4238 5843 7178 9002
0805 2538 4261 5985 7199 9066
0870 2565 4278 6005 7418 9086
0894 2819 4287 6169 7563 9181

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:29/04/23

DAY - THANGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 614537
2nd Prize Rs.7000/- 14592
3rd Prize Rs.3500/-
02100 21144 37355 39225 47077
49395 64921 76231 79755 93248
4th Prize Rs.200/-
0000 2171 2412 5035 5120 5184 5616
7196 8638 9146
5th Prize Rs.100/-
1251 1772 2557 3075 3399 6504 6741
8420 8563 9959
6th Prize Rs.50/-
0067 1124 3015 4550 6320 7531 9090
0179 1342 3033 4650 6611 7627 9202
0262 1403 3099 5094 6706 7711 9203
0306 1457 3105 5186 6720 7725 9262
0410 1476 3121 5247 6731 7902 9382
0608 1611 3174 5305 6830 8091 9526
0632 1781 3445 5456 6847 8139 9613
0640 2217 3791 5458 6983 8250 9646
0648 2321 4020 5509 7036 8304 9669
0708 2365 4071 5567 7078 8400 9986
0725 2566 4193 5756 7114 8449
0773 2783 4206 5817 7125 8505
0811 2914 4482 5860 7399 8517
0903 3004 4522 6032 7415 8713
1043 3011 4532 6280 7467 8961

DAY - VAIRAM SERIES Dr No:43
1st Prize Rs.50000/- 314482
2nd Prize Rs.7000/- 37793
3rd Prize Rs.3500/-
07928 11860 18582 20843 42442
44462 44900 58626 63667 86736
4th Prize Rs.200/-
0192 1437 1902 3063 4193 4352 7740
7856 8341 8412
5th Prize Rs.100/-
0681 1103 1202 4515 4751 5223 6713
8504 8928 9085
6th Prize Rs.50/-
0011 1115 2366 3593 6034 7717 8975
0040 1134 2379 3876 6138 7749 9024
0111 1227 2405 4062 6252 7788 9130
0221 1290 2610 4476 6283 7810 9218
0357 1308 2653 4548 6288 8013 9368
0376 1328 2692 4680 6334 8422 9417
0443 1522 2716 4715 6424 8477 9437
0458 1623 2938 4730 6528 8544 9589
0462 1681 2958 4762 6754 8702 9696
0582 1781 3008 4785 6784 8712 9987
0594 1954 3025 4808 6960 8848
0813 1961 3058 5347 7083 8863
0884 2017 3191 5723 7165 8890
0973 2065 3209 5771 7323 8917
1047 2138 3484 5841 7407 8918

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:29/04/23

DAY - NALLANERAM SERIES Dr No:184
1st Prize Rs.50000/- 252914
2nd Prize Rs.7000/- 91355
3rd Prize Rs.3500/-
07319 13093 20622 21067 22366
61478 64430 71645 80298 99112
4th Prize Rs.200/-
0376 0709 2946 3012 3223 4134 4837
6846 9427 9509
5th Prize Rs.100/-
0793 1537 2399 2721 2863 4475 7011
7707 8962 9116
6th Prize Rs.50/-
0023 1601 2455 4024 5434 7108 8585
0080 1671 2504 4028 5527 7295 8721
0106 1702 2633 4176 5584 7349 8796
0164 1738 2787 4454 5645 7430 8863
0270 1758 2811 4491 5664 7441 8972
0336 1764 2944 4676 5784 7590 9038
0423 1792 3127 4737 5872 7695 9328
0441 1870 3343 4784 5886 7702 9480
0588 1908 3463 4821 6177 7804 9674
0614 1983 3575 4825 6339 7866 9787
0822 2221 3707 4856 6438 7885
0937 2245 3756 4899 6609 7927
1395 2265 3783 5075 6619 8399
1507 2326 3901 5303 6649 8412
1546 2347 3912 5319 6952 8422

DAY - MANI SERIES Dr No:43
1st Prize Rs.50000/- 746790
2nd Prize Rs.7000/- 76566
3rd Prize Rs.3500/-
03515 05678 13357 20941 35691
42624 45110 52105 80721 84842
4th Prize Rs.200/-
2152 2500 2949 3740 4918 7251 7506
8208 8327 8458
5th Prize Rs.100/-
0605 0670 2812 3312 3898 4503 6674
6785 7632 8187
6th Prize Rs.50/-
0056 1670 2946 4666 5781 7423 8941
0252 1825 3077 4674 5889 7548 9143
0255 1867 3204 4742 5923 7578 9154
0309 1875 3320 4779 5928 7655 9239
0462 2036 3339 4898 5996 7692 9616
0629 2112 3399 5155 6197 7716 9721
0747 2162 3486 5158 6361 7760 9753
0760 2178 3555 5308 6550 7902 9765
0846 2220 3758 5473 6555 7981 9842
0911 2421 3920 5512 6579 8198 9907
1161 2505 3927 5552 6638 8279
1179 2577 4012 5641 7275 8299
1249 2810 4021 5666 7358 8605
1360 2819 4156 5744 7404 8841
1528 2861 4181 5766 7407 8912

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:29/04/23

DAY - KUMARAN SERIES Dr No:184
1st Prize Rs.50000/- 422907
2nd Prize Rs.7000/- 37421
3rd Prize Rs.3500/-
01963 22000 34461 44611 56256
77348 77974 79943 81835 86263
4th Prize Rs.200/-
0807 1413 1603 1677 4529 4850 5081
7779 8539 8866
5th Prize Rs.100/-
0144 2480 2734 3368 4153 5331 7032
7528 9441 9715
6th Prize Rs.50/-
0029 1339 3082 4877 6138 7397 9262
0119 1349 3153 4927 6183 7449 9273
0171 1376 3412 5035 6211 7618 9453
0237 1437 3457 5040 6234 7889 9530
0240 1547 3627 5116 6524 7990 9543
0278 1597 3756 5246 6541 8003 9564
0459 1709 3770 5364 6706 8067 9735
0475 2242 3843 5623 6813 8212 9785
0744 2321 3882 5637 6821 8259 9852
0857 2496 3917 5668 6830 8269 9873
0939 2760 4046 5720 6999 8319
1007 2880 4149 5935 7007 8507
1028 2887 4178 5955 7069 8703
1070 2987 4266 6065 7204 8760
1297 3081 4838 6135 7245 9168

DAY - VISHNU SERIES Dr No:184
1st Prize Rs.50000/- 137510
2nd Prize Rs.7000/- 54295
3rd Prize Rs.3500/-
06074 11510 15685 24719 29077
30358 52030 54811 55792 82046
4th Prize Rs.200/-
0199 1549 2542 2654 6084 6369 7069
8040 8121 8944
5th Prize Rs.100/-
0276 1769 4258 4991 5163 5242 6930
7084 8168 8886
6th Prize Rs.50/-
0134 1212 2986 4498 5592 8457 9559
0163 1341 3007 4553 5804 8731 9633
0202 1389 3153 4658 5976 8812 9635
0393 1632 3255 4744 6357 8822 9648
0440 1961 3318 4831 6470 8824 9693
0443 1976 3320 4958 6514 8855 9733
0482 2038 3514 5042 6543 8856 9759
0507 2107 3662 5116 6566 8916 9850
0760 2226 3719 5305 6784 8975 9871
0800 2279 3758 5328 7042 8981 9988
1123 2369 3764 5337 7358 9029
1134 2482 3836 5343 7359 9158
1142 2573 4004 5434 7511 9374
1144 2663 4381 5446 7980 9480
1190 2773 4442 5572 8437 9511

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:29/04/23

SWARNALAXMI SERIES Dr No:184
1st Prize Rs.50000/- 948703
2nd Prize Rs.7000/- 83207
3rd Prize Rs.3500/-
15627 26658 37126 48306 59165
61238 72269 83731 83926 94408
4th Prize Rs.200/-
0684 1763 1806 2972 3435 5361 5411
5767 9156 9434
5th Prize Rs.100/-
0014 0376 0745 2001 3804 4237 5617
5709 6176 8308
6th Prize Rs.50/-
0019 1722 3988 5277 6861 7996 8996
0045 1791 4054 5516 7084 8041 9004
0055 1937 4133 5793 7147 8069 9070
0069 2131 4199 5822 7153 8140 9074
0099 2155 4285 6014 7251 8184 9541
0475 2237 4388 6052 7274 8191 9587
0608 2290 4405 6081 7408 8192 9654
0659 2675 4472 6150 7475 8193 9777
0665 3106 4547 6338 7493 8230 9871
0702 3230 4774 6389 7518 8275 9899
0837 3459 4888 6521 7520 8329
0862 3566 4900 6602 7642 8484
1108 3615 5073 6629 7883 8514
1269 3766 5092 6690 7955 8852
1643 3805 5268 6741 7987 8943

DAY - LION SERIES Dr No:43
1st Prize Rs.50000/- 214236
2nd Prize Rs.7000/- 82751
3rd Prize Rs.3500/-
14788 25505 36446 47452 58534
69220 69890 71294 82275 93113
4th Prize Rs.200/-
0671 2094 3173 3350 3463 3549 5797
6357 6839 8895
5th Prize Rs.100/-
0595 0821 1560 2828 3296 4034 4917
5213 6180 8675
6th Prize Rs.50/-
0562 1873 3333 5288 6732 7822 9059
0736 1989 3771 5437 6762 7875 9123
0746 2055 3805 5447 6850 7891 9164
0847 2126 3927 5563 6980 7933 9312
0911 2147 4021 5740 7054 8102 9334
0967 2372 4268 5991 7276 8134 9367
0971 2540 4280 6026 7284 8467 9455
1128 2690 4537 6045 7356 8485 9550
1131 2729 4576 6189 7392 8511 9677
1320 2962 4608 6261 7440 8531 9855
1625 3111 4870 6402 7588 8549
1634 3145 4890 6449 7591 8640
1649 3172 5069 6467 7639 8900
1826 3238 5075 6520 7800 8947
1834 3241 5262 6544 7805 8974

# గెలుపు బాట పట్టిన సన్‌రైజర్స్

- ఢిల్లీని సొంతగడ్డపై ఓడించిన ఆరెంజ్ ఆర్మీ
- తొమ్మిది పరుగుల తేడాతో ఢిల్లీ కేపిటల్స్ ఓటమి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 :** సన్‌రైజర్స్ హైదరాబాద్ 2023 ఐపిఎల్‌సీజన్‌లో మరోసారి ప్రతీకారం తీర్చుకుంది. వారంలోనే తన లెక్క సరిచేసింది. సోమవారం ఓడిన ఓటమికి శనివారం లెక్కలుచూపించింది. ఢిల్లీ కేపిటల్స్‌ను తొమ్మిది పరుగుల తేడాతో చిత్తుచేసింది. 198 పరుగుల భారీ టార్గెట్‌తోబరిలోకి దిగిన ఢిల్లీ కేపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 188 పరుగులుచేసింది. ఢిల్లీకేపిటల్స్ బ్యాటర్లతో ఫిలిప్ సాల్ట్ 35 బంతుల్లో 59 పరుగులుచేసాడు. తొమ్మిదిఫోర్లుకూడా రాబట్టాడు. మిచెల్‌మార్ష్ 39 బంతుల్లో 63 పరుగులుచేసాడు. ఒకఫోర్, ఆరుసిక్సర్లు సాధించాడు. అర్థసెంచరీలతో వీరు సత్తాచాటినా ఢిల్లీని గెలిపించుకోలేక పోయారు. చివరిలో అక్షర్‌పటేల్ 14 బంతుల్లో 29 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. పటేల్ మెరుపులు మెరిపించినా ఫలితం లేకపోయింది. మయాంక్ మార్కండే నాలుగు ఓవర్లలో కేవలం 20 పరుగులిచ్చి రెండు వికెట్లతో దుమ్మురేపాడు. భువీ, అకిల్ హుస్సేన్, నటరాజన్, అభిషేక్‌శర్మ తలా ఒక వికెట్ తీసారు. 198 పరుగుల భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఢిల్లీ కేపిటల్స్‌కు భారీ షాకిచ్చాడు. భువనేశ్వర్‌కుమార్ ఢిల్లీ కేపిటల్సన కెప్టెన్ డేవిడ్ వార్నర్‌ను డకౌట్‌చేసాడు. దీనితో ఖాతా ఏమీ తెరవకుండానే ఢిల్లీ తొలివికెట్‌కోల్పోయింది. అయితే వార్నర్ వికెట్‌తీసిన ఆనందం సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఎంతోసేపునిలవలేదు. మరో ఓపెనర్ ఫిలతిప్ సాల్ట్ మిచెల్ మార్ష్‌తో కలిసి స్కోరు బోర్డును పరుగులుపెట్టించాడు. ఈ ఇద్దరూ బౌండరీలతో విరుచుకుపడ్డారు. సాల్ట్‌ఫోర్లతో దడదడలాడించగా మార్ష్‌సిక్సర్లతో రెచ్చిపోయాడు. ఈ క్రమంలో ఫిలిప్ సాల్ట్, మిచెల్‌మార్ష్‌లు ఇద్దరూ అర్థసెంచరీలుపూర్తిచేసారు. ప్రమాదకరంగా మారిన ఈ జోడీకి మార్కండే బ్రేకులువేసాడు. 35 బంతుల్లో 59 పరుగులుచేసిన సాల్ట్‌ను అద్భుతమైన క్యాచ్‌తో పెవిలియన్ బాటపట్టించాడు. దీనితో 112 పరుగుల భారీ భాగస్వామ్యానికి తెరపడింది. అయితే సాల్ట్ ఔట్ అవగానే ఢిల్లీ బ్యాటింగ్ లయతప్పింది. వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. ముందు మనీష్ పాండే ఒకపరుగుమాత్రమేచేసి అభిషేక్‌శర్మ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. ఆ తర్వాత 63 పరుగులుచేసిన మిచెల్‌మార్ష్‌ను అకిల్ హొస్సేన్ పెవిలియన్ బాటపట్టించాడు. తర్వాత ప్రియం గార్గ్ 12 పరుగులుచేసి మార్కండే బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దీనితో 140 పరుగులకే ఐదు వికెట్లు ఢిల్లీ నష్టపోయింది. ఇక నాలుగు ఓవర్లలో 57 పరుగులు చేయాల్సి నపరిస్థితి ఢిల్లీకి ఏర్పడింది. ఇకనటరాజన్ బౌలింగ్‌లో తొమ్మిదిపరుగులుచేసి ఐట్ అయ్యాడు. చివరిలో అక్షర్‌పటేల్‌మెరుపులు మెరిపించినా అప్పటికే ఆలశ్యం అయింది. అంతకుముందుసన్‌రైజర్స్ భారీ స్కోరుసాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆరెంజ్ ఆర్మీ నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 197 పరుగులుచేసింది. అభిషేక్‌శర్మ 36 బంతుల్లో 67 పరుగులుచేసాడు. 12ఫోర్లు ఒక సిక్స్‌సాధించి సూపర్ ఇన్నింగ్స్ ఆడాడు. ఇక హెన్రిచ్ క్లాసెన్ 27 బంతుల్లో 53పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. రెండుఫోర్లు నాలుగు సిక్సర్లు మెరుపులుమెరిపించాడు. అబ్దుల్‌సమద్ 21 బంతుల్లో 28 పరుగులతో రాణించాడు. మిచెల్‌మార్ష్ నాలుగు వికెట్లతో దుమ్మురేపాడు. ఇషాంత్‌శర్మ, అక్షర్‌పటేల్‌లకు చెరొకవికెట్ దక్కింది. ముందు ప్రారంభంలోనే మయాంక్ అగర్వాల్ నిరాశపరిచాడు. ఐదుపరుగులేచేసి ఇషాంత్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. మరో ఓపెనర్




అభిషేక్‌శర్మ మాత్రం ఇరగదీసాడు. దుమ్మురేపే బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. మరో ఎండ్‌లో ఆతనికి వేరే బ్యాటర్లు సహకరించకపోయినా అదిరిపోయే ఇన్నింగ్స్ ఆడాడు. అయితే రాహుల్‌త్రిపాఠి పది పరుగులుచేసి మిచెల్‌మార్ష్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. కెప్టెన్ మార్‌క్రమ్‌కూడా అంతగా ఆకట్టుకోలేదు. కేవలం ఎనిమిదిపరుగులుచేసి మిచెల్‌మార్ష్ బౌలింగడ్‌లోనే వెనుదిరిగాడు. మిడిలార్డర్‌లో దిగిన హ్యారీబ్రూక్ మరోసారి నిరాశపరిచాడు. మిచెల్‌మార్ష్ బౌలింగ్‌లో డకౌట్ అయ్యాడు. మరో ఎండ్‌లో అభిషేక్ తనషోను కొనసాగించాడు. ఈక్రమంలో 25 బంతుల్లోనే అర్థసెంచరీపూర్తిచేసాడు. అర్థసెంచరీ తర్వాతకూడా క్లాసీ షాట్లతో అలరించాడు. అయితే అభిషేక్‌శర్మ జోరుకు అక్షర్‌పటేల్‌బ్రేకులు వేసాడు. 36 బంతుల్లో 67 పరుగులు చేసిన అభిషేక్‌శర్మ వార్నర్‌కి క్యాచ్‌ఇచ్చి ఔట్ అయ్యాడు. దీనితో 109 పరుగులకు ఐదు వికెట్లు కోల్పోయినహైదరాబాద్‌జట్టు హెన్రిచ్ క్లాసెన్, అబ్దుల్‌సమద్ ఆరోవికెట్‌కు కీలకభాగస్వామ్యం తెచ్చారు. క్లాసెన్, అబ్దుల్‌సమద్ ఇద్దరూ ఫోర్లు సిక్సర్లతో దుమ్మురేపాడు. ఈ క్రమంలో ఆరోవికెట్‌కు 50 పరుగులు తెచ్చారు. ఈ భాగస్వామ్యాన్ని మిచెల్‌మార్ష్ విడదీశాడు. 21బంతుల్లో 28 పరుగులుచేసిన సమద్ మార్ష్ బౌలింగ్‌లో సాల్ట్‌కి క్యాచౌట్ అయ్యాడు. చివరిలో క్లాసెన్‌తోపాటు అకిల్ హొస్సేన్ తన జోరు చూపించడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ భారీ స్కోరును నమోదుచేసింది.

# నేడు ప్రధాని మన్‌కీబాత్ 100వ ఎపిసోడ్

- ఐక్యరాజ్యసమితిలోనూ ప్రత్యక్షప్రసారం
- ప్రపంచదేశాల్లో లైవ్ ప్రసారానికి విస్తృత ఏర్పాట్లు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29:** ప్రధాని నరేంద్రమోడీ నెలావారీ నిర్వహిస్తున్న మన్‌కీబాత్ వందవ ఎపిసోడ్‌ను ప్రపంచ వ్యాప్తంగా ప్రసారం చేసేం దుకు భారతీయ జనతా పార్టీ ఏర్పాట్లుచేసింది. అమె రికా, బ్రిటన్, ఫ్రాన్స్, యూరోప్ దేశాల్లో కూడా ప్రసారానికి అక్కడి ప్రవాస భార తీయులు ఏర్పాట్లుచేసారు. నేరుగా న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితిలో ప్రధానిమోడీ 30 నిమి షాలపాటుచేసే మన్‌కీబాత్ ప్రసంగం ప్రసారంచేసేందుకు సమితి ఏర్పాట్లుచేసింది. ప్రత్యక్షప్రసారంతో అనేక కూడళ్లలో స్క్రీనింగ్ ఏర్పాటుచేసింది. ఇక భారతీయ జనతాపార్టీ హైకమాండ్‌తోపాటు రాష్ట్రాల యూనిట్లుకూడా విస్తృత ఏర్పాట్లుచేసాయి. వందవ ఎపిసోడ్ ప్రసారంచేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని భారతీయ రిజర్వుబ్యాంకు 100 రూపాయల కరెన్సీనాణేన్ని కూడా విడుదలచేస్తోంది. విభిన్న అంశాలకు సంబంధించి ప్రధానిమోడీ తన వందవ ఎపిసోడ్‌లో ప్రస్తావనకు తెస్తారు. మొట్టమొదటిసారిగా 2014 అక్టోబరు 3వ తేదీ మొదటి మన్‌కీబాత్ ఎపిసోడ్‌ను ప్రసారంచేసారు. ప్రతినెలా చివరి ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు ఆకాశవాణి, దూరదర్శన్ నెట్‌వర్క్‌లపై విస్తృతంగా ప్రసారం అవుతుంది. అలాగే వివిధ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారాలు, డిజిటల్ లైవ్ వీడియో, ఇతర టివి ఛానెళ్లప్రత్యక్ష ప్రసారాలుకూడాచేస్తున్నాయి. ఆకాశవాణి ప్రత్యేకప్రోగ్రాంద్వారానే దేశ ప్రజలకు తాను మరింత చేరువకాగలిగానని ప్రధాని ఇటీవలే 91 ట్రాన్స్‌మిటర్ల ప్రారంభోత్సవంలో పేర్కొన్నారు. బిజెపి పాలనలో ఉన్న అన్ని రాష్ట్రాల్లోకూడా ఈ మన్‌కీబాత్ 100వ ఎపిసోడ్‌ను ప్రసారం చేయనున్నారు. కొన్ని రాష్ట్రాల్లో గవర్నర్లు వందవ ఎపిసోడ్‌కు గుర్తుగా 100 మంది విశిష్ట అతిధులతో ఈ ఎపిసోడ్‌ను వీక్షించనున్నారు. గవర్నర్ల కార్యాలయాల్లోని దర్బార్ హాళ్లను ఇందుకు వేదికచేస్తున్నారు. ప్రతి బిజెపి ఎమ్మెల్యే నియోజకవర్గంలోని ముఖ్యకూడళ్లలో ఈ ఏర్పాట్లుచేస్తున్నారు. వంద ఎపిసోడ్‌లకు చిహ్నంగా ఎంపిల నియోజకవర్గాల్లోకూడా కనీసం వంద చోట్ల ఈప్రసారం కావాలన్న లక్ష్యం బిజెపి విధించింది.

## సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా

# రాష్ట్ర ప్రజలకు సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 29:** అనేక త్యాగాలతో, శాంతియుత పార్లమెంటరీ పంథాతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అనతి కాలంలో దేశానికే ఆదర్శవంతమైన రాష్ట్రంగా భారత దేశాన విరాజిల్లుతున్నదని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ట మహోన్నతంగా వెలుగులీనేలా ప్రజల ఆత్మగౌరవం మరింత ఇనుమడింపచేసేలా, ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా వినూత్న రీతిలో అత్యద్భుతంగా తెలంగాణ సచివాలయాన్ని నిర్మించుకున్నామని ముఖ్యమంత్రి కెసిఆర్ తెలిపారు. ఇది యావత్ తెలంగాణ సమాజం గర్వించదగ్గ గొప్ప సందర్భమని సిఎం అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం ప్రారంభోత్సవ శుభ సందర్భంలో ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనేక అపోహలు సృష్టించి చేసిన విమర్శలు అడ్డంకులను దాటుకుంటూ ధృఢ సంకల్పంతో ప్రారంభమైన నూతన సచివాలయ నిర్మాణం, అనతి కాలంలోనే దేశానికే వెన్నె తెచ్చేలా పూర్తయి, ప్రజలకు అందుబాటులోకి రావడం పట్ల సిఎం కెసిఆర్ హర్షం వ్యక్తం చేశారు. భవష్యత్తు తరాల పరిపాలన అవసరాలను దృష్టిలో వుంచుకుని అత్యంత గొప్పవైన సాంకేతిక విలువలతో కూడిన నిర్మాణ కౌశలంతో సెక్రటేరియట్ నిర్మాణం జరిగిందన్నారు.

# సచివాలయం పరిసరాల్లో పార్కుల మూసివేత

## ఆదివారం లుంబిని పార్కు, ఎన్‌టిఆర్ గార్డెన్, ఎన్‌టిఆర్ ఘాట్, లేజర్ షో బంద్: హెచ్‌ఎండిఎ

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన అంబేడ్కర్ తెలంగాణ సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా పరిసర ప్రాంతాలలో పార్కులు, వినోద కేంద్రాలను ఆదివారం మూసి వేసున్నట్లు హెచ్‌ఎండిఎ అధికారులు ప్రకటించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో లుంబినిపార్కు, ఎన్‌టిఆర్ ఘాట్, లేజర్‌షో మూసివేస్తున్నట్లు హెచ్‌ఎండిఎ ప్రకటించారు.

# నూతన సచివాలయంలో నేడు కీలక ఫైల్‌పై మంత్రి కెటిఆర్ తొలి సంతకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 29:** చారిత్రాత్మకమైన నూతన సచివాలయం నుంచి తన విధులను ప్రారంభించనున్న సందర్భంగా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కీలకమైన ఫైల్‌పై మొదటి సంతకం చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన డాక్టర్ బిఆర్ ఆంబేద్కర్ నూతన సచివాలయ భవనంలో తనకు కేటాయించిన కార్యాలయంలోకి ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ ఆదివారం మధ్యాహ్నం అడుగుపెట్టబోతున్నారు.

ఈ సందర్భంగా హైదరాబాద్ నగరంలో లక్ష మందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ మార్గదర్శకాల ఫైల్‌పై తొలి సంతకం చేయనున్నారు. నూతన సచివాలయం మూడో అంతస్తులోని కార్యాలయం నుంచి మంత్రి కెటిఆర్ విధులను నిర్వర్తించనున్నారు.

# పేదలను కోటీశ్వరుల్ని చేయడమే టిడిపి లక్ష్యం

## బాన్సువాడలో టిటిడిపి మినీమహానాడు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 29:** పేదోన్ని కోటీశ్వరున్ని చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో టిడిపి ప్రజల్లో మమేకమై పనిచేయడానికి సిద్ధంగా ఉందని టి టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా వర్ని మండలం కేంద్రంలో బాన్సువాడ నియోజక వర్గం టిడిపి ఇన్‌చార్జ్ కరాటే రమేశ్ ఆధ్వర్యంలో శనివారం నాడు మినీమహానాడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాసాని ముఖ్యఅతిథిగా హాజరై శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి టిడిపి హయాంలో జరిగిందని, విజన్ 2020 రూప కల్పనతో చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారన్నారు.

# గజవాహనంపై పరిణయమండపానికి శ్రీనివాసుడు పల్లకీపై అమ్మవార్లు

**తిరుమల, ఏప్రిల్ 29ప్రభాతవార్తప్రతినిధి::** అలనాటి నారాయణవనంలో సాక్షాత్తు ఆకాశరాజు కుమార్తె పద్మా వతిదేవిని వివాహమాడిన శుభముహూర్తం, శుభ ఘడియలను కలియుగంలో నేటికీ ఆచ రిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం మూడురోజులు పద్మావతి పరిణయో త్సవాలు ఆనవాయితీగా జరిపిస్తున్నారు. ఈ పరిణయోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం తొలిరోజు ఏడుకొండలవాడు శ్రీదేవిభూదేవులతో కలసి ఆలయానికి చేరువలోని నారాయణగిరి ఉద్యానవనంలోని అందంగా తీర్చిదిద్దిన కల్యాణవేదికకు మంగళవాయిద్యాల మధ్య, పచ్చని తోరణాలతో వేంచేశారు. ఇక్కడ గజవాహనంపై స్వామివారిని, పల్లకీలో అమ్మవార్లను కొలువుదీర్చి వివాహ మహోత్సవాన్ని జరిపించారు. ఆలయ అర్చకులు ముందుగా స్వామి అమ్మవార్ల తరపున పూలబంతులు విసిరేయడం, దండలు మార్చుకోవడం జరిగింది. ఓ వైపు అధికారులు మరోవైపు అర్చకులు ఈ తంతును జరిపించారు. అనంతరం ప్రత్యేక నివేదన సమర్పించి తిరిగి ఉత్సవ మూర్తులను ఆలయంకు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతి కల్పన డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఆలయ అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో
100 లోపు ర్యాంకులు
29
శ్రీచైతన్య విద్యాసంస్థలు

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
మహబూబ్‌నగర్ : fb.com/vaartha

PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-4-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 89 పేజీలు : 10+4 వెల : 8.00

JEE- MAIN 2023లో
JEE- ADVANCEDకి
అర్హత సాధించిన ర్యాంకులు
18736
శ్రీచైతన్య విద్యాసంస్థలు

Infinity Learn BY SRI CHAITANYA

# శ్రీచైతన్య విద్యాసంస్థలు

38 Years of Excellence 1986-2023

JEE-MAIN 2023 ఫలితాలు

## ఒక్క తెలుగు రాష్ట్రాల నుండే ఓపెన్ కేటగిరీలో
## ఆలిండియా 1st ర్యాంక్‌తో పాటు టాప్ 100లోపు
## 23 ర్యాంకులతో శ్రీచైతన్య రికార్డ్!
## ఇన్ని ర్యాంకులు మరే ఇతర విద్యాసంస్థకూ లేనే లేవు!

300/300 MARKS



ALL INDIA OPEN CATEGORY
1 RANK
Sri Chaitanya SCHOOL STUDENT
**S. VENKAT KOUNDINYA**
Appl. No. 230310124339



ALL INDIA OPEN CATEGORY
10 RANK
Sri Chaitanya SCHOOL STUDENT
**K. SAINADH SRIMANTH**
Appl. No. 230310286801 (EWS)



## ఆలిండియా ఓపెన్ కేటగిరీలో టాప్ 100లోపు 29 ర్యాంకులు

| RANK | NAME | APPL.No. |
|---|---|---|
| 12 | DESHANK PRATAP SINGH | 230310167803 (DLP) |
| 15 | VAVILALA CHIDVILAS REDDY | 230310481885 |
| 16 | BIKKINA ABHINAV CHOWDARY | 230310146952 |
| 20 | RAGHAV GOEL | 230310XXXXX0 |
| 24 | GUTHIKONDA ABHIRAM | 230310180674 |
| 26 | SOHAM DAS | 230310332864 (DLP) |
| 27 | PALURI GNANA KOUSIK REDDY | 230310129610 |
| 28 | RAMESH SURYA THEJA | 230310127660 |
| 34 | MAYANK SONI | 230310210909 (DLP) |
| 39 | APURVA SAMOTA | 230310376645 (DLP) |
| 42 | N DHARMA TEJA REDDY | 230310542321 |
| 43 | D VENKATA YUGESH | 230310434666 |
| 44 | THOTA RITHVIK | 230310331093 |
| 47 | NADELLA MOHITH SAI | 230310079263 |
| 51 | A LEKHASREE | 230310143426 |
| 53 | A KOMMAJOSYULA | 230310157626 |
| 63 | MALPANI TUSHAR | 230310246220 |
| 68 | M DATHA RISHYANTH | 230310691307 |
| 70 | MIRYALA AVINASH KUMAR | 230310560186 |
| 74 | SHAIK SAHIL CHANDA | 230310121837 |
| 77 | D P NADHA REDDY | 230310072859 |
| 78 | M PRANATHI SREEJA | 230310108777 |
| 83 | A MANOJ KUMAR | 230310506920 |
| 86 | M SREEKANTH | 230310176875 |
| 88 | GUNDA SUSHANTH | 230310281475 |
| 97 | P PRAMOD KUMAR REDDY | 230310182687 |
| 99 | D LATHIK ABHINAY | 230310333578 |

ఆలిండియా ఓపెన్ కేటగిరీ 100 లోపు **29** ర్యాంకులు
ఆలిండియా ఓపెన్ కేటగిరీ 1000 లోపు **149** ర్యాంకులు
ఆలిండియా ఆల్ కేటగిరీ 100 లోపు **91** ర్యాంకులు
ఆలిండియా ఆల్ కేటగిరీ 1000 లోపు **653** ర్యాంకులు
JEE-MAIN 2023 లో JEE-ADVANCEDకి అర్హత సాధించిన ర్యాంకులు **18736**

Scan the QR code for offer on JEE Main & JEE Advanced Courses

www.srichaitanya.net | Ph: 040 660 60606

కర్ణాటక ఎన్నికలపై ఇప్పటి వరకు పెద్దగా మాట్లాడని బిఆర్ఎస్ జెడీఎస్‌కు మద్దతుగా విస్తృతప్రచారం చేయనున్నట్లు తెలుస్తోంది. తమ జెడిఎస్ పార్టీతరపున అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలోపాల్గొనాలని కర్ణాటకమాజీ ముఖ్యమంత్రి, జెడీఎస్ అధినేత కుమారస్వామి సిఎంకెసిఆర్‌కు ఫోన్‌చేసి ఆహ్వానించారని సమాచారం. రాష్ట్రానికి సరిహద్దుల్లో ఉన్న రాయచూర్, గుల్బార్గా, బీదర్, గంగావతి, కొప్పళతో సహా తెలుగు మాట్లాడే ఓటర్లు అధికంగా ఉన్నజిల్లాలు, నియోజకవర్గాల్లో జరిపే ఎన్నికలు బహిరంగసభల్లో కుమారస్వామితో కలిసివేదిక పంచుకోవాలని కెసిఆర్ ప్రణాళికను సిద్ధంచేసినట్లు సమాచారం. కర్ణాటక - తెలంగాణసరిహద్దులో నివసించే తెలుగు ఓటర్లను జెడిఎస్ వైపుమళ్లించేందుకు బిఆర్ఎస్ ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణలో అమలవుతున్న రైతుబంధు, రైతు భీమా, 24గంటల ఉచిత కరెంట్‌వంటి పథకాలను అమలు చేస్తామంటూ కర్ణాటకలో జెడిఎస్ ప్రచారంచేస్తోంది. 2018లో జరిగినఎన్నికల్లో కర్ణాటక-తెలంగాణ సరిహద్దు జిల్లాల్లో దక్షిణ బీదర్, గుర్మత్‌కల్, మాన్వి, సింధనూర్ సహా నాలుగు నియోజకవర్గాల్లో కుమారస్వామిపార్టీ విజయం సాధించింది. వీటితో పాటు బిఆర్ఎస్ మద్దతుతో మరిన్నినియోజకవర్గాల్లో కూడా గెలవాలనే వ్యూహంతో ముందుకెళ్తోంది. కర్ణాటకలోని బీదర్, బళ్లారి, రాయిచూర్, కొప్పళ, గంగావతి, యాదగిరి, కలబురగి, చిక్కబళ్లాపురం, బాగేపల్లి, గౌరిబిదనూరు, కోలార్, చింతామణి జిల్లాలు తెలంగాణతో సరిహద్దును పంచుకుంటున్నాయి. ఈ ప్రాంతాల్లో కెసిఆర్‌తో ప్రచారం చేయిస్తే లాభపడొచ్చనేది జెడిఎస్ వ్యూహమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. బిఆర్ఎస్‌పార్టీవిస్తరణ వ్యూహంలో భాగంగా తెలంగాణ సరిహద్దులోని కళ్యాణ కర్ణాటకలోని కొన్ని జిల్లాలపై గులాబీ పార్టీకి కొంత పట్టున్న నేపథ్యంలో జెడిఎస్-బిఆర్ఎస్‌ల దోస్తీఏమేరకు ఫలితాలనిస్తుందో మే13న తేలిపోనుంది. వచ్చే ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో కర్ణాటకలో పోటీచేసేందుకు బిఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఇందుకోసం ఇప్పటికే జెడిఎస్‌తో మంచిసంబంధాలు కొనసాగిస్తోంది.

# కర్ణాటకలో తెలుగు ప్రజల ఓటే శాసనం

**డాక్టర్ వై.నాగేశ్వర్‌రావు**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో సరిహద్దులు పంచుకుంటున్న కర్ణాటకలో తెలుగువారి ప్రభావం అక్కడి అసెంబ్లీ ఎన్నికల్లో కీలకం కానుంది. అనేక ప్రాంతాల్లో గెలుపు ఓటములను తెలుగువారు నిర్దేశించనున్నారు. పదేళ్లుగా కర్ణాటకలోని తెలుగు ఓటర్లలో చైతన్యం పెరిగింది. కర్ణాటక కేబినెట్‌లోనూ తెలుగు నేతలకు ప్రాధాన్యమివ్వటంతో స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్నారు. కన్నడ రాజకీయాల్లో తెలుగువాళ్ల భాగస్వామ్యం పెరుగుతోంది. వ్యవసాయం, ఐటీ ఉద్యోగులు, స్థిరాస్తి వ్యాపారం, ఉన్నత విద్య, ఉద్యోగాల నిమిత్తం కర్ణాటకలో స్థిరపడిన తెలుగువారు గణనీయంగా ఉన్నారు. సంఖ్యాపరంగా 12జిల్లాల్లో తెలుగుప్రజలు ఎక్కువగా ఉన్నారు. ఉమ్మడి బళ్లారి, కోలారు, బెంగుళూరు గ్రామీణ, బెంగుళూరు నగరం, రాయచూరు, కొప్పళ, తుమకూరు, చిత్రదుర్గ, చిక్కబళ్లాపుర, యాదగిరి, బీదర్, కలబురగి జిల్లాల్లోని నియోజకవర్గాల్లో తెలుగువారి సంఖ్య స్థానికుల కంటే ఎక్కువ. సాధారణంగా అయితే కర్ణాటకలో లింగాయత్, ఒక్కలిగ, ఎస్సీ, ఎస్టీలు, పార్టీల ప్రణాళికలు, ప్రాంతాల అభివృద్ధి, ప్రస్తుత పాలన వంటి అంశాలు ఎన్నికల్లో ఫలితాలను నిర్ణయిస్తుంటాయి. కానీ ఈ 12 జిల్లాల్లో తెలుగు వారు కీలకంగ మారుతుంటారు. ఎన్నికలు పోటాపోటీగా సాగే ప్రతిసారీ గెలుపు ఓటములను వెయ్యినుంచి ఐదువేల ఓట్లు శాసిస్తుంటాయి. కర్ణాటకలోని మొత్తం 224 నియోజకవర్గాల్లో దాదాపుగా ప్రతీసారి కనీసం 17శాతం సీట్లయినా ఇలాంటి స్వల్ప తేడాలతో ఉంటున్నాయి. 2008లో 30 స్థానాల్లో ఐదువేల కంటే తక్కువ, 34 స్థానాల్లో వెయ్యి ఓట్ల కంటే తక్కువ తేడాతో అభ్యర్థులు గెలిచారు. 2013లో 49 స్థానాల్లో 2018లో 52 స్థానాల్లో ఐదు వేలు అంతకంటే తక్కువ ఓట్లు మెజారిటీతో అభ్యర్థులు విజయం సాధించారు. ఇలాంటి సందర్భాల్లో తెలుగు ఓటర్ల పాత్రకీలకం కాబోతోంది. ఈసారి ఎన్నికల్లోనూ తక్కువ ఓట్ల ఆధిక్యం నమోదయ్యే స్థానాల సంఖ్య 50కి పైగా ఉండబోతోందని సర్వేలు చెబుతున్నాయి. అందుకే అభ్యర్థులు తెలుగుఓటర్లను ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. కర్ణాటకలోని తెలుగు ఓటర్ల నాడిని ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని రాజకీయ సమీకరణాలు కొంత మేరకు ప్రభావితం చేస్తున్నాయి. 2018 ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ ఎన్డీయే నుంచి బయటకు వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీలను ప్రధాని మోడీ నెరవేర్చలేదని చంద్రబాబు బహిరంగంగా విమర్శించటంతో టిడిపిని అభిమానించే కర్ణాటక తెలుగు ప్రజలు సహజంగానే బిజెపి పట్ల వ్యతిరేకత చూపారు. 2018 ఎన్నికల్లో తెలుగు ఓటర్లు ఎక్కువగా ఉన్న ఉమ్మడి బళ్లారి, కొప్పళ, రాయచూరు, కోలారు, చిక్కబళ్లాపుర, బెంగుళూరు నగరం, బెంగుళూరు గ్రామీణల్లో మొత్తం 64 స్థానాలకుగానూ బిజెపి కేవలం 20 చోట్ల గెలవటం గమనార్హం.




ఇదే సమయంలో తెలుగు రాష్ట్రాల్లో కూడా అక్కడ గెలిచిన పార్టీ ప్రభావం ఉండనుంది. ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి తిరిగి గెలిస్తే, తెలంగాణలో ఆ ఫలితాల ప్రభావం తీవ్రంగా ఉండనుంది. దక్షిణ భారత్‌లో పెద్ద ఎత్తున అడుగు పెట్టేందుకు యత్నిస్తున్న బిజెపి అధిష్ఠానం గురి కర్ణాటక తర్వాత రెండో రాష్ట్రంగా తెలంగాణ మీదనే పెట్టనుంది. ఒకవేళ కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు కోసం ఆ పార్టీ నేతలకు శాయశక్తులా పని చేసే మనోధైర్యం పెరుగుతోంది. బిజెపి నేతలు కుంగిపోయే అవకాశం ఉంటుంది. జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్‌తో పాటు స్థానిక పార్టీలు సైతం కర్ణాటక ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న అధికారాన్ని నిలబెట్టుకోవాలని కమలం పార్టీ చూస్తుండగా, గతంలో కోల్పోయిన అధికారాన్ని ఈసారి ఎలాగైనా చేజిక్కించుకోవాలని కాంగ్రెస్, జెడీఎస్‌లు ఉవ్విళ్లూరుతున్నాయి. కాగా, రాజకీయ చరిత్రను పరిశీలిస్తే 1985 తర్వాత అక్కడ జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీలు కూడా వరుసగా రెండుసార్లు గెలిచింది లేదు. అక్కడ జరిగిన తొలి ఆరుఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించగా, అనంతరం జరిగిన రెండు ఎన్నికల్లో జనతా పార్టీ గెలుపొందింది. తర్వాత నుంచి ఏ పార్టీ కూడా వరుసగా రెండు సార్లు రాష్ట్రంలో స్వతంత్రంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. ఇప్పుడు ఈ సంప్రదాయానికి చరమగీతం పాడి చరిత్ర సృష్టించాలని బిజెపి యోచిస్తోంది. కర్ణాటక రాష్ట్రంలో అధికార పార్టీ, తర్వాత జరిగిన ఎన్నికల్లో ఓడిపోవడం మూడు దశాబ్దాలుగా జరుగుతోంది. అక్కడి ఓటర్లు ప్రభుత్వాలను మార్చడం, వేరు వేరు పార్టీలకు ఓటు వేయడం వల్ల ఈ పరిస్థితి నెలకొంది. దీంతో వారి నాడి పట్టడం కోసం అన్ని పార్టీలకు సవాలుగా మారింది. మొదటి అసెంబ్లీఎన్నికల నుంచి మరో అసెంబ్లీ ఎన్నికలవరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో జయకేతనం ఎగురవేసింది. తర్వాత 7,8వ ఎన్నికల్లో జనతాపార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అనంతరం జరిగిన 9వ ఎన్నికల్లో మళ్లీకాంగ్రెస్ అధికారాన్ని చేపట్టింది. పదోసారి జరిగిన ఎన్నికల్లో జనతాదళ్ విజయం సాధించగా, 11వ ఎలక్షన్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారాని తిరిగి చేపట్టింది. 12సారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిష్ఠంభన ఏర్పడింది. ఒకసారి కాంగ్రెస్-జెడిఎస్, మరోసారి బిజెపి- జెడిఎస్‌కూటములు ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయి. తర్వాత జరిగిన 13వ అసెంబ్లీఎన్నికల్లో తొలిసారి బిజెపిపార్టీ విజయం సాధించింది. అనంతరం 14వ అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. 15వ అసెంబ్లీన్ల ఎన్నికల్లో రెండోసారి అస్థిరత ఏర్పడటం వల్ల కాంగ్రెస్-జెడిఎస్‌లు ప్రభుత్వం ఏర్పాటు చేశాయి. కొంత కాలం తర్వాత అది కూలిపోయి బిజెపి అధికారంలోకి వచ్చింది. కర్ణాటకలో 16వ అసెంబ్లీ ఎన్నికలు మే 10న జరగనున్నాయి. ఈ మేరకు ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు చేసింది. ఫలితాలు అదే నెల 13న వెల్లడించనున్నాయి. అక్కడ మొత్తం 224 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. మే 8వ తేదీ సాయంత్రం ప్రచారానికి తెరపడనుంది. కాగా, వివిధ పార్టీలకు చెందిన తెలుగురాష్ట్రాల నేతలు జోరుగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. తమ తమ పార్టీల అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ అధిష్ఠానాల ఆదేశాల మేరకు అక్కడే మకాంవేసి ప్రచారహోరు పెంచుతున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి కాంగ్రెస్, బిజెపి నేతలు అక్కడే తిరుగుతున్నారు. తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యే సీతక్క, ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, ఆదివాసీ జాతీయ ఉపాధ్యక్షులు బెల్లయ్య నాయక్‌లు తదితరులు కర్ణాటకలో ప్రచారం చేస్తున్నారు. బెంగుళూరు పరిశీలకుడిగా రఘువీరారెడ్డి, మరో ప్రాంతానికి మాజీ మంత్రి శైలజానాథ్‌ను నియమించారు. వీరిద్దరూ కర్టాటక సరిహద్దు రాష్ట్రమైన అనంతపురం జిల్లాకు చెందినవారు కర్ణాటకలో విస్తృత పరిచయాలు ఉన్నాయి. కర్ణాటక పీసీసీ చీఫ్ శివకుమార్‌తో రేవంత్‌రెడ్డికి ప్రత్యేక అనుబంధం ఉంది. ఆయన కర్ణాటకలో సిఎం అయితే ఇక్కడ తెలంగాణలో ఎలక్షన్ సింపుల్‌గా చేసుకోవచ్చని రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. కర్ణాటకలో ఏ పార్టీ గెలిస్తే ఇక్కడ ఆ పార్టీకి అడ్వాంటేజ్ ఉంటుంది. అందుకే కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ తెలంగాణ కాంగ్రెస్ నేతలు కూడా యాక్టీవ్ పార్ట్ తీసుకోవాలని కోరుతున్నట్లుగా తెలుస్తోంది. భారతీయ జనతా పార్టీకి కర్ణాటక ఎన్నికలు అత్యంత కీలకం. అక్కడ అధికారాన్ని నిలబెట్టుకుంటే ఆ తర్వాత టార్గెట్ తెలంగాణ అవుతుంది. అక్కడ అధికారాన్ని పోగొట్టుకుంటే మొదటికే మోసం వస్తుంది. అందుకే తెలం గాణ బిజెపి నేతలు కూడా కర్ణాటకలో తమ పార్టీ అభ్యర్థులు గెలవడానికి తమ వంతు ప్రచార సాయం చేయడానికి బెంగుళూరు వెడుతున్నారు. బిజెపి తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ కర్ణాటకలో ప్రస్తుతం ప్రచారం చేస్తున్నారు. తాజాగా అక్కడ కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా జోరుగా ప్రచారం చేశారు. ప్రస్తుతం అక్కడ ప్రధాని నరేంద్ర మోడీ ప్రచారంలో బిజీగా ఉన్నారు. ●

# సరిహద్దు శాంతి..

అసోం

**ఎ.వి.వి ప్రసాద్**

అయిదు దశాబ్దాల కల మొత్తానికి ఫలించింది. ఈశాన్యంలో శాంతి గతవారం కొత్త చిగురుతొడిగింది. అసోం, అరుణాచల్‌ప్రదేశ్ మధ్య రావణకాష్టంలా రగులుతున్న సరిహద్దు సమస్య పరిష్కారం కనుగొనడంతో ఉభయ రాష్ట్రాల పాలనాయంత్రాంగాలేకాక ప్రజలు కూడా హాయిగా ఊపిరిపీల్చుకున్నారు. అసోం సిఎం హిమంత బిశ్వశర్మ, అరుణాచల్ సిఎం పెమాఖండు వివాద పరిష్కార ఒప్పందంపై సంతకాలు చేయడంతో అటు కేంద్రానికి కూడా పెద్ద తలనొప్పి తొలగినట్లయింది. నిజానికి ఈ వివాదం గత 50యేళ్లుగా సృష్టిస్తున్న సమస్యలు అన్నీఇన్నీ కావు. అవిభక్త అసోంలో ఉన్నప్పుడు ప్రజలకు గల సౌకర్యాలలో మార్పురావడంతో దాదాపు 123 గ్రామాల ప్రజలకు కొత్త సమస్యలు తలెత్తాయి. అరుణాచల్ ఏర్పడిన తరువాత నుంచి తమ సమస్యలు పరిష్కరించవలసిందిగా వారు కేంద్రాన్ని కోరుతూనేఉన్నారు. అయితే వారికల ఫలించే సమయం ఇప్పటికి వచ్చింది. ఈ రెండు రాష్ట్రాల నడుమ 804 కి.మీ సరిహద్దు ఉంది. అరుణాచల్ ఏర్పడిన తర్వాత కొంత కాలం సజావుగానే సాగినా, క్రమంగా వివాదం ముదిరి ఆ రెండు రాష్ట్రాలతోపాటు, కేంద్రానికి కూడా పెద్ద తలనొప్పి మొదలయింది. ఉమ్మడి రాష్ట్రంలో కలిసిమెలసి ఉన్నవారిమధ్య వైషమ్యాలు మొదలయ్యాయి. భూముల ఆక్రమణ ప్రధాన సమస్యగా మారింది. ఇక్కడి వారు అక్కడి భూములను, అక్కడి వారు ఇక్కడి భూములను ఆక్రమిస్తున్నారనే ఆరోపణలు ఎక్కువయ్యాయి. ఇది వివాదంగా పరిణమించడమేగాక, కొన్ని సందర్భాలలో హింసకు కూడా దారితీసింది. 1989 నుంచి ఈ సరిహద్దు వివాదం సుప్రీంకోర్టులో కూడా నలుగుతోంది. బ్రిటిష్ హయాంలో కొండ ప్రాంతాలు మైదాన ప్రాంతాల మధ్య సరిహద్దుల నిర్ణయానికి పాటించిన విధానాలే తరువాత కూడా కొనసాగడంతో, కొత్త రాష్ట్రాలేర్పడినప్పుడు అవే సమస్యగా మారాయి. స్వాతంత్ర్యం రావడానికి ముందు ఏర్పడిన ఈశాన్య ప్రాంత సరిహద్దు సంస్థ అసోం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా కొనసాగింది. 1972లో అసోంను విభజించి అరుణాచల్ ఏర్పాటు చేసిన తర్వాత అది 1987వరకు కేంద్ర పాలిత ప్రాంతంగానే ఉంది. ఎన్నో ఆందోళనలు జరిగిన తర్వాత గానీ అరుణాచల్‌కు రాష్ట్రప్రతిపత్తి ఏర్పడలేదు. దాదాపు 3000 చ.కిమీ భూమి అరుణాచల్ ప్రాంతం నుంచి అసోంకు బదలీ చేశారనీ, సరిహద్దు వివాదం ముదరడానికి అదికూడా ఒక కారణమైందనీ అంటారు. తమ నుంచి బదలీ చేసిన ఆ ప్రాంతానికి తాము అనుమతించలేదనీ, చట్టవిరుద్ధంగా అన్యాక్రాంతం చేశారనీ అరుణాచల్ అనేక సార్లు పేర్కొంది. అరుణాచల్‌కు రాష్ట్ర ప్రతిపత్తి ఏర్పడిన తర్వాత ఈ సమస్య పరిష్కారం కోసం ఒక త్రైపాక్షిక కమిటీ ఏర్పాటు చేశారు. ఈకమిటీ పలుమార్లు సమావేశమై చర్చలు జరిపినా, ఎక్కడి వివాదం అక్కడే కొనసాగింది గాని ఎటువంటి పరిష్కారం లభించలేదు. అరుణాచల్‌ప్రదేశ్ 'ఆక్రమణలు' జరుపుతోందంటూ 1989లో అసోం సుప్రీంకోర్టు గడపతొక్కింది. అది మొదలు వివాదం మరింత జటిలమై పలుసందర్భాలలో హింసాకాండకు కూడా దారితీసింది. కోర్టులో కూడా వివాదానికి పరిష్కారం లభించే సూచనలు కనిపించకపోవడంతో, కోర్టువెలుపల పరిష్కారానికి చర్చలు జరపవలసిందిగా నరేంద్రమోడీ ప్రభుత్వం సూచించింది. దాని వెనుక సూత్రధారి అమిత్‌షాయే అంటారు. షా చొరవతోనే ఉభయరాష్ట్రాల ముఖ్యమంత్రులు గత రెండేళ్లుగా మూడు పర్యాయాలు చర్చలు జరిపారు. గత సంవత్సరం జూలైలో ఉభయ రాష్ట్రాలు ఒక తాత్కాలిక ఒప్పందంపై సంతకాలుచేశాయి. దాని ప్రకారం అంతా సవ్యంగా జరిగితే తుది ఒప్పందం చేసుకోవాలనికూడా నిర్ణయించాయి. దాని ప్రకారం వివాదాస్పద గ్రామాల సంఖ్యను 123నుంచి 86కు తగ్గించుకోవాలి. కేబినెట్ మినిస్టర్ల నాయకత్వంలో 12కమిటీలను ఏర్పాటుచేసుకొని వివాద పరిష్కారానికి దారులువెతకాలి. ఆ ప్రకారమే కమిటీలు ఏర్పాటయ్యాయి. రెండు రాష్ట్రాల చారిత్రక దృక్పథం, జాతి సారూప్యతలను దృష్టిలో ఉంచుకొని అరుణాచల్‌లోని కొన్ని ప్రాంతాలను అసోంలోకి బదలీ చేయడంవల్ల ఏర్పడే కొత్త సమస్యలను పరిష్కరించడానికి త్రిసభ్య కమిటీ కొన్ని సూచనలుచేసింది. అసోంనుంచి కూడా కొన్నిభూభాగాలను అరుణాచల్‌కు బదలీ చేయాలని కమిటీ చేసిన సిఫారసు విషయంలో కొంత కాలంనుంచి స్తబ్ధత ఏర్పడినా, అమిత్‌షా చొరవతో అదికూడా ఇప్పుడు పరిష్కారమైనట్లే కనిపిస్తోంది. 123 గ్రామాలలో 71 గ్రామాలు పూర్తిగా పరిష్కారమైనా, దాదాపు 50గ్రామాల పరిస్థితి త్రిశంకు స్వర్గంలా మారింది. 10 గ్రామాలు అసోంలోనే కొనసాగాలనీ, 60 గ్రామాలను అరుణాచల్‌లో చేర్చవచ్చనీ చివరికి ఒక అంగీకారానికి వచ్చారు. మిగిలిన51గ్రామాలలో 49గ్రామాల సరిహద్దులను ప్రాంతీయ కమిటీలు రెండు, మూడు నెలలోగా పరిష్కరించాలనీ, ఓమూడు గ్రామాలను మాత్రం ఆరునెలల్లో పరిష్కరించాలనీ తాజాగా కుదిరిన ఒప్పందంలో పేర్కొన్నారు. గతవారం కుదిరిన ఒప్పందమే ఆఖరిదని కూడా చెప్పవచ్చు. అసోంకు అరుణాచల్‌తో ఉన్నట్లుగానే మిజోరం, నాగాలాండ్‌తోకూడా సరిహద్దు సమస్యలు ఉన్నాయి. అవికూడా ఇదేవిధంగా పరిష్కామైతే ఈశాన్యంమొత్తం శాంతివనంగా మారుతుంది. మిజోరం రాష్ట్రంగా ఏర్పడడానికి ముందు అసోంలో ఒకజిల్లాగా ఉండేది. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత అక్కడక్కడా అరుణాచల్ తరహాలోనే సరిహద్దు సమస్యలు మొదలయ్యాయి. అసోం సిఎం శర్మకూడా అరుణాచల్‌తో పరిష్కారమైనట్లుగా మిజోతోకూడా పరిష్కారం కావాలనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దానితోపాటు నాగా సమస్య కూడా పరిష్కారం కాగలదనే ఆశిద్దాం. మేఘాలయతో కూడా కొన్ని సరిహద్దు సమస్యలున్నాయి. వాటిని కూడా ఇదే తరహాలో పరిష్కరించుకోవలసి ఉంది. ●



హిమంత బిశ్వశర్మ

# అధ్యక్ష ఎన్నికలకు 'ట్రంప్' తీరే వేరు..!

అమెరికా

**గన్ని మోహన్**

ఆయన ఏ వ్యాఖ్యలుచేసినా సంచలనమే. ఆయన చేసే చేష్టలు, పలికే వ్యాఖ్యలు..సొంతపార్టీని సైతం ఇరుకున పెడుతుంటాయి. నిత్యం వివాదాలబాటన నడుస్తూ తరచూ న్యాయస్థానాల్లో వ్యాజ్యాలను ఎదుర్కొనే ఆ రాజకీయ వేత్త ఎవరోకాదు. అగ్రరాజ్యం అమెరికాకు గత అధ్యక్షుడుగా పనిచేసినవారే. ఇపుడు తనంతతాను 2024 అధ్యక్షఎన్నికలకు అభ్యర్థిగా ప్రకటించుకుని ప్రచారాన్నికూడా షురూచేసేసారు. అంతేకాకుండా ప్రత్యర్థి ప్రచారం ప్రారంభించిన ఘట్టంపై అప్పుడే జోకులు పేల్చడం కూడా ప్రారంభించారు. డొనాల్డ్ ట్రంప్ రిపబ్లికన్ అభ్యర్థిగా అమెరికాకు అధ్యక్షుడుగా పనిచేసిన సంగతి తెలిసిందే. పనిచేసిన తొలినాళ్లనుంచే ఆయన వివాదాలతో సవారీచేసారు. అఫ్ఘాన్‌నుంచి సేనల తరలింపునుంచి ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్, ఆఫ్ఘన్‌లో తాలిబన్లపట్ల అనుసరించిన వైఖరి, ఐసిసి ఉగ్రవాదంపై ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాల్లోనే నడిచాయి. ఇపుడు తాజాగా అధ్యక్ష బరిలోకి దిగిన డొనాల్డ్‌ట్రంప్ తన ప్రత్యర్థి ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్ ప్రచార భేరిని వెక్కిరిస్తుండటం విశేషం. వాస్తవానికి జోబైడెన్‌కు తాను మాట్లాడాల్సింది మరిచిపోయి మరికొన్ని అంశాలనుప్రస్తావిస్తూ చేసిన ప్రసంగ సందర్భాలు కొన్ని ఉన్నాయి. మసకబారిన బైడెన్ కంటిచూపును కూడా ట్రంప్ వెక్కిరింతకు సాధనంగా వాడుకున్నారు. న్యూహ్యాంప్‌షైర్‌లో ప్రచారంలో పాల్గొన్న ఈ రిపబ్లికన్ నాయకుడు బైడెన్ మాట్లాడుతున్నట్లే అచ్చుగుద్దినట్లు మాట్లాడుతూ హేళనచేయడం, ఆపై తనప్రసంగం మధ్యలో బైడెన్ మాట్లాడాల్సింది మరిచిపోయినట్లు నటించి తర్వాత స్టేజి దిగేందుకు ఎటువెళ్లాలో తెలియక తికమకపడుతున్నట్లు కనిపించి తన మద్దతుదారులకు కనువిందుచేసారు. చివరకు ఎడమవైపు చేయి చూపిస్తూ అటువైపు మెల్లగా అడుగులో అడుగువేస్తూ ట్రంప్ నడవడం బైడెన్‌ను గుర్తుకు తెచ్చింది. ప్రచారసభల్లో ఇపుడు తొలి పర్వంగా ట్రంప్ బైడెన్‌ను హేళన చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఈ సందర్భం గుర్తుకు తెస్తోంది. వారం రోజుల క్రితమే బైడెన్ అధ్యక్షపదవికి తనను బలపరచాలంటూ ప్రతిపాదనలు తెచ్చారు. ఆయనతోపాటు ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ ఇద్దరూ పాల్గొన్న ఈవిడియో అమెరికా మొత్తం ప్రసారమైన సంగతి తెలిసిందే. 80ఏళ్లకుపైబడిన బైడెన్ రెండోసారి ఎన్నికకు ప్రచారాన్ని షురూచేసారు. ఒక ప్రీప్యాకేజి విడియో విడుదలచసారని, ప్రత్యక్షంగా పాల్గొనే సత్తాబైడెన్‌కు ఉండదని, ఆయనకు మతిమరుపు ఎక్కువైందని ట్రంప్ తనప్రసంగంలో హైలైట్ చేస్తూ చెప్పుకొచ్చారు. వచ్చే ఏడాదిజరిగే అధ్యక్ష ఎన్నికలకు రిపబ్లికన్లపరంగా ట్రంప్ అధ్యక్షరేసులో ముందున్నారు. ఆయనతోపాటు మరో అభ్యర్థిరాన్‌డే శాంటిస్ రెండోస్థానంలో ఉన్నారు. అధ్యక్ష రేసులో ఉన్న ట్రంప్ ఇప్పటికే పలు న్యాయపరమైన వివాదాల్లో ఉన్నారు. మాజీ పోర్న్‌స్టార్ వివాదం నుంచి బయటపడగలిగానని భావిస్తున్న ట్రంప్ తాజాగా ఒక డిపార్టుమెంటల్‌స్టోర్ లోతనపై అత్యాచారంచేసాడని ఒక మోడల్ ఆరోపించింది. అంతేకాకుండా న్యూయార్క్ కోర్టుల్లో తన వాణిజ్యలావాదేవీలకు సంబంధించి తప్పుడు లెక్కలుచూపించి పలు పన్నురాయితీలు అంచనాలకు మించి పొందారన్న వివాదాలు కూడా ఆయన్ను వెంటాడుతున్నాయి. అలాగే అమెరికా క్యాపిటల్‌భవనంపై దాడి కేసులో విచారణ, నల్లజాతీయునిపైదాడి ఆపై మృతి కేసులో వెల్లువెత్తిన నిరసనలు, మెక్సికో సరిహద్దు వివాదాలు ఇలా ట్రంప్ హయాంలో వివాదాస్పదంగా మారాయి. మాజీ పోర్న్‌స్టార్‌తో కలయిక బైటకు రాకుండా ఆమెకు సొమ్ములిచ్చారన్న అభియోగాలు కూడా ఆయనకు కొంత ప్రతికూలం అయ్యాయి. చివరకు న్యాయస్థానానికి హాజరై న్యాయమూర్తిముందు లొంగిపోవాల్సిన పరిస్థితులను కూడా మాజీ అధ్యక్షుడు ట్రంప్ ఎదుర్కొన్నారు. అమెరికా చరిత్రలో సాక్షాత్తూ ఒక మాజీ అధ్యక్షుడు కోర్టులో లొంగిపోయిన చరిత్ర ఒక్క ట్రంప్‌కే దక్కిందన్న విమర్శలు కూడా ఆయన ఎదుర్కొన్నారు. ఎన్ని వివాదాలు వెంటాడినా రిపబ్లికన్ అభ్యర్థిగా తనకే ఛాన్స్ ఎక్కువ అని చెపుతూ ట్రంప్ తన ప్రచారం షురూచేసేసారు. అక్రమవలసలు, మూడో ప్రపంచయుద్ధాన్ని నిరోధించే ఏకైకఅభ్యర్థిని తానేనని, బైడెన్ హయాంలో ప్రపంచానికి అమెరికాను డంపింగ్ యార్డ్‌గా మార్చివేసారని ఆరోపణలుచేస్తూ వచ్చారు. బైడెన్‌పాలనపై ధనుమాడిన ట్రంప్ అమెరికాను తెలివి తక్కువ నేతలు పాలిస్తున్నారని ఎద్దేవాచేస్తున్నారు. మరోవైపు బైడెన్ ఇటీవలి తనప్రసంగాల్లో సందర్భాలు మరిచిపోవడం, వయోభారం వంటివి ఆయనకు రెండోసారి ఛాన్స్ తెచ్చిపెట్టడం కొంత కష్టమేనన్న వాదన వినిపిస్తోంది. 38 శాతం మంది డెమొక్రాట్లు బైడెన్‌కు మద్దతుగా చెపుతుంటే 57శాతంమంది మరో శక్తివంతమైనఅభ్యర్థిని నిర్ణయించాలని చెపుతున్నారు. మొదటి హయంపై నిర్వహించిన సర్వేలో ట్రంప్‌కు 70శాతం రిపబ్లికన్ పార్టీమద్దతు లభిస్తే డెమొక్రాట్లపరంగా జో బైడెన్‌కు 50శాతం మద్దతు లభించినట్లు తెలుస్తోంది. అయినాకూడా బైడెన్ వ్యవహారశైలిపై ఇపుడు ప్రపంచ దేశాల్లో ఎంతమాత్రం వ్యతిరేకతలేదు. అగ్రరాజ్యాల పరంగా ఇప్పటికీ డెమొక్రాట్ల పాలన తీరును ఎక్కడా వేలెత్తిచూపించేంతగా లేకపోవడంతోబైడెన్‌కు మరోసారి అద్యక్ష అభ్యర్థిగా ఛాన్స్‌లభించే అవకాశాలే ఎక్కువ ఉన్నట్లు ఆర్థికరంగ నిపుణులు పేర్కొంటున్నారు. ఏది ఎలా ఉన్నా ట్రంప్ తనచేష్టలు, వ్యాఖ్యలతో ప్రజల్లోకి వెళ్లి తన ఓటుబ్యాంకును పెంచుకోవాలని భావిస్తున్న ధోరణి తిరిగితిరిగి ఆయనకే చేటు తెచ్చేదిగాపరిణమిస్తుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. రిపబ్లికన్ అభ్యర్థిగా తానుసాధించిన విజయాలను చెప్పుకోవడంమాని ప్రత్యర్థిని హేళనచేస్తూ మాట్లాడినంతమాత్రాన అధ్యక్ష ఎన్నికల్లో తనకే ఓట్లు పడతాయని భావించడం భ్రమ మాత్రమేనని సొంతపార్టీ నేతలే వ్యాఖ్యలుచేయడం ట్రంప్‌కు ప్రతికూల అంశంగానే భావించాలి. ●


డొనాల్డ్ ట్రంప్

# తెలుగు కవితను భూమార్గం పట్టించిన మహాకవి శ్రీశ్రీ


డా.దేవులపల్లి పద్మజ

సాహితీ సంద్రంలో శ్రీశ్రీ, గాలి యొసగెడు క్రొత్త రెక్కలు ధరించి, అతినిరాఘాతముగా విహాయసపదాల నెరుక వడరాని యెచటకో ఎగసిపోదు అనే ప్రకృతి వర్ణన భావ కవితా విహాయసమే. గాలి క్రొత్త రెక్కలు ధరించుట అనే నూతన పదప్రయోగంతో అభ్యుదయ కవిగా నూతన ఒరవడి సృష్టించిన శ్రీశ్రీ ఆధునిక యుగకర్తగా శ్రీశ్రీ సాహిత్యంలో జనజీవన పదప్రయోగాల్లో ఇబ్బడి ముబ్బడిగా ఉపయోగించి యువతకు కర్తవ్యబోధ చేసిన గేయ రచయిత. సాహిత్యం ప్రజల కోసమే అనే లక్ష్యం విద్యాగంధం లేని, కార్మిక, కర్షక, కూలి ప్రజల కోసం హరికథ, బుర్రకథ, వీధికథలు, భాగవతములు, గొల్లసుద్దులు, జంగమకథలు, జముకుల కథలు మొదలైన ప్రక్రియల ద్వారా సాహిత్యంలో ప్రజాజీవితానికి ప్రజలను ఉత్తేజపరిచారు. దీని ద్వారా సాహిత్యంతో ప్రజాజీవితానికి గల అవినాభావ సంబంధాన్ని తెలియచేశారు. శ్రీశ్రీలో ప్రపంచాన్ని అవగాహన చేసుకున్న మార్క్సిస్టు భావాలు ఎక్కువ. రచనతో విప్లవాత్మక ధోరణి ప్రవేశపెట్టినవాడు అభ్యుదయ కవిత్వంలో ఈనాడే నరజాతికి పరివర్తన శుభసమయం అభ్యుదయం అని ఎలుగెత్తి చాటాడు. ఆకలి, పేదరికం నిర్మూలనకు కృషి చేయవలసిన పద్ధతులను తన రచనలలో వివరించారు. మూఢనమ్మకాలపై తిరుగుబాటు చేశారు. హేతువాద దృష్టికి ప్రాధాన్యతనిచ్చి స్పష్టమైన అవగాహనకు, విస్పష్టమైన జీవనానికి పునాదులు వేశారు. ప్రజలను సంఘటితపరుస్తూ వాక్‌స్వాతంత్ర్యాన్ని రచనా స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడానికి ప్రణాళికలు రూపొందించారు. చారిత్రక నేపథ్యం దాటి వాస్తవిక విధానానికి వస్తే అభ్యుదయ కవితా వికాసానికి ఆరంభం నుంచే వాస్తవిక దృక్పథం కనిపిస్తుంది. అంటే ఇది భావకవిత్వంపై చేసిన తిరుగుబాటుగా వర్ణించవచ్చును. ఊహాలోకాల విహారానంతరం మానవుణ్ణి భూమి మీదకి దించినదీ కవిత్వం. పైగా సామాన్య జనజీవితంలో కవితాస్పందన కలిగించిన అభ్యుదయ కవిత్వం, అవగాహనతోపాటు అందుబాటైన కవిత్వంగా పరిణతి చెందిన ప్రక్రియగా భావించవచ్చును. ఇటువంటి ప్రయోగాలకు ఆద్యులైన వారిలో శ్రీశ్రీ ఒకరు. ప్రారంభంలో చందశ్శాస్త్రాన్ని నేర్చిన శ్రీశ్రీ కందాలు అందంగానే చెప్పాడు. సంప్రదాయ కావ్యాలు స్పష్టంగా చదివి అవగాహన చేసుకొన్నాడు. వెంగట పార్వతీశ కవుల ప్రభావంతో సంప్రదాయ పద్యాలు రచించారు. అనంతరం అపరాధ పరిశోధక నవలలు రచించాడు. పురిపండా అప్పలస్వామి, కాళూరి నరసింగరావు, వద్దాది సీతారామాంజనేయులు, నారాయణబాబు లాంటి మహామహులతో కలిసి కవితా వ్యాసంగం విశాఖపట్టణంలో నిర్వహించేవారు. తొలినాళ్లల్లో శ్రీశ్రీపై సంప్రదాయ ముద్ర ఉందనడానికి హేతువుగా ప్రభవలోని కవితా ఖండికలే ఆధారం. భావ కవిత్వ ధోరణికి సంబంధించిన ఈ కవితా ఖండికల్లో ప్రకృతి గీతాల్లోని స్వేచ్ఛా ప్రియత్వం, మేఘశకల వర్ణనం, రజనీముద్ర, ప్రకృతి వర్ణనం, మృత్యు ప్రబోదం కనిపిస్తాయి. ప్రణయానికి సంబంధించి అభిసారిక, వియోగశాంతి, నిరీక్షణ మొదలైన ఖండికలున్నాయి. ఇతరమైన వాటిల్లో తాండవ శివుని ప్రళయనర్తనం, అంతిమ యాత్ర అనుతాత్విక గేయం, మతస్వీకృతి అనే లఘు కథాకావ్యం ఉన్నాయి. ఈ శీర్షికలను బట్టి చూస్తే అన్నీ భావకవితా శాఖకు సంబంధించినవిగానే తోస్తాయి. మహాప్రస్థానం ఆవిర్భావానికి కాస్తయించుమించుగా భారతదేశంలో స్వాతంత్ర్యాభిలాష పెరిగింది. కవితాపరంగా చూస్తే భావకవిత్వంపై తిరుగుబాటుగా అభ్యుదయ కవిత్వం వచ్చింది. 1929లో సుప్తాస్థికలు అనే గీతం శ్రీశ్రీ రచించారు. ఆధునిక భావాలు కలిగిన ఈ గీతం చందోబందోబస్తులను విదిలించుకుని అభ్యుదయ కవితకు అంకురార్పణ గావించినదని చెప్పవచ్చును. 1934లో రచించిన ఆకాశదీపం అనే వచన కవిత తొలివ్యవహారిక వచన కవితగాపేర్కొనవచ్చును. ఇది 1934 డిసెంబరు భారతిలో అచ్చయింది. పీడించేవాళ్లు, పీడించబడేవాళ్లు, బూర్జువాలు, పేదలు, భూస్వాములు, రైతు కూలీలున్న ఈ సమాజం ఆర్థిక, సాంఘిక, సామాజిక అసమానతలకు గురవుతూ వచ్చింది. ప్రజాచైతన్యం రావడంతో జమీందారీ వ్యతిరేకోద్యమం కూడా ఏర్పడినది. ఇది ప్రజాచైతన్య ఉద్యమ కాలమనే పేర్కొనవచ్చును. ఈ కాలంలో వెలువడినదే మహాప్రస్థాన గేయం. ఇరవయ్యో శతాబ్దంలో తెలుగుసాహిత్యాన్ని శాసిస్తూ, సంప్రదాయ చందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరిస్తూ అభ్యుదయ భావాలతో ప్రజల మనసులలో శాశ్వతంగా నిలిచిపోయారు. ఇది శ్రీశ్రీగారి కవితా ప్రస్థానంలో మైలురాయి. ఇందులో వాస్తవిక దృక్పథంతో రచించిన గేయాలెన్నో ఉన్నాయి. ఫ్రెంచివారి జాతీయగీతం, హరేంద్రనాథ ఛటోపాధ్యాయ రచించిన'షురుహువా హైజంగ్' అనే గీతం, నజ్రుల్ ఇస్లాం విప్లవ గీతాలు వంటివి మహాప్రస్థానం రచనకు దోహదపడినాయి. ప్రపంచ కవుల అధ్యయనంలో లామర్సెయ్యెలా, ఇంటర్నేషనల్ బరన్సన కవి రచించిన బెన్నాక్‌బరస్, అలెగ్జాండర్ బ్లాక్ రచించిన ది 'ట్వెల్వ్' ఎడ్గార్ అలెన్‌పో రచించిన గీతాలు మొదలైన వారితోపాటు కవి కొండల వెంకటరావు రచించిన శివరాత్రిప్రభ, గురజాడ ముత్యాల సరాలు, వేమన ఆటవెలదులు బరంపురం నవ్యసాహితీ పరిషత్తులో శిష్ట్లా చదివిన మారో మారో అనే గీతం, శంకర భగవత్పాదుల భజగోవింద శ్లోకాలు, జయదేవుని గీత గోవిందం, ద సీ, ద స్మైలింగ్ సీ అనే గీతం, తిక్కన అశ్వాసాంత గద్యాలు మొదలైనవి శ్రీశ్రీని జలపాతంగా ప్రవహింపచేసే అంతర్లీన విద్యుత్తుకు కారణాలు. తన అమోఘమైన శబ్దశక్తితో ఆధునిక ఆంధ్ర కవితా ప్రపంచానికి యుగకర్తగా భాసించారు శ్రీశ్రీ. వారి పూర్తిపేరు శ్రీరంగంశ్రీనివాస రావు. సామాజికస్పృహతో కూడిన రచనలతో సమాజాన్ని చైతన్య పరచడం జనులను విరాజిల్లింపచేయడం శ్రీశ్రీగారి అపురూప ఆశయం. విశ్వాసంతో నిరంతరాభ్యాసాన్ని చేస్తూ మనసు పొరలలో నిబిడీకృతమైన కొత్త విషయాలను అనుభవిస్తూ, క్రొంగొత్త రచనలు చేస్తూ ఊహాతీత వ్యక్తిత్వాన్ని వికసింపచేసుకోవడానికి ప్రేరణ శ్రీశ్రీ. 1928 సంవత్సరంలో విశాఖపట్టణంలో జన్మించిన శ్రీశ్రీ చిన్నతనం నుంచే పద్యాలు రాస్తూ, తన తండ్రి ప్రోత్సాహంతో పదహారు సంవత్సరాలకు ప్రఖ్యాత రచయితగా పేరు పొందారు. ప్రకృతితో తాదాత్మ్యం చెంది ఆ చైతన్యంలో విరాజిల్లే అంతర్ముఖ చైతన్య స్వరూపుడు, ఆధునిక యుగకర్త శ్రీశ్రీ. ఆయన రచనలలో మార్క్సిస్టు భావాలు ఎక్కువగా కనబడతాయి. 'నేను సైతం ప్రపంచాగ్నికి సమిధ నొక్కటి ఆహుతినిచ్చాను, నేను సైతం భువన భవనపు బావుటానై పైకిలేస్తా' అంటూ ఎలుగెత్తిన భావం శ్రీశ్రీగారి ఆత్మవిశ్వాసం, పట్టుదల, ధైర్యం మనకు కనబడతాయి. సమాజ ప్రభావం సాహిత్యంపై ఉంటుంది. ఆయన రచనలు వాస్తవిక దృక్పథానికి ఆదర్శమై యధార్థఘటన ప్రతిబింబించే విధంగా ఉండేవి. సమాజాన్ని ముందుకు నడిపించడమే నవ్యదృక్పథం. అచేతన వస్తువులకు చేతన ధర్మాన్ని అలంకరింపచేశారు. ప్రపంచంలో ప్రతీదీ కవితామయమేననే భావన స్ఫురింపచేశారు శ్రీశ్రీ. కళ్లుంటే చూచి, వాక్కుంటే వ్రాస్తే ప్రపంచమొక పద్మవ్యూహం, కవిత్వమొక తీరని దాహం అన్నారు. శ్రీశ్రీ ప్రముఖ సినీగేయ రచయిత. ఆయన రాసిన అనేక గేయాలు ప్రజలను పరవశింపచేసాయి. ఆహుతి, అల్లూరిసీతారామరాజు, నిర్దోషి, డాక్టరు చక్రవర్తి, ఆరాధన, ఇద్దరు మిత్రులు వంటి అనేక సినిమాలకు గేయ రచనను చేశారు. అనేక డబ్బింగ్ సినిమాలకు మాటలు, పాటలు వ్రాసారు. ఆయనస్వయంగా 'చెవిలో రహస్యం' అనే సినిమా తీయడానికి ప్రయత్నించి నష్టపోయారు. ఎన్నోరేడియో నాటికలువ్రాసారు. వారు అనేక దేశాలలో పర్యటించారు. అనేక బిరుదులను, సత్కారాలను సొంతం చేసుకున్నారు. విప్లవ రచయితల సంఘంస్థాపించి దానికి అధ్యక్షునిగా పనిచేశారు. నిత్యసాహితీ కృషీవలుడు. జీవితంలో అనేక ఒడిదుడుకులను ఎదు ర్కొన్నారు. సంపాదించిన మొత్తం పోగొట్టుకోవటం, తన అస్థిరత వల్లసాహిత్య సంఘాలలో కలహాలు రావటం వంటివి అనేక ఆయన చవిచూశారు. అయినప్పటికి ధైర్యంకోల్పోకుండా అడుగు ముందుకేశారు. ఆయన ఆలోచనలలో దాపరికం లేకపోవడంవలన అనేక సందర్భాలలో సమస్యలను ఎదుర్కొన్నారు. చమత్కార సంభాషణలలో మర్మగర్భిత మాటలలోను శ్రీశ్రీదిట్ట. ఏదీ తనం తటాతానై నీ దరికిరాదు, శోధించి సాధించాలి' కుదిరితే పరిగెత్తు, లేకపోతే నడువు, అదీ చేతకాకపోతే పాకుతూపో, అంతేకాని ఒకేచోట కదలకుండా ఉండిపోకు' నువ్వు పడుకునే పరుపు నిన్ను చీదరించుకోక ముందే బద్ధకాన్ని వదిలించుకో' ఈ జన్మని సద్వినియోగం చేసుకోకుండా లేని జన్మ గురించి ఆలోచించటం వ్యర్థం. వంటి అనేక ప్రేరణాత్మక సందేశాలిచ్చి ప్రజలను ముఖ్యంగా యువతనుమేల్కొలిపారు. శ్రీశ్రీ శబ్దశక్తితో చాకచక్యం చూపడంతోపాటు వర్గసిద్ధాంతాన్ని వరుస క్రమంగా నడిపించాడు. సమసమాజ సిద్ధాంతం కోసం కవిత్వంద్వారా శ్రమతో నూతన వ్యవస్థ నాంది పలికాడు. మార్క్సిస్టు తత్వానికి తెలుగులో భాష్యం చెప్పినవాడు శ్రీశ్రీ. ఆధునిక యుగ్గాన్ని కవిత్వం ద్వారా నడిపించగల శక్తి శ్రీశ్రీకి మాత్రం ఉందన్నా అతిశయోక్తికాదు. 'అగ్గిపుల్ల, సబ్బుబిళ్ల కాదేదీ కవితకనర్హం' అంటూ చైతన్యదిశగా నడిపించారు. చివరిదశలో కేన్సర్ వ్యాధితో బాధపడి 1983లో జూన్ 15న తిరిగిరాని లోకాలకు పయనమయ్యారు. శ్రీశ్రీగారి చరిత్ర అనంతం. నాటికీ, నేటికీ, ఏనాటికీ సాహిత్య లోకానికి ఆదర్శప్రాయుడై మనందరిలోను నిత్యనూతనంగా జీవిస్తున్న వ్యక్తి శ్రీశ్రీ. వారికి సాహిత్య నీరాజనాలు. ●


నేడు శ్రీశ్రీ జయంతి

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
30-4-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 89 పేజీలు : 10+4 వెల : 8.00

నేడు ప్రధాని మన్‌కిబాత్ 100వ ఎపిసోడ్ 2లో
'పుల్వామాదాడిపై శ్వేతపత్రం విడుదల చేయాలి' 7లో



## వివేకా హత్య కేసు: భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్ కొట్టివేత

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి బె యిల్ పిటిషన్‌ను నాంపల్లి సిబిఐ కోర్టు డిస్మిస్ చేసింది. దీంతో పాటు ఆయన రిమాండును మరోసారి పొడిగించింది. భాస్కర్ రెడ్డిని హైదరాబాద్ సిబిఐ అధికారులు అ రెస్టు చేసి చంచల్‌గూడ జైల్లో రిమాండులో వుంచడం తెలిసిందే. ఆయన రిమాండు గడువు ముగియడంతో సిబిఐ అధికారులు శనివారం నాడు కోర్టులో హాజరు పరిచారు. ఇదే సమయంలో భాస్కర్ రెడ్డి తరపున ఆయన న్యాయవాదులు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. భాస్కర్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నందున ఆయనకు బెయిల్ ఇవ్వాలని

≫9

బిఆర్ అంబేద్కర్ పేరిట నిర్మించిన పాలనా భవనం
నేటి ఉదయం సుదర్శన హోమం, చండీయాగం
మధ్యాహ్నం విధినిర్వహణ ప్రారంభించనున్న సిఎం, మంత్రులు
ఒకే సారి కీలక ఫైళ్లపై సంతకాలు
300 సిసి కెమెరాలతో పటిష్ట భద్రత



# సాకారమైన తెలంగాణ 'శ్వేత సౌధం'

## ప్రారంభోత్సవానికి ముస్తాబైన కొత్త సచివాలయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్29:** చార్మినార్... గోల్కొండ కోట... 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం... కొత్తగా అధునాతన పాలనా సౌధం, తెలంగాణ ఖ్యాతిని, భాగ్యనగర విఖ్యాతిని నలుదిశలా చాటేలా తెలంగాణ నూతన సచివాలయం కార్యరూపం దాల్చింది. అభివృద్ధి, విస్తరణలో శరవేగంగా దూసుకుపోతున్న మహానగరానికి తలమానికం. నాలుగు కోట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజల పాలనకు ఇది హృదయస్థానం. 26 నెలల రికార్డు సమయంలో సచివాలయ నిర్మాణాన్ని పూర్తి చేశారు. కలలుగన్న, నవ్యపాలనా ప్రాసాదం ప్రారంభానికి సిద్ధమమైంది. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ తెలంగాణ సచివాలయ సౌధం ప్రారంభోత్స వానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. 28 ఎకరాల విశాలమైన విస్తీర్ణంలో 8 ఎకరాల మేర పచ్చదనం మధ్య తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక వారసత్వానికి ప్రతిబింబంగా.. రూ.610 కోట్ల అంచనా వ్యయంతో సచివాలయాన్ని నిర్మించారు. 12వేల మంది కార్మికులు... 3 షిఫ్టుల్లో శ్రమించ 10లక్షల 52వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో... ఆరు అంతస్తుల్లో అద్భుత కట్టడాన్ని నిలబెట్టారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయినా ఉద్యోగులు పని చేసుకునేందుకు వీలుగా గాలి, వెలుతురు వచ్చేలా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఇంజనీర్లు డిజైన్ చేశారు. అరు అంతస్తులు 635 గదులు, 24 లిఫ్టులు, నాలుగు గుమ్మాలు, 875 తలుపులతో భారీనిర్మాణం అన్నిహంగులతో ప్రారంభానికిసంసిద్ధమైంది. ప్రత్యేకంగా 30 కాన్ఫరెన్స్ హాళ్లను ఏర్పాటు చేశారు. ఇక్కడి నుంచే క్షేత్రస్థాయి అధికారులతో

≫9

# చిన్నారి ప్రాణం తీసిన నాలా

జిహెచ్‌ఎంసి నిర్లక్ష్యమే కారణం
పాలకోసం వెళ్లి కొట్టుకుపోయింది..
కనిపించని సూచిక బోర్డులు
భారీ వర్షం వచ్చినా జాగ్రత్తలు తీసుకోని అధికారులు
కొట్టుకుపోయిన కార్లు, బైకులు



మృతదేహాన్ని నాలా నుంచి బైయటకు తీస్తున్న సిబ్బంది.
ఇన్‌సెట్: చిన్నారి మౌనిక (ఫైల్)

**హైదరాబాద్ (బేగంపేట) ఏప్రిల్ 29,ప్రభాతవార్త:** నగరంలో శనివారం ఉదయం కురిసిన భారీ వర్షం తో పాటు జీహెచ్‌ఎంసీ అధికారుల నిర్లక్ష్యం ఓ బాలిక ప్రాణాలను బలిగొంది. సికింద్రాబాద్ రాంగోపాల్‌పేట డివిజన్ కళాసీగూడా లో ఉదయం పాల ప్యాకెట్ తీసుకుని వచ్చేందుకు ఇంటి నుంచి సమీపంలోని షాపుకు బయలు దేరిన అన్నా చెల్లెళ్లలో అన్నను కాపాడి చెల్లి వరద ఉద్ధృతికి కొట్టుకుపోయిన సంఘటన సికింద్రాబాద్ పరిధిలోని రాంగోపాల్‌పేట డివిజన్ కళాసీగూడాలో చోటుచేసుకుంది. కళాసీగూడా లోని ఇంటి నుంచి షాపుకు బయలు దేరిన కార్తీక్, మౌనికలు నడుస్తున్న క్రమంలో నాలాపైన ఉన్న రంధ్రాన్ని గుర్తించకపోవడం, అదే ప్రాంతంలో మౌనిక(11) కాలు పెట్టడంతో వరద నీటి తీవ్రతకు అక్కడ జారిపడి నాలాలోకి కొట్టుకుపోయింది. ఈ సంఘటన

≫9

# జెఇఇ మెయిన్స్‌లో తెలుగు విద్యార్థుల హవా



## ఆలిండియా మొదటి ర్యాంక్ సాధించిన తెలంగాణ విద్యార్థి

100 పర్సంటైల్ సాధించిన 16 మంది
11 మంది తెలంగాణ.. 5 గురు ఎపి విద్యార్థులు
మొత్తం 43 మందిలో 100 పర్సంటైల్
నేటి నుంచి అడ్వాన్స్‌డ్‌కు దరఖాస్తుల స్వీకరణ

| 100 పర్సంటైల్ సాధించిన తెలంగాణ విద్యార్థులు | |
|---|---|
| 1 | సింగరాజు వెంకట్ కౌడిన్య |
| 06 | అల్లం సుజయ్ |
| 07 | వావిలాల చిద్విలాస్ రెడ్డి |
| 08 | బిక్కిన అభినవ్ చౌదరి |
| 10 | అభినీత్ మాజెట్టి |
| 17 | గుత్తికొండ అభిరామ్ |
| 18 | ఎం లక్ష్మీనరసింహా మాధవ్ భరద్వాజ్ |
| 20 | పాలూరి జ్ఞాన కౌశిక్‌రెడ్డి |
| 21 | రమేష్ సూర్య తేజ |
| 40 | నందిపాటి సాయి దుర్గరెడ్డి |
| 41 | ఈవూరి మోహన శ్రీధరరెడ్డి |
| **100 పర్సంటైల్ సాధించిన ఏపీ విద్యార్థులు** | |
| 02 | కల్లకూరి సాయినాథ్ శ్రీనాథ్ |
| 12 | పునుమల్లీ లోహిత్ ఆదిత్య సాయి |
| 35 | సి మిఖిల్ |
| 37 | నిమ్మకాయల ధర్మతేజ రెడ్డి |
| 38 | దుగ్గినేని వెంకట యోగేష్ |

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీలు, ఎన్ఐటీల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (జేఈఈ)-2023 మెయిన్స్ ఫలితాలను పరీక్షను నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) శనివారం ప్రకటించింది. 100 పర్సంటైల్‌తో ఆలిండియా మొదటి ర్యాంక్‌ను తెలంగాణకు చెందిన సింగరాజు వెంకట్ కౌడిన్య సాధించాడు. కౌడిన్యతోపాటు మరో 10 మంది తెలంగాణ విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించారు. దేశ వ్యాప్తంగా 43 మంది విద్యార్థులు రెండు సెషన్‌లలో కలిపి 100పర్సంటైల్(ఎన్‌టీఏ స్కోర్)ను సాధించారు. 100 పర్సంటైల్‌లో తెలుగు విద్యార్థులు హవా కొనసాగింది. తెలంగాణ, ఏపీ విద్యార్థులు 16 మంది 100 పర్సంటైల్‌ను సాధించారు. వారిలో 11 మంది తెలంగాణ విద్యార్థులుండగా.. 5 మంది ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు ఉన్నారు. జేఈఈ మెయిన్‌లో నుంచి 2.50 లక్షల మంది విద్యార్థులకు అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించగా.. వారు

≫9

# ఒఆర్ఆర్‌లో భారీస్కాం!

## చేతులు మారిన వెయ్యి కోట్లు..

దేశంలోనే అతిపెద్ద కుంభకోణం
పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 29 ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరానికి మణిహారంగా ఔటర్ రింగ్ రోడ్డును నిర్మించిందని, దీన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తరువాత ఔటర్‌రింగ్ రోడ్డుతో పాటు అంతర్జాతీయ విమానశ్రయాన్ని నిర్మించిందన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఔటర్ రింగ్ రోడ్డు కోసం గత ప్రభుత్వం రూ. 6696కోట్ల రూపాయల పెట్టుబుడలను పెట్టిందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఔటర్ రింగ్ రోడ్డును నిర్మించిందని, తెలంగాణాకు పెట్టుబడులు పెడుతున్నారంటే, విమానశ్రయం, ఔటర్ రింగ్ రోడ్డు ప్రామాణికం అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా టోల్ వసూలు చేసే బాధ్యతలను ఈగల్ ఇన్‌ఫ్రాకు కట్టబెట్టిందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డును ఆదాయ వనరుగా మంత్రి కెటిఆర్ మిత్ర బృందం ఉపయోగించుకుందన్నారు. ఈ ఆదాయాన్ని శాశ్వతంగా ఉపయోగించుకునేందుకు కెటిఆర్ కుటుంబం ఆలోచిందన్నారు. తమ కుటుంబానికి లాభం ఉందని, 30 సంవత్సరాల పాటు ప్రైవేటు సంస్థకు కట్టబెట్టాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. ఔటర్ రింగ్ రోడ్డును మంత్రి కెటిఆర్ ప్రైవేటుకు తాకట్టుపెట్టారన్నారు. వేల కోట్ల రూపాయల ఆదాయం వచ్చే రింగ్ రోడ్డును ప్రైవేటు అమ్మేశారన్నారు. పెట్టుబడులు అంటే నూతన ఇన్‌ఫ్రాస్ట్రర్చర్ ఏర్పాటు చేయాలని, కానీ ఉన్నవాటిని తాకట్టు పెట్టడం కాదన్నారు. రూ.30వేల కోట్ల ఆదాయం వచ్చే ఔటర్‌ను రూ. 7380కోట్లకు ముంబైకి కంపెనీకి తాకట్టుపెట్టారన్నారు. దీని వెనుక మాజీ సిఎస్ సోమేష్ కుమార్ వ్యవహారం నడిపారని, అరవింద్‌కుమార్ సంతకం పెట్టారన్నారు. ప్రభుత్వం దిగుపోయే ముందు తీసుకున్న ణ్ణియాలను వచ్చే ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. దేశంలోనే ఇది అత్యంత పెద్ద కుంభకోణం అన్నారు. ఇందులో రూ.1000కోట్లు చేతులు మారాయని, ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లో ఆమోదించదన్నారు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత మొట్టమొదటి సారిగా దీనిపై విచారణ జరిపిస్తామన్నారు. యాజమాన్యం కూడా జైలుకు వెళ్లాల్సి వస్తుందన్నారు. సోమేష్‌కుమార్, అరవింద్ కుమార్, జయేష్‌రంజన్ నిర్ణయాలన్నింటిపై కాంగ్రెస్ పార్టీ సమీక్షిస్తుందన్నారు. ఈ విషయాలన్నింటిపై బిజెపి ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. ప్రజల ఆస్తులు కెసిఆర్ అమ్ముతుంటే బండి సంజయ్, కిషన్‌రెడ్డిలు ఎందుకు స్పందించడం లేదన్నారు. దీనిపై బిజెపి నేతలు స్పందించాలన్నారు. ప్రజలు ఔటర్ రింగ్ రోడ్డును వినియోగించుకునే పరిస్థితి లేదన్నారు. టెండర్ విధానాలపై విచారణ సంస్థలన్నింటికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. వాస్తవంగా ఇంతకుముందు దీన్ని ఆదానీకి కట్టబెట్టాలని చూసారని, ఆరోపణల నేపథ్యంలోముంబైకి చెందిన కంపెనీకి తాకట్టుపెట్టారన్నారు. 2018 నుంచి ఎవరికి టోల్ వసూలు బాధ్యతలు ఇచ్చారో హెచ్ఎండిఏ అధికారులకు బయటపెట్టాలన్నారు. ప్రజలకు అవసరం అయ్యే ఔటర్ రింగ్ రోడ్డును ఇప్పుడు అమ్మాల్సిన అవసరం ఏం వచ్చిందన్నారు.

# పాదయాత్ర తర్వాత బస్సుయాత్ర

## సిఎల్‌పి నేత భట్టివిక్రమార్క

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:** ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తవుతున్నా కట్టిన ప్రాజెక్టులకు డిస్ట్రిబ్యూటరీ కాలువలు కూడా తవ్వలేదని ఈ ప్రభుత్వం ఒక దున్నపోతులా నిద్రపోతుందని సీఎల్పీ నేత భట్టివిక్రమార్క విమర్శించారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా జనగామ నియోజకవర్గంలోని కొర్రుతండాలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ తెచ్చుకున్నదే నీళ్లు, నిధులు నియామకాల ఆత్మగౌరవం కోసం ఈ నాలుగింటిలో అత్యంత ప్రధానమైంది నీళ్లు ఆ నీళ్లకు సంబంధించి పెద్దఎత్తున వాడుకోవడానికి అవకాశం ఉన్న నది గోదావరి. ఆ గోదావరి నది నీటిని జనగామ పరిసర ప్రాంతాలకు నీళ్లు తీసుకవచ్చి ఇక్కడ కరువు కాటకాలు లేకుండా చేయాలని సంకల్పంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్ఆర్ సీఎం ఉన్న

≫9

# నిరుద్యోగుల నెత్తిన 'కోట్ల' టోపీ



పట్టుబడ్డ ముఠా నుంచి జప్తు చేసిన వస్తువులను మీడియాకు చూపుతున్న సైబర్ క్రైం డిసిపి స్నేహా మెహ్రా, టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు

ఆరువేల మందికి భారీగా టోకరా
దక్షిణాది రాష్ట్రాల నిరుద్యోగులను వంచిస్తున్న సంస్థ
టాస్క్‌ఫోర్స్, సైబర్ క్రైం పోలీసులకు పట్టుబడ్డ ముఠా

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** ఇప్పటి వరకు ఢిల్లీతో పాటు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన నేరగాళ్లు దక్షిణాది రాష్ట్రాల నిరుద్యోగులను మోసం చేయడం చూశాం. ఈ క్రమంలో అనేక మంది ఉత్తరాది నేరగాళ్లు పట్టుబడడం కూడా జరిగింది. అయితే దీనికి భిన్నంగా హైదరాబాద్ కేంద్రంగా దక్షిణాది రాష్ట్రాల నిరుద్యోగులకు టోకరా వేస్తున్న ఓ గోల్‌మాల్ సంస్థ బాగోతాన్ని టాస్క్‌ఫోర్స్, సైబర్ క్రైం పోలీసులు సంయుక్తంగా దాడిచేసి రట్టుచేశారు. ఈ సందర్భంగాఈ సంస్థ నిర్వాహకుడితో పాటు అతని అనుచరులను, 32 మంది టెలికాలర్స్‌ను అరెస్టు చేసి వారి వద్ద నుంచి లక్ష రూపాయల నగదుతో పాటు 148 సెల్‌ఫోన్లు, 14 లాప్‌టాప్‌లను, ఇంకొన్ని వస్తువు లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ క్రైం డిసిపి స్నేహా మెహ్రా శనివారం మీడియాకు వెల్లడించారు. సిద్దిపేట్‌కు చెందిన గడ్డగోని చంద్రశేఖర్ గౌడ్ ఓ చిరుద్యోగి. 2008 నుంచి ఏడాది పాటు ఎల్ఐసిలో నెలకు ఎనిమిది వేల రూపాయల వేతనంపై చిన్నపాటి ఉద్యోగంచేసి ఆ తరువాత కోటక్ మహేంద్ర బ్యాంకుకు మారాడు. దీని తరువాత జిఈ మనీ అనే సంస్థకు, ఆ తరువాత సాకేత్ అనే ఇంకో సంస్థకు మారాడు. ఈ క్రమంలో అతని సంపాదన పెద్దగా లేక పోవడంతో సొంతంగా ఏమైనా చేయాలని అనుకున్నాడు. ఇలా అనుకున్నదే తడవుగా పంజాగుట్టలో 2021లోకరోనా సమయంలో ఓ ఇంటికి లక్షా 30 వేల రూపాయల అద్దెకు

≫9



# చంద్రబాబుతో పవన్ భేటీ

తాజా రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలపై చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్29:** తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. దాదాపు గంటసేపు ఇద్దరి మధ్య చర్చలు సాగాయి. ఆంధ్రప్రదేశ్‌లోని తాజా పరిస్థితులు, ప్రజా సమస్యలపై ఈ భేటీలో చర్చించినట్లు సమాచారం. హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసంలో శనివారం సాయంత్రం ఇరువురు నేతలు సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో ఇరువురు నేతలు భేటీ కావడం ఇది మూడోసారి. దీంతో వీరిద్దరి భేటీపై రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. చంద్రబాబు పవన్ భేటీతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి. విశాఖలో మొదటిసారి జీవో నెంబర్1 అంశంపై వీరు సమావేశం కాగా, మరోసారి కుప్పంలో చంద్రబాబును ఆంక్షలు పెట్టి అడ్డుకోవటంతో పవన్ కలిశారు. ఇప్పటితో వీరు సమావేశం కావడం ఇది మూడోసారి. ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలపై కలిసి పోరాడే అంశాలపై కీలక చర్చ జరిగినట్లు సమాచారం. వైసీపీ అరాచకాలను తిప్పికొట్టే అంశం కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది.

## రాజుల కట్టడాల తరహాలో నిర్మితమైన కొత్త సచివాలయం

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** కొత్త సచివాలయం రాజుల కట్టడాల తరహాలో నిర్మాణం చేసుకున్నారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యలు మల్లురవి మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పేరు కోసమే వేల కోట్లు ఖర్చు చేసి కొత్త సచివాలయం కట్టించారని అన్నారు. ఈ అతిపెద్ద సచివాలయం ప్రజలకు ఏ విధంగా ఉపయోగ పడుతుంది ప్రశ్నించారు. సిఎం చాంబర్, ఐఎఎస్ అధికారులకు పెద్దగా ఉంటాయని, కానీ ప్రజలకు ఒరిగేది ఏమిటనాన్నరు. రాజ్యప్రసాదాలు అనువుగా ఏర్పాటు చేసుకున్నారన్నారు. పాత సచివాలయం బాగుండేం దన్నారు. రైతులకు ఉచిత కరెంటు, లక్షల ఇండ్లు, రుణమాఫి, ఆరోగ్యశ్రీ వంటి నిర్ణయాలు పాతసచివాలయంలోనే జరిగాయన్నారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కూడా నిర్ణయం తీసుకున్నారన్నారు. కొత్త సచివా లయం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. దళిత బంధు, మూడు ఎకరాల భూమి, నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ, డబుల్‌బెడ్ ఇళ్లకు కొత్త సచివాలయం ఉపయోగపడతదా అన్నారు.


శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

## కర్ణాటకలో బిజెపి జెండా ఎగరడం ఖాయం

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** కర్ణాటకలో మరోసారి బిజెపి జెండా ఎగరడం ఖాయమని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ స్పష్టం చేశారు. శనివారం కర్ణాటక రాష్ట్రం బెల్లారి సిటీ నియోజకవర్గంలో 15వ వార్డులో బిజెపి అభ్యర్థి గాలి సోమశేఖరరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డికె అరుణ మాట్లాడుతూ రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం ఉండాలన్నారు. వేరేవేరే ప్రభుత్వాలు ఉంటే, రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తాన్నారు. దీనికి తెలంగాణ ప్రభుత్వం అంటూ ఉదాహరించారన్నారు. కర్నాటకలో ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని చెప్పడం అంతే మీడియా ప్రచారమే అన్నారు. ఢిల్లీలో లేదు, గల్లీలో లేని పార్టీ కాంగ్రెస్‌కు ప్రజలు ఎందుకు ఓటు వేస్తారన్నారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 41

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 29:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 41 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,43,603పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 5909 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,87,93,956మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,39,150 మంది కోలుకోగా (99.47శాతం) శనివారం 49 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 342కు చేరింది. శనివారం జిహెచ్‌ఎంసి పరిధిలో 19 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

### గ్రేటర్ హైదరాబాద్ డ్రైనేజీ వ్యవస్థ..

## పైపైన మెరుగు, లోపల మురుగు!

### బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్‌లో పరిస్థితి పైన మెరుగు, లోపల మురుగు అన్నట్లుగా వ్యవస్థ ఉందని బిజెపి డా.లక్ష్మణ్ మండిపడ్డారు. గత మూడు రోజుల నుంచి నగరంలో కురుస్తున్న డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. చిన్నవాన పడితే డ్రైనేజీలు పొంగిపొర్లి మురుగు నీళ్లు ఇండ్లలోకి వెళ్తున్న దుస్థితి నెలకొందన్నారు. మంచినీటి పైపులైన్‌లోకి మురుగునీళ్లు చేరుతూ ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. సికిందరాబాద్ కళాసీగూడలో మ్యాన్‌హోల్ మూతతెరిచి ఉండటం వల్ల మౌనిక అనే చిన్నారి మృతి చెందిందన్నారు. ఇది బిఆర్ఎస్ అసమర్థ పాలనకు నిదర్శనం అన్నారు.
గతంలో ఎంతో మంది నాలాల్లో పడి బలయ్యారని, వందల కోట్లతో నాలాల క్యాపింగ్ చేస్తామన్న మంత్రి హామీలు ఉత్త మాటలుగా మిగిలిపోయాయన్నారు. సివరేజ్ మాస్టర్ ప్లాన్ అంటూ పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ గొప్పలు చెప్పడం తప్ప చేసింది శూన్యం అన్నారు. రోడ్ ప్యాచ్ వర్కులు చేసి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. రోడ్లపై గంతలు చూపిస్తే రూ.1000 ఇస్తామని మంత్రి కెటిఆర్ ప్రకటించారని కానీ ఏ రోడ్డు చూసినా గుంతలమయంగా కనిపిస్తుంద న్నారు. చెరువులు, రోడ్లు ఇలా అన్ని అస్తవ్యస్తంగా మారాయన్నారు.

# గంగా పుష్కరాల యాత్రకు భారత్ గౌరవ్ రైలు

- జెండా ఊపి ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- జూన్‌లో వైష్ణోదేవి హరిద్వార్ రిషీకేశ్ మీదుగా మరో భారత్ గౌరవ్ ట్రైన్ ప్రారంభిస్తాం

**హైదరాబాద్ (తార్నాక), ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** దేశంలో గంగా పుష్కరాల కోసం వెళ్లే యాత్రికుల కోసం ఏర్పాటు చేసిన భారత్ గౌరవ్ రైలును శనివారం సికిందరాబాద్ స్టేషన్‌లో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, దక్షిణ మధ్యరైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్‌తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల నుంచి గంగాపుష్కరాలకు ఎంతోమంది వెళ్లతుంటారని వారి సౌకర్యం కోసం ఈ ట్రైన్‌ను ప్రారంభించడం జరగిందన్నారు.
రానున్న జూన్ నెలలో సికింద్రాబాద్ నుంచి వైష్ణోదేవి హరిద్వార్ రిషేకేశ్ మీదుగా మరో భారత్‌గౌరవ్ ట్రైన్ ప్రారంభించేందుకు ఏర్పాట్లను చేస్తున్నట్లు మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. పుణ్య క్షేత్రాలను భారత్ గౌరవ్ టూరిజం రైలుతో దర్శించేందుకు రైల్వే ఈ యాత్రను ప్రవేశపెడుతుందన్నారు. ఈ రైళ్లను ప్రవేశపెట్టడం ద్వార భారతీయ రైల్వేకు ఒక గొప్ప అవకాశాన్ని కల్పిస్తుంద న్నారు. భారతీయ రైల్వేలు దేశంలోని విస్తారమైన పర్యాటక సామర్థ్యాన్ని తీర్థయాత్ర ఆధారిత రైళ్లను నడిపేందుకు పర్యాటర రంగంలోని వివిధ నిపు ణులను వినియోగించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుం దన్నారు. అనంతరం జిఎం అరుణ్ కుమార్‌జైన్ మాట్లాడుతూ భారత్ గౌరవ్ రైళ్లు దేశంలో పర్యాటక రంగానికి ఒక పెద్దపీట వేయనున్నట్లు చెప్పారు. అదే సమ యంలో యాత్రికుల అవసరాలకు అనుగుణంగా ఉండేలా అత్యంత అనుకూలమైన రీతిలో నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులతో పాటు నాయకులు ఆదం విజయ్‌కుమార్, సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతం రాము, కార్పొరేటర్ కొంతం దీపిక, నీలం శ్రీనివాస్ ముదిరాజ్, కృష్ణమూర్తి, గుప్త, వీరన్న తో పాటు పలువురు పాల్గొన్నారు.


గంగా పుష్కరాల యాత్ర భారత్ గౌరవ్ రైలును జెండా ఊపి ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, జిఎం అరుణ్‌కుమార్‌జైన్

## సిఎం కెసిఆర్‌కు బౌద్ధ ఉపాసక్ మహాసభ అభినందనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 28:** తెలంగాణ సచివాలయానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టడంతో పాటు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించినందుకు గానూ ది ప్రాక్టీసింగ్ బుద్దిస్ట్ సొసైటీ'(బౌద్ధ ఉపాసక్ మహాసభ) వారు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు లక్నో నుంచి సొసైటీ ప్రధాన కార్యదర్శి కెఆర్ రావత్ సిఎం కెసిఆర్‌కు లేఖను పంపినారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి డాక్టర్ బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టి పక్కనే 14 ఏప్రిల్ 2023 నాడు అంబేద్కర్ జయంతి సందర్భంగా 125 ఆడుగుల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో గొప్ప విషయని లేఖలో పేర్కొన్నారు. ఈ దిశగా సిఎం కెసిఆర్ వేసిన అడుగు అంబేడ్కర్ భావజాలాన్ని విశ్వసించే వారికి శుభవార్తగా సంతోషాన్ని కలిగిస్తున్నట్లు తెలిపారు. ఇంత గొప్ప కార్యాన్ని చేపట్టిన సిఎం కెసిఆర్ బౌద్ధ ఉపాసక్ మహాసభ కోటీ కోటీ అభినందనలు తెలియజేస్తున్నదని పేర్కొన్నారు. అనునిత్యం ఇటువంటి విశిష్టమైన కార్యక్రమాలు చేపట్టేలా, తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం మరింతగా కృషి కొనసాగిం చేలా, మీకు సదా ఆయురారోగ్యాలను సుఖసంతోషాలను శక్తిని ప్రసాదించాలని,ఆ బుద్ధ భగవానున్ని ప్రార్థిస్తున్నట్లు ది ప్రాక్టీసింగ్ బుద్దిస్ట్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కెఆర్ రావత్ తమ లేఖలో పేర్కొన్నారు.

## ఎల్ఐసి నూతన ఎండిగా సిద్ధార్థ మొహాంత్

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** ఎల్ఐసీ నూతన ఎండిగా సిద్దార్థ మొహంత్ నియమితులయ్యారు. ఈయన బాధ్యతలు స్వీకరించిన తేదీ నుండి 2024 జూన్ నెలాఖరు వరకూ ఈ పదవిలో కొనసాగుతారు. తదుపరి చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారిగా 2025 జూన్ వరకూ అనగా 62 సంవత్సరాల వయస్సు వరకూ ఏది ముందుగా వస్తే దాని ప్రకారం ఈ పదవిలో ఉంటారు. కాగా మొహంత్ 1985 నుండి అప్రెంటీస్ అధికారిగా పనిచేస్తూ బీమా రంగంలో ఎక్కువ అనుభం కలిగిన వ్యక్తిగా నిలిచారు. ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో సిఇఒ, రాయపూర్, కటక్‌లలో సీనియర్ డివిజనల్ మేనేజర్, ఇన్వెస్ట్‌మెంట్, మానిటరింగ్, అకౌంటింగ్ విభాగంలో లీగల్ చీఫ్, ఇడి తదితర బాధ్యతలు నిర్వర్తించారు. ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో ఉత్కళ్ విశ్వవిద్యాలయంలో ఎంఎ, అలాగే న్యాయ శాస్త్రంలో డిగ్రీ తోపాటు, బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో పిజి కూడా చేశారు.



## అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల పేర్లు కెసిఆర్ బటయపెట్టాలి

- హైకోర్టు సుమోటోగా తీసుకుని కేసు పెట్టి విచారణ చేయాలి
- ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** దళితబంధు పథకంలో అవినీతి పాల్పడుతున్న ఎమ్మెల్యేల పేర్లను సిఎం కెసిఆర్ వెంటనే బయటపెట్టాలని ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. అవినీతి ఎమ్మెల్యేల లిస్టు బయటపెట్టకపోతే హైకోర్టు సుమోటోగా కేసు నమోదు చేసి విచారణ చేయాలని కోరారు. ఈ మేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మందకృష్ణ మాట్లాడుతూ దళితు బంధులో ఎమ్మెల్యేలు 3లక్షలు తీసుకుంటున్న వారి పేర్లు తన దగ్గర ఉన్నాయని సిఎం కెసిఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆయన మాట్లాడారు. అవినీతికి పాల్పడుతున్న ఎమ్మెల్యేలపై కెసిఆర్ చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలన్నారు. ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడ్డారని తెలిసినా ఎందుకు సస్పెండ్ చేయడం లేదని ప్రశ్నించారు. వారిపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో మే 3వతేదీ నుంచి 9వ తేదీవరకు రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు. అలాగే 10వతేదీన అన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల ముందు ధర్నాలు, దిగ్భందాలు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దళితులను మోసం చేశారని అంటున్న ప్రతిపక్షాలు పరిష్కార మార్గాలు ఎందుకు చూపడటం లేదని నిలదీశారు. కేవలం దళితుల ఓట్లకోసమే ముఖ్యమంత్రి దళితులను మోసం చేశాడన్న మందకృష్ణ దళితులను మోసం చేయడం ఆనవాయితీగా మార్చుకున్నాడన్నారు. దళిత సిఎం, మూడెకరాలు ఇస్తామని చెప్పి ఇంతకుముందు మోసం చేశాడని ఇప్పుడు దళితబంధులో ఎమ్మెల్యేలు కమీషన్లు తీసుకుంటన్నా చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ఈసమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గోవిందు మాదిగ, ఎంఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్, వివిఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.


ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మంద కృష్ణ మాదిగ తదితరులు

## 'ఖైనీ' ఇవ్వలేదని ఖతం చేశాడు!

**దామరచర్ల, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** మద్యం మత్తులో మానవుడు విచక్షణ జ్ఞానాన్ని కోల్పోయి క్రూరంగా మారిపోతున్నారు. రూ.5 కూడా విలువ చేయని ఖైనీ అడిగితే ఇవ్వలేదన్న కోపంతో తోటి కార్మికుడిని బండరాళ్లతో మోది హత్య చేసిన దారుణ సంఘటన వివరాలను శనివారం మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 26న దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యాదాద్రి పవర్ ప్లాంట్ వద్ద జార్కండ్ రాష్ట్రానికి చెందిన వలస కార్మికుడు రఘునందన్‌రామ్ హత్య కేసును ఛాలెంజ్‌గా తీసుకొని ఎట్టకేలకు కేసును ఛేధించారు. జార్కండ్ రాష్ట్రంలోని బిస్వాపూర్‌కు చెందిన మృతుడు రఘునందన్‌రామ్ బీహార్ రాష్ట్రంలోని నవాడిగ్రామానికి చెందిన నిందితుడు ఓం ప్రకాశ్‌గుప్త యాదాద్రి పవర్‌ప్లాంట్‌లో కొంతకాలంగా పని చేస్తునాడు. మద్యా నికి బానిసలైన వారు తరుచుగా మద్యం సేవిస్తూ ఉండేవారని, ఈనెల 23న కూలీ డబ్బులు రావడంతో ఇరువురు పని ఎగ్గొట్టి మద్యం తాగుతూ జల్సా చేస్తున్నారని, ఇదే క్రమంలో 25వ తేదిన పవర్‌ప్లాంట్ ప్రహరీగోడ బయట మద్యం దుకాణంలో ఇద్దరు తప్పతాగి సుమారు మధ్యాహ్నం 12 గంటల సమయంలో ప్లాంట్‌కు వెళుతుండగా నిందితుడు ప్రమోద్ మృతుడు రఘునందన్‌ను ఖైనీ పెట్టాలని కోరడంతో అతడు నిరాకరించి బూతులు తిడుతూ ప్లాంట్‌లోకి వెళుతుండగా నిందితుడు వెనుక నుండి బండరాయితో అతని తలపై బలంగా మోదాడని, తిరిగిఅతను పైకి లేవబోతుండగా మళ్లీ బండరాళ్లతో తీవ్రంగా మోదడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. చుట్టుపక్కల సమాచారం, సిసి టివి పుటేజ్‌ల ఆధారంగా నిందితుడిని కొద్ది వ్యవధిలోనే గుర్తించిన రూరల్ సిఐ సత్యనారాయణ, ఎస్ఐలు మామిడి రవికుమార్, నర్సింహులు, హరిబాబు, నరేష్, సిబ్బంది ఇంకేసార్ అహ్మద్, గోప య్య, రాజారాం, సతీష్, తోట భాస్కర్, ఖయ్యూం, వెంకటేశ్వర్లును డిఎస్పి వెంకటగిరి, ఎస్పి అపూర్వరావు అభినందించారు. నిందితుని రిమాండ్‌చేసి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


హత్య కేసు వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ వెంకటగిరి

## శవాలపైనా జిఎస్టీ వసూలు చేస్తోన్న మోడీ ప్రభుత్వం

- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్ (సైఫాబాద్), ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** బిజెపి హటావో దేశ్ బచావో అనే నినాదంతో సిపిఐ షాప్ టూ షాప్ ప్రచార కార్యక్ర మాన్ని బషీర్‌బాగ్‌లోని నిజాం కళాశాల నుంచి మోంజా మార్కెట్ వరకు నిర్వహించింది. పెద్ద ఎత్తున కర పత్రాలు పంపిణి చేస్తూ ప్రచారాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి డా. కె. నారాయణ మాట్లాడుతూ బిజెపికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సిపిఐ 26 రాష్ట్రాలలో ఇంటింటి కార్యక్రమాన్ని చేపడుతున్నదని చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, అకాశాన్ని అంటుతున్న పెట్రోల్, డిజీల్, గ్యాస్ ధరలు, మత విద్వేషాలు, నిరుద్యోగం, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటికరణ, పబ్లిక్ సెక్టార్ల విధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. ఆదే విధంగా పది లక్షల కోట్ల రూపాయల వరకు కార్పొరేట్ వ్యవస్థలకు రాయితీలు ఇచ్చి దేశ సంపదను కార్పోరేట్ సంస్థలకు దోచిపెడుతున్న మోదీ రైతులకు లక్ష కోట్ల రూపాయలు రాయితీలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మోదీ శవాలపైన కూడా జిఎస్టీ వేస్తున్నారని, మతతత్వ శక్తుల నుంచి దేశాన్ని కాపాడుకోవడానికై మోదీ హటావో దేశ్ బచావో అనే నినాదంతో ప్రజ లను చైతన్యవంతం చేస్తున్నామని నారాయణ చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఇ. టి. నర్సింహ, సీనియర్ నాయకురాలు పి.ప్రేమ్‌పావని, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, నాయకులు కమతం యాదగిరి, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న డా.కె.నారాయణ, ప్రేమ్‌పావని, ఇ.టి.నర్సింహా తదితరులు


అయ్యగారిపల్లిలో వరి పంటను పరిశీలిస్తున్న వైఎస్ షర్మిల

## రైతులకు న్యాయం చేయాలి

### ఎకరాకు 10 రూపాయలు కూడా ఇవ్వలేదు

### రూ. 10 వేల మాటిచ్చి నెలరోజులు దాటింది

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు షర్మిల

**కురవి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంటనష్టపోయిన రైతన్నలకు వెంటనే పంటనష్టపరిహారం చెల్లించి వారికి తగు న్యాయం చేయాలని వైఎస్సాఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. శనివారం మండలంలోని అయ్యగారిపల్లిలో వరి, మొక్కజొన్న పంటనష్టాన్ని పరిశీలించారు. రైతులను నష్ట వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. అకాల వర్షాలకు జిల్లాలో 12వేల ఏకరాల్లో పంటనష్టం జరిగిందని, వరి, మొక్కజోన్న, మామిడి పంటలు దారుణంగా దెబ్బతిన్నాయన్నారు. వడగండ్ల వాన పడితే సిఎం గాలిమోటారులో వచ్చాడని ఎద్దవా చేశారు. ఏకరాకు రూ.10వేలు ఇస్తానని అబద్ధపు మాటలు చెప్పాడని, నెలరోజులు గడుస్తున్నా 10రూపాయలు కూడా ఇవ్వలేని దయనీయ స్థితిలో రాష్ట్రం ఉందని అన్నారు. చేతికొచ్చిన పంట నెలరాలిందని రైతులు బోరున విలపిస్తున్నారని, ఒక వైపు కిసాన్‌ప్రభుత్వం, రైతురాజ్యం అని చెబుతున్నారని ఇదేనా రైతురాజ్యం అని ప్రశ్నించారు. వైఎస్సార్ హయాంలో పంటలకు బీమా ఉండేదని ఇప్పుడు అదీకూడా లేదన్నారు. కేసిఆర్ ఇచ్చే 10వేలు ఏ మూలకు సరిపోవని వెంటనే ఏకరాకు రూ.30వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆమె వెంట వైఎస్సార్‌టిపి జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ మానస పుత్రిక తెలుగు విశ్వవిద్యాలయం

- ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి
- విజయవంతంగా ముగిసిన ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు


ఎన్టీఆర్ శత జయంతి సమాపనోత్సవంలో మాట్లాడుతున్న రమణాచారి, హెచ్.జె.దొర, కిషన్‌రావు, రమేష్ తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** ఆనాటి సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా డా. నందమూరి తారక రామారావు 38 ఏళ్లక్రితం తెలుగుభాష, కళల అభ్యు న్నతి లక్ష్యంగా రూపకల్పనచేసి ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆయన మానస పుత్రిక, కలల పంట... కళల పంటగా నిర్మాణం జరిగిందని, ఇందులోని శాఖలన్నీ గొప్పగా ఫరిడవిల్లాలని ఆకాంక్షిస్తూ ఎన్టీఆర్ ఆలోచనలో తానూ భాగస్వామ్యమయ్యానని నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న విశ్వవిద్యాలయంలో గత నాలుగు రోజులుగా నిర్వహించిన డా. నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకల సమాపనోత్సవానికి అతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి, ఇతర అతిథులు హెచ్.జె. దొర, ఆచార్య తంగెడ కిషన్‌రావు, భట్టురమేష్, రింగు రామమూర్తి తదితరులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, జ్యోతిప్రకాసనంచేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. ఎన్టీరామారావు నిరాడంబరంగా, నిస్వార్థబుద్ధితో అవినీతికి తావివ్వకుండా తెలుగుజాతి ప్రజలకు సేవలు అందించాలనే సదుద్దేశంతో సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్లు అని నినదించిన మొట్టమొదటి ముఖ్యమంత్రి అని, తాను రాజకీయ ఆరంగేట్రం చేసి తొలిపోరులోనే కనీవినీ ఎరుగనిరీతిలో అఖండ విజయాన్ని సాధించి ఉన్నతకాలం ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేసిన రాజకీయధీశాలి అని, ఆయన రాజసం, సోయగం, ప్రజలపట్ల గౌరవం, అభిమానం, అనురాగం చాలాగొప్పవని కొనియాడారు.
ఎన్టీఆర్ రాజకీయాల్లో రాగానే 8మంది ఇంజనీర్లను, 20మంది డాక్టర్లను, 47మంది న్యాయవాదులను, 125మంది గ్రాడ్యుయేట్స్‌ని అంటే 292మంది శాసనసభ్యుల్లో 200మంది విద్యావంతుల్ని ఎమ్మెల్యేలుగా చేసిన ఘనత ఒకటైతే, నేడు తెలుగునాట వెలుగుతున్న ఇరువురు చంద్రులు కూడా ఎన్టీఆర్ ప్రసాదించిన రాజకీయభిక్ష మరో ఘనతని, ఈ విషయం మనకానీ, అనుభవిస్తున్న ఆ ఇరువురూ మరచిపోవాల్సిన అవసరమూ లేదని స్పష్టం చేశారు.
సమాజం అభివృద్ధి కోసం 2రూపాయలకు కిలోబియ్యం, జనతా వస్త్రాలు, 5లక్షల ఇళ్లుకట్టించడమే కాకుండా ఇక్కడ తెలుగు విశ్వవిద్యాలయం, తిరుపతిలో శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, విజయవాడలో హెల్త్ యూనివర్సిటీ తదితరాలకు పునాదులువేసి రాష్ట్ర అభ్యుదయానికి శక్తివంచన లేకుండా పాటుపడ్డ మహోన్నత నాయకుడన్నారు. ఎన్టీరామారావు తెలుగు భాష, సంస్కృతి, లలితకళల పట్ల చూపిన ఆదరాభిమానాలు అద్వితీయం, అనితరసాధ్యమని, ఆయనతో కలిసి పనిచేసిన సమయాన్ని తాను జీవితంలో మరువలేనని అన్నారు.
ఎన్టీరామారావు ముఖ్యమంత్రి ఉన్న కాలంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పనిచేసిన హెచ్.జె.దొర మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వ్యవస్థాపకుడిని గుర్తుంచుకొని ఆయన శతజయంతిని ఘనంగా నిర్వహించడం అభినందనీయమని, ఆయన ఆశయస్ఫూర్తి ఇక్కడ కదలాడుతుందన్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎన్టీఆర్ స్వయంకృషి, అకుంఠితదీక్ష, పట్టుదల, ఎవ్వరికీ నెరవక ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపి, ప్రభుత్వ సౌకర్యాలను ఏమాత్రం వినియోగించుకోకుండా నిజాయితీ, నిస్వార్థంతో ప్రజాసేవ చేసిన మహోన్నత నాయకుడని కీర్తించి ఘననివాళులర్పించారు.
ముందుగా సభకు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ భట్టురమేష్ స్వాగతం పలుకగా విశ్వవిద్యాలయ విస్తరణ సేవావిభాగం ఇన్‌చార్జ్ రింగు రామమూర్తి నిర్వహించగా, విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షోపన్యాసంలో తెలుగు విశ్వవిద్యాలయానికి పదకొండవ ఉపాధ్యక్షుడుగా పనిచేసే అవకాశం లభించి ఆ మహానటుడు, తెలుగు విశ్వవిద్యా లయ రూపశిల్పి ఎన్టీఆర్ శతజయంతిని నిర్వహించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ విశ్వవిద్యాలయం తెలుగుభాష, లలితకళల సమున్నత సమాహారంగా వెలుగొందుతుననదని, శతజయంతి వేడుకల సందర్భంగా 28 రంగాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో 400మందికిపైగా విద్యార్థులు అమితాశక్తితో పాల్గొన్నారని తెలిపారు. సభకుముందు విశ్వవిద్యాలయం 30 నిముషాల నిడివితో రూపొందించిన' నూరేళ్ళ తెలుగు వెలుగు' లఘుచిత్రాన్ని ప్రదర్శించారు.
ఈ సందర్భంగా రామారావుతో కలిసి నటించిన సీనియర్ సినీ రంగస్థల నటుడు కాకరాలను, ప్రముఖ చలనచిత్ర విమర్శకుడు ఎస్.వి.రామారావు, ఆర్‌సిఎం రాజును, ఎన్టీఆర్ స్వంతకారు డ్రైవర్‌గా 14ఏళ్లకుపైగా పనిచేసిన లక్ష్మణ్‌లకు అతిథుల చేతులమీదుగా ఘనంగా ఆత్మీయ సత్కారం కావించారు. చివరిగా అతిథులు చేతులమీదుగా ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలను సన్మానించి జ్ఞాపికలను బహూకరించి అభినందించారు.

# పుల్వామా దాడిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- నిర్లక్ష్యం ఎక్కడ జరిగింది? ప్రభుత్వ వైఫల్యం ఏమిటి?
- సైనికుల విమానం ఎందుకు నిరాకరించబడింది?
- లోకసభ విప్, ఎంపి గౌరవ్‌గోగోయ్

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** పుల్వామా దాడి ప్రభుత్వ వైఫల్యం అని అప్పటి జమ్ము కశ్మీర్ గవర్నర్ సత్యపాల్ మాలిక్ వెల్లడించిన విషయాలను మేజర్ జనరల్ శంకర్ రాయచౌధురిపై ప్రభుత్వం సమాధానం చెప్పకుండా కేసులు పెట్టడం దారుణం అని, ఎందుకు ప్రధాని నరేంద్రమోడీ మౌనం వహిస్తున్నారో వెల్లడించాలని లోకసభ విప్, ఎంపి గౌరవ్ గోగోయ్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్‌గౌడ్, సీనియర్ నేతలు బలరాం నాయక్, పొన్న ప్రభాకర్, హర్కవేణుగోపాల్, అనిల్‌యాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవ్ గోగోయ్ మాట్లాడుతూ బిజెపి వల్లించే జాతీయవాదం నిజస్వరూపం బట్టబయలు అయిందన్నారు. ఇది ఎలాంటి జాతీయ వాదం అన్నారు. భద్రత బలగాల రవాణాకు విమానం కోసం చేసిన అభ్యర్థనలను కూడా కేంద్రం తిరస్కరించిందన్నారు. ఆదారాలు పౌర విమానయాన శాఖ వద్ద అందుబాటులో ఉన్నాయన్నారు. వైమానిక దళం అధికారులు ప్రకారం సైనికుల రవాణా కోసం విమాన సర్వీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయి, అవి ఎందుకు తిరస్కరించబడిందన్నారు. జనవరి 2, 2019, ఫిబ్రవరి 3, 2019 మధ్య, జైష్ ఏ మహ్మద్ దాడి సూచిస్తూ కనీసం 11 ఇంటలిజెన్స్ ఇన్‌పుట్‌లు అందాయన్నారు. భద్రతా బలగాల కాన్వాయ్‌లు వారిపై సాఫ్ట్ టార్గెట్‌గా ఉన్నాయని, ఇంటలిజెన్స్ ఇన్‌వుట్‌లు నిరంతరం వస్తున్నాయన్నారు. ఉగ్రవాద దాడి జరిగే అవకాశం ఉంద న్నారు. ఏదైనా పెద్ద కాన్వాయ్ కదులుతున్నప్పుడు మొత్తం రూట్‌లో యాంటి ఐఈడి జామ్‌లు ముందుగా కదులుతాయి. శానిటైజేషన్ పూర్తయింది, హైవేలో కనిపించే అన్ని లింక్ రోడ్డులు మూస్తారు, అయితే సిఆర్‌పిఎఫ్ కాన్వయ్ వెళ్తున్నప్పుడు లింక్ రోడ్డులు ఎందుకు మూయలేదని ప్రశ్నించారు. పుల్వమాలో 40 మంది జవాన్లు వీరమరణం పొంది నాలుగు సంవత్సరాలు గడిచాయని, ఎవరి వైఫల్యం తెలుసుకునే హక్కు దేశానికి ఉందన్నారు. ఎవరి తప్పిదాల వల్ల పాకిస్తానీ ఉగ్రవాదుల కుట్రలు విజయవంతం అయ్యాయని ప్రశ్నించారు. ప్రభుత్వ లోపం వల్ల వీరజవాన్లు ప్రాణత్యాగం చేయాల్సి వచ్చిందన్నారు. దీనిపై ప్రధాని జవాబు చెప్పాలన్నారు. నిశ్శబ్దాన్ని వీడాలని జాతీయ ప్రయోజనాల దృష్ట్యా పుల్వమా దాడిపై ప్రభుత్వం శ్వేవపత్రం విడుదల చేయాలన్నారు. దాడి ఎలా జరిగిందో వివరించాలన్నారు. నిర్లక్ష్యం ఎక్కడ జరిగింది, నిఘా వైఫల్యం ఏమిటి? సైనికులకు విమానం ఎందుకు నిరాకరించబడింతో వెల్లడించాలన్నారు. భద్రతలో ఏమి తప్పు జరిగింది, సిఆర్‌పిఎఫ్, హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ, ఎన్‌ఎస్‌ఎ, పిఎంఒల పాత్ర ఏమిటి? అలాగే తప్పులు దాచిపెట్టే ప్రయత్నం ఎందుకు? మరి ఇలాంటి ఘటనలు పునరావృత్వం కాకుండా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుంది, ఈప్రశ్నలకు ప్రభుత్వం నోరు విప్పాలి, సమాధానం చెప్పాలన్నారు.



శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న లోకసభ విప్, ఎంపి గౌరవ్ గోగోయ్

## నేడు కానిస్టేబుల్ పోస్టులకు రాత పరీక్షలు

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో కీలకంగా వున్న కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి సంబంధించి తుది రాత పరీక్షలు ఆదివారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నారు. ఇందుకోసం పోలీసు శాఖ విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. మొత్తం 16 వేల పైచిలుకు పోస్టుల కోసం లక్ష మందికి పైగా అభ్యర్థులు రా త పరీక్షల్లో పాల్గొంటున్నారు. కాగా ఈ రాత పరీక్షలు సివిల్ తత్సమాన పోస్టుల అభ్యర్థులకు ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, ఐటి, క మ్యూనికేషన్స్ విభాగాల అభ్యర్థులకు మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి సాయంత్రం ఐదున్నర గంటల వరకు నిర్వహించనున్నారు. కాగా ఈ రాత పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో జరగనున్నాయి. రాత పరీక్ష కేంద్రాలలో ఆయా జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లు ఇప్పటికే ఏర్పాట్లను పర్యవేక్షించారు. రాత పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, నిమిషం ఆలస్యమైనా అనుమతించేది లేదని అధికారులు వెల్లడించారు.

## నేడు బిసి గురుకుల ఇంటర్, డిగ్రీ ప్రవేశపరీక్ష

### సొసైటీ కార్యదర్శి మల్లయ్య భట్టు

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బీసీ గురుకుల సొసైటీ అధ్వర్యంలో కొనసాగుతున్న ఇంటర్, డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నేడు(ఆదివారం) ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేసినట్టు మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య భట్టు తెలిపారు. పరీక్షను ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. పరీక్షా కేంద్రానికి అరగంట ముందుగానే చేరుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 261 బీసీ గురుకుల జూనియర్ కాలేజీల్లో 22,400 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటి కోసం 58,113 మంది దరకాస్తు చేసుకు న్నట్టు చెప్పారు. అలాగే రాష్ట్రంలో ఉన్న 14 బీసీ డిగ్రీ గురుకుల కాలేజీల్లో 4560 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో ప్రవేశాల కోసం 8429 మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలతోపాటు మొత్తం 277 సెంటర్లల్లో ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

**6 నుంచి 8 తరగతుల్లో ఖాళీ సీట్లకు మే 10న పరీక్ష**

రాష్ట్రంలోని 263 బీసీ గురుకుల స్కూల్స్‌లోని 6, 7, 8 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయడం కోసం నిర్వహించే ప్రవేశ పరీక్షను మే 10న నిర్వహించనున్నట్టు మల్లయ్య భట్టు తెలిపారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 69,147 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్టు చెప్పారు. పరీక్ష కోసం 299 కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

## సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి

### తెలంగాణ సిపిఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ డిమాండ్

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** సిపిఎస్ విధానం ఉద్యోగుల పాలిట శాపంగా మారిందని సిపిఎస్ విధానాన్ని రద్దు చేసిన పాతపెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని తెలంగాణ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో టిపిసిసి ఉపాధ్యక్షులు మల్లురవి, టిపిఎస్‌ఇప రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల కృష్ణకుమార్, ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ తదితరులు ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎస్ విధానం లోపభూయిష్టమైందని పెన్షన్ ఉద్యోగులకు బిక్షకాదని అది తమ హక్కు అన్నారు. పదవివిరమణ పొందిన తర్వాత ఉద్యోగికి ప్రభుత్వం పెన్షన్ ఇయ్యాల్సిందేనని ..సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వమేనన్నారు. ఢిల్లీ,పంజాబ్,రాజస్థాన్, చత్తీస్‌ఘడ్ ,హిమాచల్ ప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో సిపిఎస్ రద్దు చేశారని పశ్చింబెంగాల్ రాష్ట్రం మొదటినుంచి సిపిఎస్ విధానం అమలు చేయలేదన్నారు.

## కళాసిగూడలో బాలిక మృతి ఘటనపై జిహెచ్ఎంసి కమిషనర్ సీరియస్.. అధికారుల సస్పెన్షన్

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** బేగంపేట సర్కిల్ కళాసిగూడలో బాలిక మృతి ఘటనపై జిహెచ్ఎంసి కమిషనర్ సీరియర్ అయ్యారు. ఘటన స్థలంలో సరైన భద్రత చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించిన అధికారులపై కమిషనర్ సస్పెండ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సంఘటనలో విధుల పట్ల నిర్లక్ష్య వహించిన బేగంపేట అసిస్టెంట్ ఇంజనీర్ తిరుమలయ్య వర్క్ ఇన్స్‌స్పెక్టర్ హారికృష్ణను సస్పెండ్ చేశారు. ఈ ఘటనపై విచారణ అధికారిగా ఈఈ ఇందిరాబాయినీ నియమించారు. ఈఘటనపై సమగ్ర నివేదిక పది రోజుల్లో అందజేయాలని నియమించబడిన విచారణ అధికారిని ఆదేశిస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## నేటి నుంచి ఎంసెట్ హాల్‌టికెట్లు డౌన్‌లోడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం నిర్వహిస్తున్న ఎంసెట్-2023కి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు వారి హాల్ టికెట్స్‌ను నేటి(ఆదివారం) నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అకాశం కల్పించారు. ఎంసెట్-2023కి గత ఏడాది కంటే ఎక్కువ దరఖాస్తులు రావడంతో.. ఈ ఏడాది అదనంగా మరో 20 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఎంసెట్ అధికారులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం వరకు 3,20,310 మంది దరఖాస్తు చేసుకున్నారు. అపరాధ రుసుంతో ఇప్పటి వరకు 8394 మంది దరఖాస్తు చేసుకున్నట్టు అధికారులు చెబుతున్నారు. రూ. 5000 అపరాధ రుసుంతో మే 2 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు.

**మరో రెండు రోజుల్లో అపరాధ రుసుంతో ముగియనున్న గడువు**

**3.20 లక్షల దరఖాస్తులు.. అదనంగా 20 కేంద్రాలు ఏర్పాటు చేసిన అధికారులు**

గత ఏడాది కంటే ఈ ఏడాది దరఖాస్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చాయి. గత ఏడాది అపరాధ రుసుంతో కలిపి దరఖాస్తు గడువు ముగిసే నాటికి 2,66,714 మంది దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఇప్పటికే 3,20,310 మంది దరఖాస్తు చేసుకున్నారు. గత ఏడాది కంటే ఇప్పటికే అదనంగా 53,596 మంది అదనంగా దరఖాస్తు చేసుకున్నారు. వీరి కోసం అదనంగా పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి వచ్చింది. గత ఏడాది దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా తెలంగాణలో ఇంజనీరింగ్‌కు 108 కేంద్రాలను, అగ్రికల్చర్‌కు 86 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఈ ఏడ్టాది దరఖాస్తుల సంఖ్య పెరగడంతో ఇంజనీరింగ్‌కు 135 పరీక్షా కేంద్రాలను.. అగ్రికల్చర్‌కు 113 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో సెషన్‌కు 26,800 మంది పరీక్షకు హాజరు కానున్నారు. ఎంసెట్-2023కి శుక్రవారం సాయంత్రం వరకు 3,20,310 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇంజనీరింగ్‌కి 2,05,106 మంది దరఖాస్తు చేసుకోగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 1,15,204 మంది తమ దరఖాస్తులను అప్‌లోడ్ చేసినట్టు తెలిపారు. ఇంజనీరింగ్‌తోపాటు. అగ్రికల్చర్ ఫార్మసీ పరీక్షలు రెండింటికి కలిపి 372 మంది దరఖాస్తు చేశారు.

ఎంసెట్-2023లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను మే 10, 11 తేదిల్లో నిర్వహించనుండగా.. ఇంజనీరింగ్ పరీక్షలను మే 12 నుంచి 14 వరకు రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు.

## యాసంగి ముగిసినా అందని 'రైతుబంధు'

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సీజను ముగిసినా రాష్ట్రంలోని ఇంకా పలువురు రైతులకు రైతు బంధు సొమ్ము అందలేదు. వానాకాలం, యాసంగి సీజన్లలో ఎకరానికి 5 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం రైతు బంధు సాయాన్ని రైతులకు అందిస్తోంది. ఇందులో భాగంగా ఈ యాసంగి సీజనుకు సంబంధించి లక్షలాది మందికి ఇంకా పెట్టుబడి సాయం అంద లేదు. రైతు బంధు చెల్లిస్తున్నందున ప్రభుత్వం ఇచ్చే ఇతరత్రా రైతులకు అందే సాయం నిలిచిపోయింది. దీంతో పెట్టుబడి సాయం అందక ఈ యాసంగిలో విత్తనాలు, ఎరువులు, సాగు ఖర్చుల కోసం అప్పులు చేయాల్సి న పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుత యాసంగి సీజనుకు సంబంధించి ఐఎఫ్ఎస్‌సి మారడం, నిధుల సమస్య వంటి కారణాలతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది రైతులకు రైతు బంధు సొమ్ము అందలేదని సమాచారం. ఒక్క సంగారెడ్డి జిల్లాలో 3,28,019 మంది రైతులకు గత ఏడాది నవంబర్ నుండి విడతల వారీగా 350.03 కోట్ల రూపాయలను అందచేసింది. అయితే ఇంకా 60 వేల మంది రైతులకు రైతు బంధు డబ్బులు జమ కాలేదని చెబుతున్నారు. ఈ విధంగానే రాష్ట్రంలోని పలు జిల్లా రైతులకు పెట్టుబడి సాయం అందలేని తెలియవచ్చింది.

## ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

### కోనసీమ అంబాజిపేటలో హత్య.. అఫ్జల్‌గంజ్‌లో మిస్సింగ్ కేసు

**హైదరాబాద్, (అఫ్జల్‌గంజ్) ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** ప్రియుడితో కలిసి తాళి కట్టిన భర్తను దారుణంగా హత్య చేసిన మహిళ ఉదంతమిది. ఎపిలోని కోనసీమ అంబా జిపేటలో ఈ దారుణానికి పాల్పడ్డ మహిళ ఆ తరువాత తన భర్త తనతో గొడవపడి వెళ్లిపోయినట్లు అఫ్జల్‌గంజ్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసి మిస్సింగ్ కేసు నమోదయ్యేలా చేసింది. అయితే దీనిపై రంగంలో దిగిన అఫ్జల్‌గంజ్ పోలీసులు భిన్నకోణాల్లో విచారించగా తనతో గొడవపడి వెళ్లిపోయాడని ఫిర్యాదు చేసిన మహిళ నేరగ త్తెగా తేలింది. ఈ దారుణంలో ఆమె ప్రియుడి పాత్ర కూడా రట్టయ్యింది. దీనికి సంబంధించిన వివరాలను దక్షిణ, పశ్చిమ మండల డిసిపి కిరణ్ ఖారె శనివారం మీడి యాకు వెల్లడించారు. ఆదిలాబాద్ పట్టణంలోని విద్యా నగర్‌కు చెందిన బోర్కర్ గజానంద్ (36)కు ఆరేళ్ల క్రితం ఉర్మిళ (25) అనే మహిళతో వివాహం అయ్యింది. వీరికి ఐదేళ్ల కుమారుడు కూడా వున్నాడు. అయితే ఉద్యోగం నిమిత్తం గజానంద్ దంపతులు కోనసీమ జిల్లా అంబాజిపేటకు వలసవెళ్లారు.

అంబాజిపేటలో ఈ దంపతులు ప నిచేస్తున్న క్రమంలో వీరి జీవితంలోకి అదే ప్రాంతానికి చెందిన రవిశంకర్ రాయుడు (37) అనే వ్యక్తి ప్రవేశించాడు. రవిశంకర్ రాయుడు మొదట ఈ దంపతులతో మ ంచిగానే వున్నా ఆ తరువాత ఉర్మిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయం భర్త గజానంద్‌కు తెలియడంతో గొడవలు మొదలయ్యాయి. దీంతో ఉర్మిళ తన ప్రియుడు రవిశంకర్ రాయుడుతో కలిసి భర్తను చంపాలని నిర్ణయించుకుంది. అనంతరం గత ఏడాది నవంబర్ 22వ తేదీన ప్రియుడితో కలిసి తాము పనిచేసే అంబా జిపేటలోని షెడ్డులో భర్తను హత్య చేసింది. రవిశంకర్ రాయుడు ఇనుపరాడ్డుతో గజానంద్‌ను తలపై కొట్టి చంపగా ఈ క్రమంలో ప్రియుడికి ఉర్మిళ సహకరించింది. అ నంతరం ఇద్దరు కలిసి గజానంద్ శవాన్ని కాల్చివేసి, బూడిదను, ఎముకులను ఎవరికి అనుమానం రాకుండా అక్కడే పూడ్చివేశారు. దీని తరువాత ఉర్మిళ పథకం ప్రకారం గత ఏడాది నవంబర్ నెల 24వ తేదీన ఆదిలాబాద్‌లో వున్న తన మామ శివాజికి ఫోన్‌చేసి తాను తన భర్త గజానంద్‌లు హైదరాబాద్‌కు వచ్చి ఎంజిబిఎస్‌లో ది గామని, అయితే భర్త గజానంద్ తనతో గొడవపడి వెళ్లిపోయాడని, అతనికోసం తాను వేచిచూస్తే ఫలితం లేకుండా పోయిందని తెలిపింది. దీని తరువాత గజానంద్ తండ్రి శివాజి తన కుమారుడి కోసం రెండు నెలల పాటు ఆదిలాబాద్‌లోని కుటుంబ సభ్యులు, స్నేహితుల ఇళ్ల వద్ద, అంబాజిపేటలో తెలిసిన వారి వద్ద వెతికినా ప్రయోజ నం లేకుండా పోయింది. దీంతో శివాజి ఈ ఏడాది జనవరి 22వ తేదీన అఫ్జల్‌గంజ్ పోలీసు స్టేషన్‌లో తన కుమారుడు కోడలితో గొడవపడి కనిపించకుండా పోయాడని ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు అఫ్జల్‌గంజ్ పోలీసులు మ్యాన్ మిస్సింగ్ కేసు నమోదు చేశారు.

అనంతరం గజానంద్ మిస్సింగ్‌పై భిన్న కోణాల్లో విచారించగా అతని భార్య ఉర్మిళ ప్రవర్తనపై కొందరి నుంచి సమాచారం అందగా దీని ఆధారంగా పోలీసులు విచారణ చేబట్టారు. భర్తను హత్య చేశాక ఏమీ తెలియనట్లు వున్న ఉ ర్మిళ తన ప్రియుడు రవిశంకర్ రాయుడుతో వాట్సాప్ కాల్స్ మాట్లాడసాగింది. దీనిపై దృష్టి సారించిన పోలీసులు ఆ కోణంలో విచారణ చేబట్టి ప్రియుడు రవిశంకర్ రాయుడుతో కలిసి ఆమె కట్టుకున్న భర్తను హత్య చేసిందని తేల్చారు.



హత్యకు గురైన బోర్కర్ గజానంద్

ఇలా అఫ్జల్‌గంజ్‌లో మిస్సింగ్ కేసుగా వున్న వ్యక్తి అంబాజిపేటలో హత్యకు గురవడం సంచలనం రేపింది. ఈ కేసులో నిందితులుగా వున్న ఉర్మిళ, రవిశంకర్ రాయుడులను నేరగాళ్లుగా తేల్చిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. దీనిపై అంబాజిపేట్ పోలీసులకు సమాచారం అందించడంతో పాటు ఈ కేసును అక్కడికి బదిలీ చేశారు.

ఈ కేసును ఛేధించిన అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ రెడ్డి ఆయన బృందాన్ని డిసిపి ఖారె అభినందించారు.

## నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌కు చిక్కిన అంతర్రాష్ట్ర హాష్‌ఆయిల్ స్మగ్లర్లు



నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు చిక్కిన స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకున్న హాష్ ఆయిల్‌ను మీడియాకు చూపుతున్న డిసిపి గుమ్మి చక్రవర్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌కు అంతరాష్ట్ర హాష్ ఆయిల్ స్మగ్లర్లు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా వీరి వద్ద ను ంచి 20 లక్షల రూపాయల ఖరీదు చేసే 2.5 కిలోల హాష్ ఆయిల్‌తో పాటు ఒక కారును, ఐదు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ డిసిపి గుమ్మి చక్రవర్తి శనివారం మీడియాకు వెల్లడించారు. ఎపిలోని వైజాగ్ ఏజెన్సీ ప్రాంతమైన జి. మాడుగుల మండలం గొప్పుగుడిశెలు గ్రామా నికి చెందిన జెమ్మిలి బందు, కాపు చందర్‌రావులు తాముండే ప్రాంతంలో గంజాయి నుంచి గంజాయి నూనె (హాష్ ఆయిల్)ను తయారు చేస్తూ వాటిని దానిని లీటర్ 80 వేల రూపాయలకు హైదరాబాద్‌లోని కర్మాన్‌ఘాట్‌కు చెందిన ఇప్పలపల్లి సంతోష్ రెడ్డి అనే పాత నేరగాడికి అమ్ముతున్నారు. సంతోష్ రెడ్డిపై ఇదివరకే హాష్ ఆ యిల్ విక్రయాలకు సంబంధించిన ఐదు కేసులున్నాయి. ఈ కేసులన్నీ హైదరాబాద్‌లోని శాంతి భద్రతలు, అబ్కారీ పోలీసు విభాగాల్లో వున్నాయి. కాగా బందు, చందర్ రావుల నుంచి కొనుగోలు చేసే హాష్ ఆయిల్‌ను సంతోష్ రెడ్డి హైదరాబాద్‌లోని అంబర్‌పేట్‌కు చెందిన నాయిని సాయి భరత్, సరూర్‌నగర్‌కు చెందిన ఓరుగంటి హారితే జకు ఐదు మిల్లీలీటర్ల చిన్నపాటి బాటిళ్లలో నింపి అమ్మడంతో పాటు తాను కూడా తనకు నమ్మకంగా వుండే కొందరు మాదకద్రవ్యాల బానిసలకు అమ్మసాగాడు. ప్రతీ చిన్న బాటిల్‌ను రెండు వేల రూపాయలకు వీరు అమ్ముతుంటారు. తన వద్ద కొనే సాయి భరత్, హారితేజలకు సంతోష్ రెడ్డి కొంత కమీషన్ ఇస్తుంటాడు. కాగా ఈ గోల్ మాల్ వ్యవహారంపై పక్కా సమాచారం సేకరించిన నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఇన్‌స్పెక్టర్ రమేష్ రెడ్డి తన బృందంతో పాటు సైదాబాద్ పోలీసులతో కలిసి నిఘా వుంచగా శుక్రవారం రాత్రి సైదాబాద్ సమీపంలో ఒక కారు అనుమానాస్పదంగా రావడం గమనించి దానిని ఆపి సోదాచేయగా బండారం రట్టయ్యింది. ఈ సందర్భంగా ఎపికి చెందిన హాష్ ఆయిల్ తయారీదారులు బందు, చందర్‌రావులతో పాటు హైదరాబాద్‌లో వారికి డీలర్‌గా వున్న సంతోష్ రెడ్డి, ఇతనికి వద్ద దీనిని కొంటున్న సా యి భరత్, హారితేజలను పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి రెండున్నర కిలోల హాష్ ఆయిల్‌తోపాటు కారు. ఐదు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. పట్టుబడిన నిందితులను తదుపరి విచారణ నిమిత్తం సైదాబాద్ పోలీసులకు అప్పగించారు.



## జెఇఇ మెయిన్-2023 ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 2, 5, 6 ర్యాంక్‌లతో నారాయణ రికార్డ్

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** శనివార ప్రకటించిన జేఈఈ మెయిన్-2023 ఫలితాల్లో నారాయణ విద్యార్తులు టాప్ ర్యాంకులతో మరోసారి సత్తా చాటారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 2, 5, 6 వంటి 10 లోపు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని నారాయణ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ తెలిపారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో లోహిత్ ఆదిత్య సాయి 2వ ర్యాంక్, కౌషల్ విజయ్ వార్గేయ 5వ ర్యాంక్‌ను, సాయి దుర్గారెడ్డి ఎన్ 6వ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నారని తెలిపారు. అదేవిధంగా ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 2, 5, 6, 12, 14, 25, 26, 30, 34, 38, 40, 45, 55, 57, 65, 66, 67, 71, 72, 73, 80, 82, 85, 100 వంటి 25 టాప్ ర్యాంకులతోపాటు 1000లోపు 160 ర్యాంకులతో నారాయణ విజయప్రస్థానాన్ని అప్రతిహతంగా కొనసాగించినట్టు తెలిపారు. వీరిలో 85 మంది విద్యార్థులు నారాయణ స్కూల్ విద్యార్థులే కావడం గమనార్హం. అలాగే ఆలిండియా అన్ని కేటగిరీల్లో 1, 1, 1, 1, 2, 3, 3, 4, 5, 5, 6, 6, 8, 9 వంటి 10లోపు 14 ర్యాంకులతోపాటు ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు 100లోపు 108 ర్యాంకులు కైవసం చేసుకుని జేఈఈ మెయిన్ కలలను సాకారం చేయడంలో వేరెవ్వరూ నారాయణకు సాటిలేరని సాటిరారని, మరోసారి నిరూపించామని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా సుమారు 11 లక్షల మంది విద్యార్థులు పోటీపడిన ఈ పరీక్షా ఫలితాల్లో అత్యధిక సంఖ్యలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారని పేర్కొన్నారు. జాతీయస్థాయిలో నిర్వహించబడే జేఈఈ మెయిన్ పరీక్ష కోసం నారాయణ అందిస్తున్న అనితరసాధ్యమైన శిక్షణ, రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్‌లు, పటిష్ట ప్రణాళిక, స్టడీమెటీరియల్ మరియు నిబద్ధతతో కూడిన వారాంతపు పరీక్షల వల్లనే ఈ ఘనత సాధ్యమైందన్నారు. ఆన్‌లైన్ ఎగ్జామ్స్ కోసం ప్రత్యేకంగా ఎన్-లెర్న్ యాప్‌ను రూపొందించడం జరిగిందన్నారు. దీని ద్వారానే ప్రాక్టీస్, అనాలసిస్ జరుగుతోందన్నారు. వీటి కోసం ప్రతి క్యాంపస్‌లో ప్రత్యేకంగా కంప్యూటర్ ల్యాబ్‌ను తీర్చిదిద్దినట్టు తెలిపారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు. ప్రతిష్టాత్మక ఐఐటీల్లో ప్రవే శం కోసం నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ కొరకు కేవలం నారాయణ విద్యా సంస్థలకు చెందిన అత్యధిక శాతం విద్యార్థులు జేఈఈ మెయిన్ నుండి క్వాలిఫై కావటం గర్వంగా ఉందని వారు పత్రికాముఖంగా తెలిపారు. అందు కే ఐఐటీకి కేరాఫ్ అడ్రస్ నారాయణే అని మరోసారి నిరూపించామన్నారు.

## జెఇఇ మెయిన్-2023లో శ్రీచైతన్య సంచలన రికార్డ్

### ఓపెన్ కేటగిరిలో ఆల్ ఇండియా 1, 10 ర్యాంకులు కైవశం

**హైదరాబాద్ (సైబరాబాద్ జోన్ ప్రతినిధి), ఏప్రిల్ 29, ప్రభాతవార్త :** జెఇఇ మేయిన్ 2023 పలితాలలో శ్రీచైతన్య సంచలన రికార్డ్ సృష్టించింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే ఓపెన్ కేటగిరిలో 300కు 300.మార్కులతో ఆలిండియా 1.ర్యాంక్(వెంకట కౌండిన్య అప్లికేషన్ నెంబర్ 2303 10124339)తో పాటు ఆలిండియా 10ర్యాంకు (కె.సాయినాథ్ శ్రీమంత్ అప్లికేషన్ నెంబర్ 230310286801) , టాప్ 10.లోపు 2. ర్యాంకులు, వందలోపు 23.ర్యాంకులు, ఆలిండియా అన్ని బ్రాంచీల నుంచి టాప్





100.లోపు 91.ర్యాంకులు సాధించి చరిత్ర సృష్టించింది శ్రీచైతన్య. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ సుష్మా మాట్లాడుతూ అనితర సాధ్యమైన ప్రోగ్రాములు, మైక్రో షెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్, ఆన్‌లైన్ యాప్, దేశంలో నిరంతరం శ్రమించే టాప్ ఫ్యాకల్టీ వల్లే ఇంతటి ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. అందువల్లే ఐఐటి, ఎన్ఐటి ప్రవేశాల కోసం దేశ వ్యాప్తంగా విద్యార్థులు శ్రీచైతన్యనే కోరుకుంటున్నారని వివరించారు. రాబోవు పరీక్షలలోనూ అద్భుత విజయాలు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర బృందాన్ని శ్రీచైతన్య సంస్థల అధినేత డాక్టర్ బి.ఎస్.రావ్ అభినందించారు.

## జెఇఇ మెయిన్-2023లో కెకెఆర్ గౌతమ్ పూర్వ విద్యార్థుల అఖండ విజయం

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** శనివారం ప్రకటించిన జేఈఈ మెయిన్-2023లో ఫలితాల్లో డాక్టర్ కేకేఆర్ గౌతమ్ స్కూల్ పూర్వ విద్యార్థులు వివిధ కేటగిరీల్లో మొదటి 10 లోపు 3 ర్యాంకులు, 100 లోపు 18 ర్యాంకులు సాధించారు. డి ఫణీంద్రనాథ్‌రెడ్డి ఆలిండియా 5వ ర్యాంక్, ఆర్ గ్రేస్ ఏజెంల్‌బాయ్ 5వ ర్యాకర్, ఎం అవినాష్ కుమార్ 10వ ర్యాంక్ సాధించారు. మొదటి 100లోపు వివిధ కేటగిరీల్లో 5, 5, 10, 12, 15, 18, 29, 32, 42, 47, 61, 70, 70, 72, 75, 77, 88, 88 వంటి 18 ర్యాంకులు సాధించడం గమనార్హం. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, అధ్యాపక, అధ్యా పకేతర సిబ్బందికి సంస్థ యాజమాన్యం అభినందనలు తెలియజేశారు.

## మీ ప్రాణాలు మీరే కాపాడుకోండి: రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** వర్షాకాలం వస్తోంది, గ్రేటర్ ప్రజలారా ప్రభుత్వం పెట్టించుకోదు, మీ ప్రాణాలు మీరే కాపాడుకోవాలంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నప్రజలకు సూచించారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. విశ్వనగరంలో మ్యాన్‌హోళ్లు, వీధి కుక్కలు పిల్లల ప్రాణాలు మింగుతున్నారన్నారు. శనివారం కళాసిగూడంలో మౌనిక మరణం తీవ్రంగా కలిచి వేస్తుందన్నారు. రాజమహాళ్లు, రాచరిక పోకడలు ముందు సామాన్యుల ప్రాణాలు వెలవెలబోతున్నాయన్నారు.

## విత్తన సమాచారం కోసం పోర్టల్, యాప్

**హైదరాబాద్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** విత్తనోత్పత్తి, నాణ్యమైన విత్తనాల సవాళ్లను ఎదుర్కొనేందుకు కేంద్రం కేంద్రీకృత ఆన్‌లైన్ వ్యవస్థ అయిన సాథీ (విత్తన ట్రేసిబిలిటీ, అథెంటికేషన్, హోలిస్టిక్ ఇన్వెంటరీ) పోర్టల్, మొబైల్ యాప్‌ను అదుబాటులోకి తీసుకొచ్చింది. ఈ పోర్టల్, మొబైల్ యాప్‌ను కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ రైతులకు ఉపయోగపడే విధంగా రూపొందించింది. ఉత్తమ్ బీజ్-సమృద్ధ్ కిసాన్ థీమ్‌పై వ్యవసాయ మంత్రిత్వ శాఖ సహకారంతో నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ దీన్ని అభివృద్ధి చేసింది. ఈ సందర్భంగా వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో వ్యవసాయ రంగంలో ఇది ఒక విప్లవాత్మక అడుగని తెలిపింది. ఈ వ్యవస్థల ద్వారా నకిలీ విత్తనాల మార్కెట్‌ను పరిశీలించి, నాణ్యమైన విత్తనాలు రైతులకు చేరేలా ఇలాంటి వ్యవస్థను రూపొందించినట్లు పేర్కొంది.

# విజయ్ అంటోనీ 'బిచ్చగాడు-2' ట్రైలర్



2016లో వచ్చిన బిచ్చగాడు సినిమాతో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ అందుకున్నారు విజయ్ అంతోనీ.. ఈ మూవీతో తెలుగులో తిరుగులేని మార్కెట్ క్రియేట్ అయ్యింది.. ఈచిత్రానికి సీక్వెల్ ప్రకటించినపుడు తమిళ్‌తోపాటు తెలుగులోనూ భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఆ మధ్య విడుదలైన పాటలు ఈ హైప్‌ను మరింత పెంచాయి.. ఆ అంచనాలకు తగ్గట్టుగానే తాజాగా విడుదల చేసిన ట్రైలర్ కన్పిస్తోంది. కంప్లీట్ కమర్షియల్ అండ్ ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా కన్పిస్తూనే ఉంది.. ముఖ్యంగా విజయ్ అంటోనీ యాక్షన్ ఎపిసోడ్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి.ఇక ట్రైలర్‌ను గమనిస్తే భారతదేశంలోని 7వ అత్యంత సంపన్నుడైన విజయ్ గురుమూర్తిగా విజయ్ అంటోనీ కన్పిస్తున్నారు.. అందుకు సంబంధజంచిన ఎస్టాబ్లిష్‌మెంట్‌షాట్స్ అన్నీఅదిరి పోయాయి.. ఓ రేంజ్‌లోపరిచయమైన విజయ్ తర్వాత విమాన ప్రమాదానికి గురవుతాడు.. అందు కు కాకరణం యాంటీ బికిలీ అంటూ మళ్లీ విజయ్ ఆంటోనీనే పరిచయంచేయటం సినిమాపై అంచనాలను పెంచుతోంది.. విజయ్ గురుమూర్తి మరణానికి సంబంధించిన సన్నివేశాలు. యాంటి బికిలీ ఎంట్రీ కోర్టు డ్రామా ఇవన్నీ భారీ హైప్‌ను క్రియేట్ చేశాయి.. విజయ్ అంటోనీ సరసన కావ్యా థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని మే19న విడుదల చేయబోతున్నట్టు ట్రైలర్‌లోనే అనౌన్స్‌చేశారు. అంటే ఈ సమ్మర్‌లో బిచ్చగాడు 2తో ఆడియెన్స్ మరో ఎమోషనల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చూడబోతున్నారని చెప్పొచ్చు.

# ఆశిష్ 'సెల్ఫిష్' ఫస్ట్‌సింగిల్



తొలి చిత్రం రౌడీ బాయ్స్‌తో ఆకట్టుకున్న యంగ్ హీరో ఆశిష్ రెడ్డి, నూతన దర్శకుడు కాశీవిశాల్ దర్శకత్వంలోసుకుమార్ రైటింగ్స్, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, శిరీష్‌ల శ్రీ వెంకటేశ్వర క్రియే షన్స్ నిర్మిస్తున్నచిత్రం సెల్ఫిష్..తో వస్తున్నారు.. ఆశిష్ మాస్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారు.. ఫస్ట్ సింగిల్ రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో తన నిర్లక్ష్య వైఖరిని చూపించటం గమనించ వచ్చు.. మిక్కీ జె.మేయర్ స్వరపరిచిన దిల్ ఖుష్ పాటను మే 1న ఆశిష్ పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేస్తున్నా రు.. పోస్టర్‌లో ప్యాషన్ స్పోర్టింగ్ షేడ్స్‌లోకన్పిస్తున్నారు. ఇందులో ఆశిష్ సెల్ఫిష్ ఓల్డ్ సిటీ వ్యక్తిగా కన్పించనున్నారు. ఆయన జీవితం లోని తీపిని మాత్రమే కోరుకుం టాడు.. ఈచిత్రంలో ఇవానా హీరోయిన్‌గా నటిస్తోంది.. హర్షిత్‌రెడ్డి, అశోక్ బండ్రెడ్డి, సహనిర్మాతలుగా వ్యవహరి స్తున్నారు.. మిక్కీజే మేయర్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది..

# జాన్వీ అందాలతో కవ్వింత




అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల కూతురు జన్వీకపూర్ టాలెంట్ తెలియంది కాదు. చేసింది కొన్ని సినిమాలే అయిన స్టార్‌స్టేటస్ అనతికాలంలోనే సొంతం చేసుకుంది.. జాన్వీ కొత్త ఫొటో ఒకటి ఇపుడు ఇన్‌స్టాని షేక్ చేస్తోంది.... అందులో జాన్వీ అచ్చంగా క్లబ్ డ్యాన్స ర్ ఆహార్యంలో కన్పిస్తోంది.. ఓసారి ఆ ఫొటోను పరిశీలిస్తే. ఇట్టే తెలుస్తోంది.. అమె అందాలు అన్నీ కొత్త జాన్వీని పరిచయం చేస్తున్నట్టుగా ఉన్నాయనే కామెంట్లు విన్పిస్తున్నాయి.. దీంతో కుర్రాళ్ల కంటికి నిద్ర పట్టటం లేదంటూ కామెంట్లు వస్తున్నాయి.. ప్రస్తుతం ఈ ఫొటోలు అంతర్జాలంలో కాకపుట్టిస్తున్నాయి.. అమ్మడు ఏ సినిమాలోనైనా క్లబ్ డ్యాన్స ర్ పాత్ర పోషిసు ందా... లేక ఫ్యాషన్ ఎంపికలో భాగంగా ఇలాంటి దుస్తుల్లో దూరిపోయిందా? అంటూ కామెంట్లు పెడుతున్నారు.. కెరీర్ విషయానికనొస్తే.. యంగ్ టైగర్ ఎన్టీఆర్ 30వ సినిమాతో టాలీవుడ్‌కు పరిచయం అవుతున్న సంగతి తెలిసిందే..



న్యూ ఫొటోషూట్: జాక్వెలిన్ ఫెర్నాండెజ్



# 'ఆదిపురుష్' నుంచి సీతగా కృతిసనన్

భారత ఇతిహాసాల్లోనే అత్యంత గౌరవించదగిన మహిళా సాధ్వి సీత.. ప్రస్తుతం ఆదిపురుష్‌తో ప్రభాస్ కృతిసనన్ జంటగా రామాయణ గాధను తెరకెకి ్కంచారు ఓం రౌత్,,సీతా నవమి సందర్భంగా అంకితభావం, నిస్వార్ధత, శౌర్యం స్వచ్ఛతకు ప్రతిరూపం జానకి కృతిసనన్ నటించిన జానకి మంత్ర ముగ్ధమైన రూపంతో ఉన్న మోషన్ పోస్టర్‌తోపాటు రామ్ సియా రామ్ ఆడియో టీజర్‌ను విడుదలచేశారు.. జానకి పాత్రలో కృతిసనన్ స్వచ్ఛత, దైవత్వం మరియు ధైర్యాన్ని రాఘవ్ భార్యగా సూచిస్తుంది.. రాం సియా రామ్ ట్యూన్ జానకికి రాఘవ పట్ల ఉన్న అచంచలమైన భక్తిని తెలియజేసేలా ఉంది.. ఈపాట ప్రేక్షకులను ఆధ్యాత్మికత, భక్తి ప్రపంచానికి తీసుకెళ్తుంది.. ఈ గీతాన్ని సచేత్ పరంపర స్వరపరిచారు.. ఓం రౌత్ దర్శకత్వం వహించిన ఆదిపురుష్‌ను టిసిరీస్ భూషణ్‌కుమార్, క్రిషన్ కుమార్, ఓం రౌత్, ప్రసాద్ సుతార్, రెట్రో ఫైల్స్‌కు చెందిన రాజేష్ నాయర్‌తో పాటు యువి క్రియేషన్స్ ప్రమోద్, వంశీ నిర్మించారు. ఈఏడాది జూన 16న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

**'నాంది' మూవీతో విజయవంతమైన చిత్రాన్ని అందించిన హీరో అల్లరి నరేష్, దర్శకుడు విజయ్ కనకమేడల మరో యూనిక్,ఇంటెన్స్ మూవీ ఉగ్రంతో వస్తున్నారు.. ఈచిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి , హరీష్ పెద్ది గ్రాండ్‌గా నిర్మించారు.. మిర్నా మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. ఉగ్రంపై అంచనాలను పెంచేసింది.. 00టమే 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈ నేపథ్యంలో ఉగ్రం విశేషాలను దర్శకుడు విజయ్ కనకమేడల మీడియాకు వివరించారు.**

**ఉగ్రం ఎలా మొదలైంది?**

నాంది మొదటి షెడ్యూల్ అయిన తర్వాత లాక్‌డౌన్ వచ్చింది. 6 నెలలుఖాళీగా కూర్చున్న సమయంలో ఉగ్రం కథ చేసుకున్నాను.. ఈ కథ నరేష్‌గారికి అయితే బాగుంటుందని అన్పించింది.. ఆయన ఎమోషన్స్ చేశారు. కానీ పూర్తి రౌద్ర రసంతోచేయలేదు.. ఇది ఆయనకు కొత్తగా ఉంటుందని అన్పించింది.. ఆయనకి కథ చెబితే నచ్చింది.. తర్వాత కథపై ఆరు నెలలు పరిశోధన చేశాం.. నరేష్‌గారి ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం తర్వాత ఉగ్రం మొదలు పెట్టటం జరిగింది

## 'ఉగ్రం' హైఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్



**మిస్సింగ్ సబ్జెక్టుపై కథ చేయటానికి కారణం?**

నాంది సమయంలోనే దీనిపై ఆలోచన ఉంది.. నిత్యం మిస్సింగ్ వార్తలు కన్పిస్తూనే ఉన్నాయి.. తెలంగాణ హైకోర్టు కూడ మిస్ అవుతునన వారు ఏమవుతున్నారో నివేఇక ఇవ్వమని పోలీసు శాఖను కోరినట్టు ఒక ఆర్టికల్ చదివాను. ఈ అంశంపై తప్పిపోతున్న వారి కుటుంబ సభ్యుల్లోబాధ ఎలా ఉంటుందనే దానిపై కథచేస్తే బాగుంటుందని అన్పించింది.

**నాంది సినిమానే నరేష్ ఇమేజ్‌కు పూర్తి భిన్నంగా ఉంటుంది.. ఇపుడు ఉగ్రంలో కూడ పూర్తిమాస్‌ఎలిమెంట్స్‌తో చేయాలనే నమ్మకం ఎలా వచ్చింది?**

ఇందులో నాది కంటే ఎక్కువ ఎమోషన్స్, మాస్, ఇంటెన్స్ ఉంటుంది.. ఒక పోలీసు అధికారి పాత్ర తీసుకున్నాం కాబట్టియాక్షన్‌లోకి వెళ్లాల్సి వచ్చింది. ఉగ్రం మాంచి యాక్షన్ థ్రిల్లర్.. కథలో చాలా కొత్త ఎలిమెంట్స్ ఉంటాయి...

**మిర్నా మీనన్‌ని హీరోయిన్‌గా ఎంపిక చేయటానికి కారణం?**

ఇందులో హీరోయిన్ కాలేజీ అమ్మాయిగా, భార్యగా, తల్లిగా మూడు భిన్నమైన కోణాల్లో కన్పించాలి.. మిర్నా చేసిన గతసినిమాలు చూశాను. ఆడిషన్‌కి పిలిచి సినిమాలోని చాలా కీలకమైన సన్నివేశాన్ని ఇచ్చి నటించమన్నాం.తను చాలా చక్కగా చేసింది.. ఆ పాత్రకు సరైన ఎంపిక అని భావించి ఆమెను సెలక్ట్ చేశాం..

**ఈచిత్రం కోసం నరేష్ ఎలాంటి ప్రిపరేషన్ తీసుకున్నారు?**

కథ చెప్పినపుడే అందులో సీరియస్ నెస్ ఆయనికి అర్ధమైపోయింది.. ఆయన గెటప్, బాడీ లాంగ్వేజ్ ఎలా ఉండాలో క్లారిటీ వచ్చింది.. దీనికి సిక్స్ ప్యాక్ బాడీ పెంచాల్సి అవసరం లేదు.. అయితే స్టిఫ్‌గా ఉండటానికి కొన్ని వర ్కవుట్లు చేయటం, కాన్ఫిడెంట్‌గా మాట్లాడటం.. ఇవన్నీ షూటింఫ్‌కి ముందే చర్చించుకున్నాం.. ఇక యానక్షన్ సీన్స్ విషయానికొస్తే ముందే రిహార్సల్స్ చేశాం... యాక్షన్ విషయంలో చాలా కేర్ తీసుకున్నాం.

**ఉగ్రంలో సోషల్ ఎలిమెంట్స్ ప్రస్తావన ఉంటుందా?**

సినిమాలో కొంత సోషల్ ఎలిమెంట్స్ గురించి చెప్పటం నాకు ఇష్టం... అయితే ఇది కూడ కమర్షియల్‌గానే ఉంటుంది

**పోలీసు కథలపై మీకు ప్రత్యేకమైన శ్రద్ధ ఉందా?**

నాంది పోలీసు కథ కాదండి.. అందులో ఒక పాత్రగానే ఉంటుంది. సామాజిక అంశాలు తీసుకోవటం వలన పోలీసులు, లాయర్లు, రాజకీయ నేతలు భాగమవ్వటం వలన ఆ పాత్రలు వస్తుంటాయి.. కానీ ప్రత్యేకంగా ఏమీ కాదు.

**షైన్‌స్క్రీన్స్ ప్రొడక్షన్‌లో పనిచేయటం ఎలా అన్పించింది?**

నిర్మాతల గురించి ఎంత చెప్పినా తక్కువే.. బడ్జెట్ విషయంలో ఎక్కడారాజీపడకుండా క్వాలిటీ కోసం చాలా సపోర్ట్ చేశారు.. బాగా ఖర్చుపెట్టారు. బాగా ప్రమోట్ చేస్తున్నారు.

**కొత్త కథలపై పనిచేస్తున్నారా?**

నాగచైతన్యగారి కోసం ఓ కథ అనుకుంటున్నాం.. చాలా మంచి సోషల్ డ్రామా.. ఇంకొన్ని కథలు ఉన్నాయి.

# నాని మూవీ సెట్‌లో బ్యూటీ జాయిన్



నాచురల్ స్టార్ నాని ల్యాండ్ మార్క్ 30వ చిత్రం షూటింగ్ నూతన దర్శకుడు శౌర్యన్ దర్శకత్వంలో శరవేగంగా సాగుతోంది. ప్రస్తుతం గోవాలో ప్రొడక్షన్ పనులు జరుగు తున్నాయి.. సీతారామం ఫేమ్ మృణాల్ ఠాకూర్ ఈచిత్రంలో కథానాయిక... తాజాగా శ్రుతిహాసన్ ఈ చిత్రంలో ఓ కీలకపాత్రలో నటిస్తు న్నారని మేకర్స్ ప్రకటించారు.. ఈ ఏడాది ఆరంభంలో బ్లాక్ బస్టర్ వీర సింహారెడ్డితో అలరించిన శ్రుతిహాసన్ ఇవాళ గోవాలో షూటింగ్‌లో జాయిన్ అయ్యింది. ఈ లెంగ్తీషెడ్యూల్‌లో ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మోహన్ చెరుకూరి , డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల ఈచిత్రాన్ని నిర్మిస్తుండగా కోటి పరుచూరి సిఒఒగా వ్యవహ రిస్తున్నారు..

**ప్రముఖ నిర్మాణ సంస్థ స్వప్న సినిమా నిర్మాణంలో టాలెంటెడ్ డైరెక్టర్ నందిని రెడ్డి దర్శకత్వంలో సంతోష్ శోభన్, మాళవిక నాయర్‌ప్రధానపాత్రల్లో రూపొందిన కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అన్నీమంచి శకునములే.. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ ఈచిత్రాన్ని నిర్మించారు.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచాలను పెంచింది.. మే 18న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో కథానాయిక మాళవిక నాయర్ మీడియాతో మాట్లాడింది..**



**అన్నీ మంచి శకునములే..లో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇప్పటి వరకు నేనుచేసిన పాత్రలు కొంచెం సున్నితత్వంలోనే ఉంటాయి. కానీ అన్నీ మంచి శకునములే లో మాత్రం కొంచెం భిన్నంగా ఉంటుంది. నా పాత్ర చాలా ఆర్గనైజ్‌గా ఉంటుంది. ధైర్యం, కోసం స్పష్టంగా ప్రదర్శించే పాత్ర.. అన్నీ తన చేతిలో ఉండాలనుకునే పాత్రలో కన్పిస్తా.

**ఇందులోమీ పాత్ర నిజజీవితంలో ఎవరికైనా సిమిలర్‌గా ఉంటుందా?**

ఎవడే సుబ్రహ్మణ్యంలో నా ఆనంది పాత్ర ప్రియాంకా గారికి దగ్గరగా ఉంటుంది.. తను హిప్పీ ఫ్రీ ఫ్లోయింగ్ , స్వప్నగారు మాత్రం చాలా ఆర్గనైజడ్ లీడర్.. ఇందులో పాత్ర స్వప్నగారికి దగ్గరగా ఉంటుంది.

**ఈచిత్రం షూటింగ్ అనుభవాలు చెప్పండి?**

కూనూర్ హిల్ స్టేషన్‌లో చాలా భాగం షూట్ చేశాం... దాదాపు నెల రోజులు అక్కడే ఉన్నాం.. రాజేంద్రప్రసాద్‌గారు, గౌతమిగారు., నరేష్‌గాఉ, వాసుకి ఇలా చాలా మంది అనుభవజ్ఞులైన నటులతో కలిసి నటించటం వారితో సమయం గడపటంచాలా మంచిఅనుభూతి... సినిమా గురించే కాకుండా చాలా అంశాలు గురించి మాట్లాడుకునేవాళ్లం..

**ఫారిన్‌లొకేషన్స్‌లో షూట్ చేశారు. మీ లుక్‌కూడ హాలీవుడ్ హీరోయిన్‌లా ఉంది.. లుక్ విషయంలో ఎలాంటి కేర్ తీసుకుంటారు?**

థాంక్స్.. మా పేరెంట్స్ చాలా గర్వపడతారు.. (నవ్వుతూ).. లుక్ పరంగా నేను పెద్దగా ఏమీచేయను.. డైట్ చూసుకుంటాను.. ఈ లుక్‌కి కారణం జెనిటిక్స్ అని నమ్ముతాను.. నిజాయితీగా ఉండటానికి ప్రయత్నిస్తాను.

**నటిగా మీ గోల్స్ ఏంటి?**

ఒక యాక్షన్ సినిమాచేయాలనిఉంది. అది నాకు చాలా ఇష్టం.

**కొత్త ప్రాజెక్టులు గురించి?**

డెవిల్ సినిమాలో ఆసక్తికరమైన పాత్ర చేస్తున్నాను.

# స్టీల్ ప్లాంట్ పోరాటం..'ఉక్కు సత్యాగ్రహం'

గతంలో సర్దార్ చిన్నపరెడ్డి, అయ్యప్ప దీక్ష, ప్రత్యూష, ప్రశ్నిస్తా వంటి హిట్ చిత్రాలతోపాటు 52 చిత్రాలునిర్మించిన సత్యారెడ్డి హీరోగా నటిస్తూ స్వీయ నిర్మాణంలో తెరకెక్కిస్తున్న చిత్రం ఉక్కు సత్యాగ్రహం.. విశాఖ స్టీల్ ప్లాంట్ నేపథ్యంలో రూపొందుతోంది.. ఈచిత్రాన్ని జనం ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మిస్తోంది... ఇటీవల చివరి షెడ్యూల్ పూర్తయింది.. విశాఖలో ఆర్‌కే బీచ్, అరిలోవా




, ఆంధ్రా యూనివర్సిటీ, రామానాయుడు స్టూడియోస్‌ల్లో తాజా షెడ్యూల్‌ను పూర్తిచేశారు.. ప్రజా గాయకుడు గద్దర్ కీలకపాత్ర పోషించారు. ఈచిత్రంతో పల్సర్ బైక్ ఝాన్సీ హీరోయిన్‌గా పరిచయం అవుతోంది.. ప్రసన్నకుమార్, వైజాగ్ ఎంపి ఎంవివి సత్యనారాయణ, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తదితరులు నటిస్తున్నారు.. ఈసినిమా గురించిహీరో, దర్శక, నిర్మాత సత్యారెడ్డి మాట్లాడారు.. స్టీల్ ప్లాంట్ సాధన కోసం జరిగిన పోరాటం, పరిరక్షణ కోసంజరుగుతున్న పోరాటాల నేపథ్యంతో ఈచిత్రం ఉంటుందన్నారు.. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేక పోరాట కమిటీ జెఏసి చైర్మన్ అయోధ్యరామ్, మంత్రి రాజశేఖర్, ఆదినారాయణ, కెఎస్ఎన్‌రావుతోపాటు యూనియన్ లీడర్లు , ఉద్యోగులు, భూనిర్వాసితులు స్వచ్ఛందంగా ఈచిత్రంలో నటించారు. రియాలిటీకి దగ్గరగా ఉంటుందన్నారు. అతి త్వరలో ఆర్కే బీచ్‌లో ప్రీరిలీజ్ వేడుక జరుగుతుందన్నారు.


శనివారం హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి నేలకొరిగిన కరెంటు స్తంభం


భారీ వరదకు నాలాలో కొట్టుకుపోయిన బైకులు


నాలాను పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

# చిన్నారి ప్రాణం తీసిన నాలా

≫ శనివారం ఉదయం గం 6.30నిల ప్రాంతంలో చోటు చేసుకుంది. కళాసీగూడా వద్ద పడిపోయిన చిన్నారి పార్క్‌లైన్ వద్ద నాలాలో ఉన్న మ్యాన్ హోల్ కు తట్టుకుని ఆగిపోయింది. మౌనిక నాలాలో పడిపోయిన విషయాన్ని ఆమె సోదరుడు కార్తీక్ తన తల్లి దండ్రులకు చెప్పడం వారు ఆప్రాంతానికి చేరుకుని ఎన్డీఆర్ఎఫ్ బృందానికి సమాచారం ఇవ్వడంతో వారంతా ఘటనా స్థలికి చేరుకుని ఆ ప్రాంతంలో గాలించారు. అయితే బాలిక మౌనిక పడిపోయిన ప్రాంతం నుంచి 500మీటర్ల దూరంలోని పార్క్‌లైన్ సమీపంలోని మ్యాన్ హోల్ కు తట్టుకుని నిల్చిపోయింది. అయితే అప్పటికే బాలిక మృతి చెందింది. ఈ సంఘటన ఆమె కుటుంబాన్ని శోక సంద్రంలో ముంచింది. నగరంలో రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. అయినా జీహెచ్ఎంసీ అధికారులు మాత్రం తమ నిర్లక్ష్యాన్ని వీడలేదు. ఫలితంగా ఓ చిన్నారి నిండు ప్రాణాన్ని కోల్పోయింది. కళాసీగూడా కు చెందిన శ్రీనివాస్ రేణుక దంపతులు. వీరికి కార్తీక్ (15), మౌనిక(11) సంతానం ఉన్నారు. కార్తీక్ ప్రత్యేక అర్హతలు కల్గిన వాడు ఉండటంతో స్వీకార్ ఉప్‌కార్‌కు వెళుతుంటాడు. మౌనిక స్థానికంగా ఉండే పాఠశాలలో 5వ తరగతి చదువుతుంది. ఎప్పటి లాగే ఈ రోజు ఉదయం నిద్ర లేచిన మౌనిక ఇంట్లో ఉన్న తన తల్లి వద్దకు వెళ్లి అమ్మా నాకు ఆకలి వేస్తుంది. అంటూ చెప్పింది. వెంటనే ఆమె తల్లి రేణుక కూతురికి డబ్బులిచ్చి సమీపంలోని షాపుకు వెళ్లి పాలప్యాకెట్, బిస్కెట్ ప్యాకెట్ తెచ్చుకోవాలని చెప్పింది. తన సోదరుడితో ఇంటి నుంచి షాపుకు బయలు దేరిన మౌనిక వర్షం పడుతుండటంతో దారంతా బురద మయంగా ఉండటంతో మెల్లగా నడుచుకుంటూ వెళ్లారు. ఈ క్రమంలో అన్న కింద పడిపోవడంతో అతడ్ని పైకి లేపిన మౌనిక తన అడుగును నాలా పైన ఉన్న గుంతలో వేసింది. దీంతో ఆమె కిందపడిపోయింది. నేరుగా నాలాలోకి జారిపోయింది. ఆ సమయంలో నాలాలో నీటి ఉదృతి ఎక్కువగా ఉండటంతో నీటిలో ఊపిరి అందక మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించేందుకు గాంధీ ఆస్పత్రికి తరలించారు. జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని, తమ కుమార్తె ప్రాణాలు కోల్పోయిందని శ్రీనివాస్, రేణుక దంపతులు వాపోయారు. జీహెచ్ఎంసీ పనులు నిర్వహిస్తున్న ప్రాంతంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, బ్యారికేడ్లు ఏర్పాటు చేయకపోవడంతోనే ఈ ప్రమాదం సంభవించిందని బాలిక తల్లి దండ్రులతో పాటు స్థానికులు ఆరోపిస్తున్నారు.

మౌనిక మృతి చెందిన నాలా ప్రాంతాన్ని పరిశీలించిన జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల..

మౌనిక (11)మృతి చెందిన సంఘటనా స్థలాన్ని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి శనివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ మ్యాన్ హోల్స్‌పై మూతలు సరిగా లేకపోవడం, కొన్ని మ్యాన్ హోల్స్ పైన చెక్క పెట్టెలు పెట్టి ఉండటంపై ఆమె అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. చిన్న చిన్న తప్పిదాల వల్ల ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు జరుగుతున్నా మీలో మార్పు రాదా. ఇంత నిర్లక్ష్యంగా ఉంటారా అంటూ మేయర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. అయితే ఈ ప్రాంతంలో ఉన్న జీహెచ్ఎంసీ మ్యాన్ హోల్స్ మూతలు సరిగానే ఉన్నప్పటికీ వాటర్‌వర్క్స్ డిపార్ట్‌మెంట్ కు చెందిన మ్యాన్ హోల్స్ దెబ్బతిన్నట్లు మేయర్ గుర్తించారు. వాటర్‌వర్క్స్ శాఖ అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి రావాలంటూ మేయర్ హెచ్చరించారు. పనులు జరుగుతున్న ప్రాంతంలో జీహెచ్ఎంసీ సిబ్బంది ముందస్తు జాగ్రత్తగా బ్యారికేడ్లు ఏర్పాటు చేసారని, అయితే వాటిని ఆ ప్రాంతంలో వ్యాపారులు తొలగించినట్లు స్థానికులు తన దృష్టికి తీసుకు వచ్చారని మేయర్ అన్నారు. మౌనిక కుటుంబాన్ని మేయర్ పరామర్శించి రూ 2లక్షల రూపాయల పరిహారాన్ని ప్రకటించారు.

సంఘటనా స్థలాన్ని సందర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.

జీహెచ్ఎంసీ నిర్లక్ష్యం కారణంగా చిన్నారి మౌనిక(11) ప్రాణాలు కోల్పోవడం బాధాకరం...కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. మౌనిక మృతి చెందిన సంఘటనా స్థలాన్ని కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి శనివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాసీగూడా నాలాలో మౌనిక అనే బాలిక పడి మృతి చెందడం బాధాకరమని అన్నారు. కాంట్రాక్టర్లకు జీహెచ్ఎంసీ బకాయిలు చెల్లించకపోవడంతో నాలాల నిర్వహణ సరిగా లేకనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నట్లు కిషన్‌రెడ్డి తెలిపారు. భారీ వర్షం వస్తుందని వాతావరణశాఖ హెచ్చరించినా జీహెచ్ఎంసీ సిబ్బంది అలర్ట్‌గా లేరని మండి పడ్డారు. నాలాల నిర్వహణలో జీహెచ్ఎంసీ సిబ్బంది లోపం కారణంగానే ఈ ఘటన జరిగిందన్నారు. జీహెచ్ఎంసీ, వాటర్‌వర్క్స్ డిపార్ట్‌మెంట్స్ మధ్య సమన్వయం లేదని, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండానే ఇష్టం వచ్చినట్లు రోడ్లు తవ్వడం, డ్రైనేజీలను ధ్వంసం చేయడం, వాటర్ పైపులు ధ్వంసం చేయడం కొనసాగుతుందన్నారు. రెండు శాఖల మధ్య సమన్వయ లోపమే ఈ రోజు చిన్నారి మౌనిక మరణానికి కారణమైందన్నారు. ఒకప్పుడు బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్లు కలిగి ఉన్న జీహెచ్ఎంసీ ఇవాళ అప్పుల్లో ఉందన్నారు. పనులు పూర్తి చేసిన తరువాత కూడా తమ బిల్లులు రావడం లేదని చిన్న చిన్న కాంట్రాక్టర్లు జీహెచ్ఎంసీ ఆఫీసె ముందు ధర్నా చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. చాలా బస్తీల్లో తాగునీరు డ్రైనేజీ లాంటి కనీస సౌలతులు లేవన్నారు. అప్పులు తెస్తున్నాం, ఫ్లై ఓవర్లు కడుతున్నామని చెప్తున్న మంత్రులు కాలనీలు, పేద ప్రజలు ఉండే బస్తీలు, మురికి వాడల్లో ఎలాంటి సౌకర్యాలు కల్పించడంలేదని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇప్పటికైనా పేద ప్రజల సమస్యలు, బాధలను ప్రభుత్వం అర్థం చేసుకోవాలన్నారు. ఈ ప్రభుత్వానికి ఆదాయం 80శాతం హైదరాబాద్ నుంచి వస్తుంటే జీహెచ్ఎంసీ వాటర్‌వర్క్స్ డిపార్ట్‌మెంట్లో నిధుల కొరత ఎందుకు ఉంటుందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. ఇక్కడి నాయకులు పూర్తిగా భూకబ్జాలలో బిజీగా ఉన్నారని ఆరోపించారు. ప్రజల సమస్యలను పట్టించుకునే స్థితిలో వారు లేరన్నారు. జీహెచ్ఎంసీ లో బీజేపీ కార్పొరేటర్లు ఎక్కువ మంది గెలిచారు అన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం కార్పొరేటర్లకు నిధులు ఇవ్వడాన్ని ఎత్తేసిందన్నారు. అధికారాలకు కోత పెట్టిందన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా బస్తీ ప్రజల కనీస సౌకర్యాలపై దృష్టి పెట్టాలని, చిన్నారుల లాంటి మరణాలు ఇంకెక్కడా జరగకూడదని మౌనిక కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం, జీహెచ్ఎంసీ ఆదుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేసారు. కిషన్ రెడ్డి వెంట మాజీ ఎమ్మెల్యే మర్రిశశిధరరెడ్డి, మహంకాళీ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్‌గౌడ్, కార్పొరేటర్లు చీరె సుచిత్రా శ్రీకాంత్, కొంతం దీపిక, డివిజన్ అధ్యక్షుడు ఆకుల ప్రతాప్ తదితరులు ఉన్నారు.

బాలిక కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తలసాని.

సికింద్రాబాద్ పరిధిలోని కళాసీగూడా నాలాలో పడి మరణించిన బాలిక మౌనిక(11)కుటుంబాన్ని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా శోభన్‌రెడ్డితో కల్సి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున 5లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని మంత్రి తలసాని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట రాంగోపాల్‌పేట మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సికింద్రాబాద్ జీహెచ్ఎంసీజోనల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ కమీషనర్ ముకుందరెడ్డి, ఆర్డీఓ వసంత బీఆర్ఎస్ నాయకులు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, కొసికె కిషోర్, శ్రీహరి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నెత్తిన 'కోట్ల' టోపీ

≫ తీ సుకున్నాడు. అనంతరం ఈ ఇంటినే ఓ కాల్ సెంటర్‌గా మార్చేసి ఇందులో ఏపి, కర్నాటక, కేరళ, తమిళనాడుకు చెందిన వారిని టెలికాలర్స్‌గా నియమించుకున్నాడు. ఇందులో 11 మంది మహిళలు వున్నారు. దీని తరువాత జగదీష్ మార్కెట్‌లో కృష్ణమూర్తి అనే వ్యక్తి నుంచి చంద్రశేఖర్ గౌడ్ ఎయిర్ టెల్ కంపెనీల సిం కార్డులను పెద్ద మొత్తంలో ఒకేసారి కొనుగోలు చేశాడు. ఇందుకోసం ప్రతీ సిం కార్డుకు వెయ్యి రూపాయలు చెల్లించాడు. అనంతరం ఈ సిం కార్డులకు పేమెంట్ బ్యాంకుతో లింకు కలిపాడు. వీటిని తన వద్ద టెలికాలర్స్‌గా పనిచేస్తున్న వారికి సమకూర్చి వారి ద్వారా తెలంగాణ మినహా దక్షిణాది రాష్ట్రాల నిరుద్యోగులకు ఆయా ప్రాంతాలకు చెందిన వాడుక భాషలతో మాట్లాడించి హైదరాబాద్‌లో మంచి కంపెనీలో టెలికాలర్ ఉద్యోగాలు వున్నాయని నమ్మించే వాడు. నెలకు 20 వేల నుంచి 25 వేల రూపాయల వేతనం వస్తుందని టెలికాలర్స్ నిరుద్యోగులను నమ్మించే వారు. ఇందుకోసం దరఖాస్తు ఫీజు కింద ప్రతీ వ్యక్తి నుంచి రెండున్నర వేల రూపాయలు వసూలు చేసేవారు. ఇలావచ్చిన డబ్బులను నిరుద్యోగుల నుంచి ఆన్‌లైన్ ద్వారా తీసుకుని, వాటిని నేరుగా కొన్ని పెట్రోల్ బంకులకు పంపి అక్కడి నుంచి మూడు శాతం కమీషన్‌పై తిరిగి వసూలు చేసుకునేవాడు చంద్రశేఖర్ గౌడ? ఇలా ఇతగాడు రెండేళ్ల వ్యవధిలో తెలంగాణ మినహా దక్షిణాది రాష్ట్రాలకు చెందిన ఆరువేల మంది నిరుద్యోగులకు టోకరా వే సి ఆరు కోట్ల రూపాయలు కొల్లగొట్టాడు. ఈ డబ్బులతో నాలుగు కార్లు, ఇంకొన్ని నివాస ప్లాట్లు, ఆస్తులను కొన్నాడు. కాగా ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న నిరు ద్యోగులు ఫోన్‌చేసి తమ ఉద్యోగాల కోసం వాకబు చేస్తే కొన్ని రోజులు అదిగో...ఇదిగో...అంటూ టెలికాలర్స్ నమ్మించి ఆ తరువాత వారి ఫోన్‌లకు స్పందించే వారు కాదు. 45 రోజుల తరువాత పాత సిం కార్డులను తొలగించి గోల్‌మాల్ కార్యకలాపాల కోసం కొత్త సిం కార్డులను వాడుతుంటారు. కాగా దీనిపై ఇతర రాష్ట్రాలకు చెందిన నిరుద్యోగులు ఆయా రాష్ట్రాలలో చేసిన ఫిర్యాదులపై హైదరాబాద్ పోలీసు విభాగానికి సమాచారం అందింది. ఈ ఫిర్యాదులపై రంగంలో దిగిన టాస్క్‌ఫోర్స్, సైబర్ క్రైం పోలీసులు ఈ గోల్‌మాల్ సంస్థ పంజాగుట్ట కేంద్రంగా కొనసాగుతోందని తేల్చారు. అనంతరం శనివారం మధ్యాహ్నం ఈ సంస్థపై దాడులు నిర్వహించి నిర్వా హకుడు చంద్రశేఖర్ గౌడ్‌తో పాటు అతని అనుచరులు గణేష్, శ్రవణలతో పాటు 32 మంది టెలికాలర్స్‌ను అరెస్టు చేశారు. ఇందులో 11 మంది మహిళలు వుండడం గ మనార్హం. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి లక్షా మూడు వేల రూపాయల నగదు, 148 సెల్‌ఫోన్లు, 14 లాప్‌టాప్‌లు, నాలుగు కార్లను జప్తు చేశారు. ఈ గోల్‌మాల్ సంస్థను రట్టుచేసిన ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులను, సైబర్ క్రైం పోలీసులను డిసిపి స్నేహ మెహ్రా అభినందించారు. ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ డిసిపి రా ధాకిషన్ రావు కూడా పాల్గొన్నారు.




న్యూఢిల్లీలో ఆందోళన చేస్తున్న రెజ్లర్లకు శనివారం మద్దతు తెలుపుతున్న ఢిల్లీ సిఎం కేజ్రీవాల్, కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ

# తెలంగాణ 'శ్వేత సౌధం'

≫ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించే అవకాశం ఉంది. పార్లమెంట్ తరహాలో స్వాగత తోరణం, విశాలమైన అంతర్గత రోడ్లు, పార్కింగ్ స్థలాలు, శాశ్వత హెలీప్యాడ్, ఉద్యానవనాలు, హిందూ, ముస్లిం, క్రైస్తవ ప్రార్థనామందిరాలు... కొత్త సచివాలయంలో ఏర్పాటు చేశారు. విశాలమైన గ్రంథాలయ, క్యాంటీన్, కమాండ్ కంట్రోల్ సెంటర్, బ్యాంక్, పోస్టాఫీస్, డిస్పెన్సరీ, ఇండోర్ స్టేడియం, ఆర్టీసి, రైల్వే రిజర్వేషన్ కౌంటర్లు మీడియా సెంటర్... ఇలా అన్ని హంగులతో సచివాలయ భవనం నిర్మించారు. లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంతో సిఎం కార్యాలయం, ప్రజా దర్బార్ నిర్వహణకు జనహిత పేరుతో కనీసం 250 మంది కూర్చునే హాలు, 25 మంది మంత్రులు, 30 మందికి పైగా అధికారులు కూర్చునే విధంగా కేబినెట్ హాలు, కలెక్టర్లతో సమావేశాల నిర్వహణకు 60 మంది కూర్చునే హాలు, 50 మంది సమావేశమయ్యేందుకు మరో హాలును నిర్మించారు. సిఎం విశిష్ట అతిథులతో కలిసి భోజనం చేసేందుకు మొత్తం 25 మంది కూర్చునే విధంగా అత్యాధునిక డైనింగ్ హాలు ఏర్పాటు చేశారు. భద్రత దృష్ట్యా స్మార్ట్ కార్డుతో కూడిన పాస్‌లు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నారు.

**సంప్రదాయ పూజల అనంతరం సిఎం కుర్చీలో కెసిఆర్ ఆసీనులవుతారు**

నూతన సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించే ఆదివారం ఉదయం సుదర్శన యాగం, చండీహోమం నిర్వహించనున్నారు. రహదార్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి దంపతులు యాగంలో పాల్గొంటారు. ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటా 20 నిమిషాలకు సిఎం కెసిఆర్ సచివాలయానికి చేరుకుంటారు. నేరుగా హోమశాలకు వెళ్లి అక్కడ పూజల్లో పాల్గొంటారు. తర్వాత మహాద్వారం వద్ద... శిలా ఫలకాన్ని ఆవిష్కరించి నూతన సచివాలయాన్ని కెసిఆర్ ప్రారంభిస్తారు. అనంతరం కింది అంతస్తులో... వాస్తు పూజలో సిఎం పాల్గొంటారు. అక్కడి నుంచి ఆరో అంతస్తుకు చేరుకుంటారు. సంప్రదాయ పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనం మధ్య సిఎం కుర్చీలో ఆసీనులవుతారు. వెంటనే ఒక ముఖ్యమైన ఫైల్‌పై ముఖ్యమంత్రి సంతకం చేస్తారు. ఈ ప్రక్రియ అంతా ఒంటి గంటా 33 నిమిషాలలోపు పూర్తి కానుంది.

**మంత్రులందరూ ఒక ఫైల్‌పై సంతకం చేస్తారు**

సిఎం కెసిఆర్ తన కుర్చీలో కూర్చున్న తర్వాత... మంత్రులు తమ ఛాంబర్లకు వెళ్లి కుర్చీల్లో కూర్చొంటారు. మంత్రులు అందరూ కూడా తమ శాఖకు సంబంధించిన ఒక ఫైల్‌పై సంతకం చేస్తారు. మధ్యాహ్నం ఒంటి గంట 58 నిమిషాల నుంచి 2 గంటల 4 నిమిషాల వరకు... అధికారులు కుర్చీల్లో కూర్చొని ఒక ఫైల్‌పై సంతకాలు చేయడంతో ప్రారంభోత్సవ ఘట్టం పూర్తవుతుంది. అనంతరం సచివాలయ ప్రాంగణంలో జరిగే సమావేశంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులను ఉద్దేశించి కెసిఆర్ ప్రసంగిస్తారు.

**నూతన సచివాలయానికి ఐదంచెల భద్రత, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక వ్యవస్థ**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయానికి ఐదంచెల భద్రత ఏర్పాటు చేశారు. నూతన సచివాలయానికి పటిష్టమైన భద్రత కల్పించే బాధ్యతను తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీసు విభాగానికి అప్పగించారు. సచివాలయం ప్రారంభమైన తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజల రాకతో సచివాలయ ప్రాంగణం కిక్కిరిసిపోయే అవకాశం ఉన్నందున భద్రతా పరంగా ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన రక్షణ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మూడు కంపెనీల బలగాలు నిరంతరం గస్తీ కాస్తాయి. 300 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సచివాలయం పక్కనే అమరవీరుల స్థూపం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం, ఎన్టీఆర్ ఘాట్, పక్కనే హుస్సేన్‌సాగర్, నెక్లెస్ రోడ్ ఈవెంట్స్, ఆ పక్కనే ఐమాక్స్ ఉండటం, ఆ ప్రాంతమంతా టూరిస్ట్ స్పాట్‌గా మారడంతో భద్రతాపరంగా ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేశారు. కంపెనీల బలగాలకు తోడు అక్టోపస్ నుంచి ఓ యూనిట్ సచివాలయ భద్రతకు కేటాయించారు. సిటీ సెక్యూరిటీ వింగ్ కూడా సచివాలయ భద్రతలో భాగం కానున్నారు. సచివాలయ పరిసరాల పరిధిలో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ప్రభుత్వం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఇందుకోసం 25 మంది ట్రాఫిక్ సిబ్బంది షిఫ్టులవారీగా విధులు నిర్వరిస్తారు.

**నేడు ఆ మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు**

పాలనా సౌధం ప్రారంభోత్సవ నేపథ్యంలో ఆదివారం సచివాలయం వైపు వచ్చే వాహనాలను పోలీసులు దారి మళ్లించారు. ఉదయం నుంచి రాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని ప్రకటించారు. సచివాలయ ప్రారంభోత్సవాన్ని దృష్టిలో పెట్టుకుని... లుంబిని పార్క్, ఎన్టీఆర్ గార్డెన్, ఎన్టీఆర్ ఘాట్, లేజర్ షోలను మూసి వేస్తున్నట్లు హెచ్ఎండిఏ తెలిపింది.

# క్లైమాక్స్‌కు వివేకా హత్య కేసు

## అవినాష్‌రెడ్డి అరెస్టుకు రంగం సిద్ధం?

## హైదరాబాదు నుంచి పులివెందులకు చేరుకున్న అవినాష్

## కడపలో రెండు సిబిఐ ప్రత్యేక బృందాలు

**కడప క్రైం, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిన్నాన్న హత్య కేసులో సీబీఐ తమ విచారణ క్లైమాక్స్ దశకు చేరినట్లు చెప్పవచ్చు. ఈ కేసులో ఇప్పటికే 7 మందిని అరెస్టు చేసిన సీబీఐ బృందం తాజాగా ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపీ వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సోదరుడు వై.ఎస్.అవినాష్‌రెడ్డిని అరెస్టు చేసేందుకు సీబీఐ రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు కడపలో 2 ప్రత్యేక బృందాలు తమ టీంతో సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేసిన సీబీఐ ఇటీవల ఎంపీ అవినాష్‌రెడ్డి తండ్రి వైఎస్.భాస్కర్‌రెడ్డిని కూడా అరెస్టు చేశారు. ఆయనకు 14 రోజులు కోర్టు రిమాండ్ విధించగా జ్యుడీషియల్ కస్టడీ విదించడంతో మే 10వ తేదీ వరకు ఆయన రిమాండ్‌ను పొడిగిస్తూ తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాకుండా వివేకా హత్య కేసులో ఎంపీ అవినాష్‌రెడ్డి ప్రధాన కుట్రదారుడిగా ఉన్నాడంటూ అవినాష్ తండ్రిని అరెస్టు చేసిన సీబీఐ కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో వైఎస్.అవినాష్‌రెడ్డిని కూడా నిందితుడే అని అందులో ప్రస్తావించింది. ఎంపీ అవినాష్‌రెడ్డి ఇందులో తన ప్రమేయం ఏమీ లేదని రాజకీయ కుట్రకోణంతోనే తన్ను ఈ కేసులో ఇరికిస్తున్నారంటూ తెలంగాణ హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టులో కూడా తన వాదనలు వినిపించారు. అయితే సుప్రీంకోర్టు సీజేఐ ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత విచారణ దశలో ఈ కేసు ఉన్న సమయంలో తాము జోక్యం చేసుకోలేమని ఆయన అరెస్టు ఆపకుండా మద్యంతర ఉత్తర్వులు కూడా ఇవ్వలేమని తేల్చి చెప్పింది. విచారణ దశలో సీబీఐకి ఉత్తర్వులు ఇస్తే సీబీఐ విచారణ ఎందుకని అవినాష్‌రెడ్డి తరుపు లాయర్లను ప్రశ్నించింది. అయితే తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఇంటీరియర్ బెయిల్‌ను కూడా సక్రమమైంది కాదని ఆ బెయిల్ ఉత్తర్వులను సుప్రీంకోర్టు అట్రాసిటీ సిటీగా భావించి టీ హైకోర్టుకు మొట్టికాయలు వేసింది. ఈ తరుణంలో శుక్రవారం అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటీషన్ విచారించిన టి హైకోర్టు ఇప్పటికిప్పుడు బెయిల్ మంజూరు విషయంలో ఉత్తర్వులు ఇవ్వడం సమంజసం కాదని విచారణను జూన్ 5వ తేదీకి వాయిదా వేసింది. అవినాష్‌రెడ్డి తరుపు న్యాయవాదులు ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టులో ముందస్తు బెయిల్ దాఖలు చేయాలా లేక ప్రత్యామ్నాయ మార్గాలపై అన్వేషిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే హైదరాబాదులో ఉన్న ఎంపీ అవినాష్ శనివారం మధ్యాహ్నం బయలుదేరి పులివెందులలోని తన స్వగృహానికి చేరుకున్నారు. అప్పటికే కడప పులివెందుల్లో ఉన్న రెండు సీబీఐ వేర్వేరు బృందాలు అవినాష్‌రెడ్డిని అరెస్టు చేస్తారా.. లేక నోటీసు ఇచ్చి విచారణకు పిలుస్తారా అన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. అవినాష్‌రెడ్డి తన నియోజకవర్గ పరిధిలో ఆదివారం గడప గడపకు కార్యక్రమం షెడ్యూలు కూడా ఇప్పటికే సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో సీబీఐ బృందంలో ఎస్పీ వికాస్‌సింగ్ ఆధ్వర్యంలో ఒక బృందం, ఏఎస్పీ ముకేష్ ఆధ్వర్యంలో మరో బృందం తమ సిబ్బందితో కడప, పులివెందుల్లో మకాం వేయడంతో ఆయన అరెస్టు తథ్యమని దీన్నిబట్టి స్పష్టం అవుతోంది.

# పాదయాత్ర తర్వాత బస్సుయాత్ర

≫ సమయంలో పొన్నాల లక్ష్మయ్య నీటిపారుదల శాఖమంత్రిగా తలపెట్టిన జలయజ్ఞంలో అతిముఖ్యమైన ప్రాజెక్టు దేవాదుల ఎత్తిపోతల పథకం అన్నారు. దీనికోసం దశాబ్ధకాలంపాటు అనేకమంది నాయకులు పోరాటం చేశారన్నారు. నీటిపారుదలశాఖమంత్రిగా పనిచేసి ఈ ప్రాజెక్టును తీసుకరావడం పొన్నాల అదృష్టం అని అన్నారు. కాగా, ఇక్కడ ప్రాతినిథ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధికి జనగామ ప్రజలమీదకంటే ఇక్కడ భూముల మీదే ప్రేమ ఉందని, ఉదయంనుంచి తనను కలిసిన ప్రతీ ఒక్కరు చెబుతున్నారని, ఎక్కడ భూమి కనిపిస్తే అక్కడ కబ్జా చేయడం బలవంతంగా రాయించుకోవడం, ఫామ్‌హౌస్‌లు కట్టుకోవడం చేస్తున్నారని ఇది దురదృష్టకరమన్నారు. ఈ పాదయాత్ర పూర్తయిన తరువాత రాష్ట్ర కాంగ్రెస్‌నాయకత్వాన్ని తీసుకుని కాంగ్రెస్‌పార్టీ కట్టిన ప్రాజెక్టులను సందర్శించేందుకు బస్సుయాత్ర చేస్తామన్నారు.

సీఎల్పీ నేత భట్టివిక్రమార్క గత నెల 16న ప్రారంభించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర శనివారంతో 500కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. ఈసందర్భంగా కొర్రితండా వద్ద విశ్రాంతి బసలో సీఎల్పీ నేత భట్టివిక్రమార్కతో పీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య కేక్ కట్‌చేయించారు.

## వారం - వర్జ్యం

**30-4-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి భరణి
దశమి సా.06-46; మఖ మ.02-10
వర్జ్యం రా.10-56 ల 12-41
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

**మేషం:** మానసిక భయం. క్రయ-విక్రయాలు సామాన్యంగా వుంటాయి.

**వృషభం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. చర్చలు వాయిదా.

**మిథునం:** ఉత్సాహంగా గడుస్తుంది. వ్యాపారులకు ఆశించిన లాభాలుంటాయి.

**కర్కాటకం:** ఆర్థికంగా బాగుంటుంది. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

**సింహం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**కన్య:** మానసిక సంఘర్షణకు లోనవుతారు. ప్రముఖులను సందర్శిస్తారు.

**తుల:** విశేష వస్తువులు కొనుగోలు. సామాన్య ధన లాభ సూచనలున్నాయి.

**వృశ్చికం:** ఆరోగ్య సమస్యలుంటాయి. రుణాలు తీరుస్తారు. వాహన యోగం.

**ధనుస్సు:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. చిన్ననాటి మిత్రులను కలుస్తారు.

**మకరం:** ఆలోచనలు ఫలిస్తాయి. విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి.

**కుంభం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. సంయమనం పాటించండి.

**మీనం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. విద్యార్థులకు విజయం.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# కొట్టివేత

≫ న్యాయవాదులు కోరారు. వివేకా హత్య కేసులో భాస్కర్ రెడ్డి సిబిఐ అధికారులకు సహకరించారని వారు తెలిపారు. అయితే సిబిఐ అధికారులు భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌ను వ్యతిరేకించారు. వివేకా హత్య కేసులో భాస్కర్ రెడ్డి కీలకమైన నిందితుడని, ఈ కేసు విచారణ కీలక దశలో వున్నందున, ఈ తరుణంలో ఆయ నకు బెయిల్ ఇవ్వడం సరైంది కాదని వారు కోర్టుకు తెలిపారు. ఇదే సమయంలో భాస్కర్ రెడ్డి సాక్షులను ప్రభావితం చేసే అవకాశం వుంద ని వారు తెలిపారు. ఇరువ ర్గాల వాదనలు విన్న సిబిఐ కోర్టు భాస్కర్ రెడ్డికి మే నెల 10వ తేదీ వరకు రిమాండు విధించింది. దీంతో సిబిఐ అధికారులు భాస్కర్ రెడ్డిని తిరిగి చంచల్‌గూడ జైలు కు తరలించారు.

# విద్యార్థుల హావా

≫ నేటి(ఆదివారం) నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను అప్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. జేఈఈ మెయిన్-2023కి సంబంధించి ఇంజనీరింగ్‌లో ప్రవేశాల కోసం నిర్వహించే పేపర్-1 ను రెండు సెషన్‌లలో నిర్వహించారు. శనివారం పేపర్-1 ఇంజనీరింగ్‌కు సంబంధించిన ఫలితాలను ప్రకటించారు. పేపర్-2ఏ (బీఆర్క్), పేపర్-2బి(బి ప్లానింగ్) ఫలితాలను సపరేట్‌గా విడుదల చేయనుంది. జేఈఈ మెయిన్-2023కి సంబంధించి జనవరి 24, 25, 29, 30, 31 ఫిబ్రవరి1 తేదిల్లో మొదటి సెషన్‌ను.. ఏప్రిల్ 6, 8, 10, 11, 12, 13, 15 తేదిల్లో రెండో సెషన్‌ను నిర్వహించారు. తెలుగుతోపాటు 13 ప్రాంతీయ భాషల్లో పరీక్షను నిర్వహించారు. దేశంతో పాటు ఇతర దేశాల్లో కలిపి 325 నగరాల్లో 457 పరీక్షా కేంద్రాల్లో పరీక్షను నిర్వహించారు. ఇతర దేశాల్లోని 23 నగరాల్లోనూ జేఈఈ మెయిన్ పరీక్షను నిర్వహించారు. రెండు సెషన్‌లలో 11,62,398 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో.. 11,13,325 మంది పరీక్షలకు హాజరయ్యారు.

**నేటి నుంచి అడ్వాన్స్‌డ్ దరఖాస్తుల స్వీకరణ**

నేటి(ఆదివారం) నుంచి జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు రిజిస్ట్రేషన్లను ప్రారంభించనున్నారు. ఆన్‌లైన్‌లోనే రిజిస్ట్రేషన్లను తీసుకోనున్నారు. మే 7 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. అయితే దరఖాస్తు ఫీజును మాత్రం 8 వరకు చెల్లించడానికి అవకాశం కల్పించారు. మే 29 నుంచి జూన్ 4 వరకు అడ్వాన్స్‌డ్ అడ్మిట్ కార్డ్స్ డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. జేఈఈ అడ్వాన్స్‌డ్-2023 పరీక్ష జూన్ 4న పేపర్-1ను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహిస్తారు. పేపర్-2 ను మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించనున్నారు. అడ్వాన్స్‌డ్‌కు సంబంధించిన ప్రాథమిక కీని జూన్ 11న విడుదల చేసి.. జూన్ 18న అడ్వాన్స్‌డ్ ఫలితాలను విడుదల చేయడానికి ఐఐటీ ఖరగ్‌పూర్ ప్రణాళికను సిద్ధం చేసింది.

# కెకెఆర్‌పై గుజరాత్ టైటాన్స్ గెలుపు

## ఏడు వికెట్ల తేడాతో కెకెఆర్‌కు తప్పని ఓటమి




**కోల్‌కత్తా:** ఐపిఎల్ 2023 సీజన్‌లో 39వ మ్యాచ్ కోల్‌కత్తా ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగింది. కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తోజరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ మరో రెండు ఓవర్లు మిగిలి ఉండగానే విక్టరీ సాధించింది. 180 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్‌మూడు వికెట్ల నష్టానికి 17.5 ఓవర్లలోనే లక్ష్యం ఛేదించింది. దీనితో ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. విజయ్‌శంకర్ 24 బంతుల్లో 51పరుగులుచేసాడు. రెండుఫోర్లు ఐదు సిక్సులు కూడా సాధించాడు. కెకెఆర్ బౌలర్లకు శంకర్ చుక్కలుచూపించాడు. శుభమన్‌గిల్ 35 బంతుల్లో 49 పరుగులుచేసి ఎనిమిది ఫోర్లుకూడా బాదాడు. డేవిడ్‌మిల్లర్ 18 బంతుల్లో 32పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. రెండుఫోర్లు రెండు సిక్సర్లు ఆయనచేతిలో ఉన్నాయి. హార్ధిక్ పాండ్యా 20 బంతుల్లో 26 పరుగులతోరాణించారు. కెకెఆర్ బౌలర్లలో హర్షిత్ రాణా, ర్సెల్, సునీల్ నరైన్‌లు తలో వికెట్‌తీసారు.విజయంతో గుజరాత్ టైటాన్స్ టాప్‌కు దూసుకుపోయింది. 180 పరుగుల లక్ష్యంతో గుజరాత్ టైటాన్స్‌కు ఓపెనర్లు మంచి బోణీ ఇచ్చారు.శుభమన్‌గిల్ క్లాసీ బౌండరీలతో స్కోరు బోరున దపరుగులు పెట్టించాడు. సాహా యాంకర్‌రోల్ ప్లేచేసాడు. ఈ జోడీ జోరుకు రస్సెల్‌బ్రేకులువేసాడు.

పది పరుగులుచేసిన సాహాను ఔట్‌చేసాడు. 41 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యానికి తెరపడింద.ఇ తర్వాత కెప్టెన్ హార్ధిక్‌పాండ్యాతోకలిసి గుజరాత్ ఇన్నింగ్స్‌ను గిల్‌ముందుకునడిపాడు. ఇద్దరూ వీలుచిక్కినపుడల్లా బౌండరీలు బాదారు. రెండో వికెట్‌కు 50 పరుగులు భాగస్వామ్యం తెచ్చారు. ప్రమాదకరంగా మారిన ఈ జోడీని హర్షిత్‌రాణా బ్రేకులువేసాడు. 20 బంతుల్లో 26 పరుగులుచేసిన హార్ధిక్‌ను ఔట్‌చేసాడు. ఆకాసేపటికే 49 పరుగులుచేసిన గిల్‌కూడా నరైన్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు.

కెకెఆర్ బౌలర్ల వ్యూహాన్ని డేవిడ్ మిల్లర్, విజయ్‌శంకర్‌లు తిప్పికొట్టారు. ఇద్దరు మెరుపులు మెరిపించారు. విజయ్‌శంకర్ స్పిన్నర్ల బౌలింగ్‌లో విరుచుకుపడ్డాడు. క్షణాల్లో మ్యాచ్‌స్వరూపమే మార్చేశాడు. వరుణ చక్రవర్తివేసిన 17వ ఓవర్‌లో మూడు సిక్సర్లు బాది 24 పరుగులు పిండుకున్నాడు.

దీంతో మ్యాచ్ గుజరాత్‌వైపు మళ్లింది. ఈక్రమంలో 24 బంతుల్లో అర్థసెంచరీపూర్తిచేసుకున్నాడు. అదేజోరుతో తన జట్టుకు విజయం తెచ్చాడు. అంతకుముందు కోల్‌కత్తా నైట్‌రైడర్స్ ఫైలింగ్ టోటల్‌చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కత్తా నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 179 పరుగులుచేసింది. కెకెఆర్ బ్యాటింగ్‌లో రహ్మానుల్లా గుర్జాబ్ 39 బంతుల్లో 81 పరుగులుచేసాడు. ఐదుఫోర్లు, ఏడు సిక్సర్లుకూడా సాధించాడు. చివరిలో బర్త్‌డే బాయ్ రస్సెల్ 19 బంతుల్లో 34పరుగులుచేసాడు.

కోల్‌కత్తాకు మంచి టోటల్ ఇచ్చాడు. గుజరాత్ బౌలర్లలో షమీ మూడు వికెట్లతో సత్తాచాటాడు. జోషువా లిటిల్ నూర్ అహ్మద్ చెరోరెండువికెట్లు తీసారు.

## పంజాబ్ క్రికెటర్లకు ప్రీతి ఆలూపరాఠాలు!



**మొహాలి:** బాలివుడ్ నటి ప్రీతి జింటా ఐపిఎల్‌ఫ్రాంఛైజీలోని పంజాబ్‌కింగ్స్‌కు సహాయజమాని.ప్రస్తుతం ఐపిఎల్ సీజన్‌లో తన జట్టునుప్రోత్సహించే ఆమె గతంలో తనకు ఎదురైన అనుభవాన్ని అభిమానులతో పంచుకుంది. 2009 సీజన్‌లో పంజాబ్‌క్రికెటర్లకోసం 120కిపైగా ఆలూ పరాఠాలను చేసినట్లు గుర్తుచేసుకుంది. ప్రీతిని ఒకక్రీడా ఛానెల్ యాంకర్ చేసిన ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాలను వెల్లడించింది. అబ్బాయిలు ఎంత తింటారనే విషయం మొదటిసారి అప్పుడే నాకు తెలిసింది. మేం దక్షిణాఫ్రికాలో టోర్నీ జరిగినపుడు అక్కంతా వారికి మంచి పరాఠాలు పెడుతున్నట్లు అనిపించలేదు. వెంటనే నేను చెఫ్‌లవద్దకువెళ్లి మీకు పరాఠా ఎలాచేయాలో నేర్పుతా అని చెప్పానన్నారు. అదిచూసిన ఆటగాళ్లు అన్నిరకాల పరాఠాలు చేయడం వచ్చా అని అడిగారని, అప్పుడే తాను మ్యాచ్‌లో మీరు గెలిస్తే ఆలూపరాఠాలుచేసిపెడతానని చెప్పానని, వారు విజయం సాధించారుని,దీనితో మా పంజాబ్‌క్రికెటర్లకోసం 120 పరాఠాలను తయారుచేసానని, ఇక అప్పటినుంచి ఆలూ పరాఠాలుచేయడం ఆపేశానని ప్రీతి జింటా సమాధానం ఇచ్చింది. వెంటనే ఆసమాధానం విన్న పక్కనే ఉన్న హార్బజన్‌సింగ్ స్పందిస్తూ ఇర్ఫాన్‌పఠాన్ ఒక్కడే 20 పరాఠాలు తిన్నాడని చెప్పడంతో అక్కడ అంతా నవ్వులు వెల్లివిరిసాయి.




## రాహుల్ స్కోరుపై నెటిజన్ల సెటైర్లు!

**మొహాలి:** పంజాబ్‌కింగ్స్‌తోజరిగిన మ్యాచ్‌లో లక్నోసూపర్‌జెయింట్స్ ఐదు వికెట్ల నష్టానికి 257 పరుగులుచేసి సునామి సృష్టించింది. ఐపిఎల్‌లో రెండో అత్యధికస్కోరు నమోదుచేసింద.ఇ కైల్‌మేయర్స్, స్టోయినిస్ అర్థసెంచరీలకు ఆయుష్ బదౌని 43 పరుగులు, నికోలస్‌పూరన్ 45 పరుగులు తోడయి లక్నోభారీ స్కోరుకు మద్దతిచ్చింది. బదులుగా పంజాబ్‌కింగ్‌స 19.5 ఓవర్లలో 201పరుగులకే పరిమితం అయింది.లక్నో కెప్టెన్ కెఎల్‌రాహుల్ బ్యాట్‌తోచేసింది. రాహుల్‌వల్లే లక్నో ఇంత భారీ స్కోరుచేసిందని నెటిజన్లు పోస్టులు వెల్లువెత్తించారు. ఈమ్యాచ్‌లో రాహుల్ 12 రన్స్‌చేస్తే తొమ్మిది బంతులు మాత్రమే ఎదుర్కొన్నాడు. రాహుల్ త్వరగా ఔట్ కావడంవల్లనే లక్నో భారీ స్కోరు సాధించిందని చెప్పారు. ఆ జట్టు 16 ఓవర్లలోనే 200 పరుగులుచేయడానికి కారణం కూడా ఇదేనని చెప్పారు. అందుకే ఐపిఎల్‌లోనిమిగిలిన జట్లు ఈ అంశం చూసి రాహుల్‌ను త్వరగా ఔట్‌చేయండంటా నెటిజన్లు సెటైర్లువేస్తున్నారు. ఇదే మంచి వ్యూహం అంటున్నారు. రాహుల్ త్వరగా ఔట్ అయితే లక్నో మోస్ట్ డేంజరస్ టీమ్ అంటూ జనాలు సెటైర్లు వేస్తున్నారు. ఈసీజన్‌లో రాహుల్ 20 కంటే ఎక్కువ బంతులు ఎదుర్కొన్న లక్నో అత్యధిక స్కోరకు 159/8. అదే రాహుల్ 20 లేదా అంతకంటే తక్కువ బంతులు ఉన్న సందర్భాల్లో ఆజట్టుచేసిన అత్యల్ప స్కోరు 193/6. ఈసీజన్‌లో రాహుల్ ఇప్పటివరకూ నాలుగు మ్యాచ్‌ల్లో 20 లేదా అంతకంటే తక్కువ బంతులు ఎదుర్కొనగా మూడు సందర్భాల్లో జట్టు 200కిపైగా రన్స్‌చేసింది. రాహుల్‌ఫ్యాన్స్ మాత్రం ఆతడిని వెనకేసుకొస్తున్నారు.193 చేసిన పిచ్‌కాకుండా మిగతావన్నీ బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్‌లే. అదే రాహుల్ రాహుల్ 20 కంటే ఎక్కువ బంతులు ఎదుర్కొన్నది కఠినమైన పిచ్‌లపైనే అని సమర్థిస్తున్నారు.

## సెలక్షన్‌టీమ్ మీటింగ్స్‌లో నేనెప్పుడూ లేను!: రవిశాస్త్రి




**ముంబయి:** బిసిసిఐ సమావేశాల్లో లెక్కకుమించిన సభ్యులు పాల్గొనడం బిసిసిఐ రూల్స్‌కు విరుద్ధమని మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి వెల్లడించాడు. తాను కోచ్‌గా ఉన్న సమయంలో టీం సెలక్షన్ సమావేశాల్లో చాలామంది పాల్గొనేవారని అంతమంది పాల్గొనడం నిబంధనలకు విరుద్ధమన్నాడు. తనకు ఈ సమావేశాలపై ఎలాంటి అనుభవం లేదని, నేను జట్టుతో ఉన్న ఏడు సంవత్సరాల్లో ఒక్కసారికూడా సెలక్షన్ మీటింగ్‌కువెళ్లలేదని అన్నాడు. నన్ను ఎవ్వరూ ఆహ్వానించలేదు కూడా అని ఈ లాంగ్‌రన్‌లో జట్టులోని కుర్రాళ్లతోనే చాలాసమయం గడుపుతామని, కాబట్టి సెలక్టర్లు ఏం ఆలోచిస్తున్నారో తెలుసుకోవడం చాలా ముఖ్యమని ఓటింగ్ అవకాశం ఇవ్వకపోయినా సెలక్టర్‌దోరణి తెలుసుకోడానికైనా ఈ సమావేశంలో పాల్గొనాలని వివరించాడు. ప్రస్తుతం సెలక్టర్లమీటింగ్‌లో కోచ్ ద్రావిడ్, కెప్టెన్ రోహిత్ ఇద్దరూ పాల్గొంటున్నట్లు తెలుస్తోందని, సెలక్టర్ల ఆలోచనావిధానం తెలిస్తే జట్టుకు ఏంకావాలోచేసే ఛాన్స్ ఉంటుందని, కానీ తనకు ఎప్పుడూ ఈ మీటింగ్‌లో పాల్గొనే ఛాన్స్‌రాలేదన్నాడు. అసలు ఈ మీటింగ్ ఎలా ప్రారంభం అవుతుందో కూడా తనకు అవగాహన లేదన్నాడు. ఎలా మొదలవుతాయో ఎలా ముగుస్తాయోకూడా తెలియదని, గడచిన మూడునాలుగేళ్లలో చాలామంది పాల్గొన్నారని, రూల్స్‌ప్రకారం ఈ మీటింగ్స్‌లో వాళ్ల పాల్గొనకూడదని, ఇది బిసిసిఐ రాజ్యాంగానికి విరుద్ధమని, కానీ వాళ్లంతా పాల్గొన్నట్లు సమాచారం ఉందని రవిశాస్త్రి అన్నాడు.

## రోహిత్ బర్త్‌డేకు భారీ కటౌట్!



**హైదరాబాద్:** ముంబయి ఇండియన్స్ టీమ్ కెప్టెన్ రోహి త్‌శర్మ 37వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరగను న్నాయి. హైదరాబాద్‌లో రోహిత్‌కు ఉన్న కోట్లాది అభిమా నులందరూ కలిసి భారీఎత్తున కటౌట్ ఏర్పాటుచేస్తు న్నారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో 1987 ఏప్రిల్ 30న జన్మించిన రోహిత్‌శర్మ ఆదివారం 36వ బర్త్‌డే జరుపకుంటున్నారు. ఓపక్క ఫ్రాంచైజీ ముంబయి ఇండి యన్స్ ఘనంగ ఏర్పాట్లుచేస్తుంటే ఆతడి ఫ్యాన్స్‌కూడా ఘనమైన ఏర్పాట్లుచేస్తున్నారు. హైదరాబాద్‌లోని రోహిత్ అభిమానులు ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో 60 అడుగుల కటౌట్ ఏర్పాటుచేయాలనినిర్ణయించారు. సుదర్శన్‌థియేటర్‌ముందు ఈభారీ కటౌట్‌ను ఏర్పాటుచేస్తామని చెపుతున్నారు. భారత్‌లో ఓక్రికెటర్‌కు ఇంత భారీ కటౌట్ ఏర్పాటుచేయడం ఇదేప్రథమం. ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో సినిమా హీరోల కటౌట్‌లే దర్శనమిస్తాయి. కానీ రోహిత్‌శర్మ బర్త్‌డే కారణంగా ప్రత్యేకంగా ఆతని కటౌట్‌ను ఏర్పాటుచేయాలనినిర్ణయించారు. నగరంలో రోహిత్ అంటే చాలామంది పడిచచ్చేవారున్నారు. వారంతా ముంబయి ఇండియన్స్‌ను అందుకే అభిమానిస్తారు. సన్‌రైజర్స్‌తో హైదరాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో ముంబయి అభిమానులు, సన్‌రైజర్స్ అభిమానులతో గొడవలుపడిన విడియోలు కూడా హల్‌చల్‌చేసాయి. అంతపిచ్చిగా అభిమానించే ఫ్యాన్స్ రోహిత్ బర్త్‌డేకు ఈ భారీ కటౌట్ ఏర్పాటుచేసి తమ అభిమానాన్ని చాటుకోవాలని భావిస్తున్నారు.







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.